సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సంపుటి 11 | సంచిక 144

గురువారం | 22 మార్చి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+16 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత రుతువు, చైత్ర మాసం, శుక్ల పక్ష తిథి : పంచమి మ.2.09, కృత్తిక సా.6.31, వర్జ్యం ఉ.7.01 నుంచి 8.33 వరకు,
రాహుకాలం: మ.1.30 నుంచి 3.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.10.00 నుంచి 10.48 వరకు, తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు, సూర్యోదయం : ఉ.6.22 గం; సూర్యాస్తమయం: సా. 6.24 గం.



ట్రంప్ దారిలో కాంగ్రెస్?

2019 ఎన్నికల్లో విజయం కోసం విదేశీ సంస్థలను ఆశ్రయించిన కాంగ్రెస్ దేశ భద్రతకు ముప్పు అన్న బిజెపి మంత్రి రవిశంకర్ ప్రసాద్

- ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేస్తున్న ఫేస్‌బుక్
- ఐటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరిక
- ఎన్నికల కోసం ఫేస్‌బుక్ సాయాన్ని కాంగ్రెస్ కోరిందన్న కేంద్ర మంత్రి రవిశంకర్ వార్నింగ్
- ఫేస్‌బుక్ సీఈఓ జుకర్‌బర్గ్‌కు హెచ్చరికలు



5లో

లోక్‌సభలో షరా మామూలే

- 50 మందిని లెక్కించడం కష్టమంటూ లోక్ సభను నేటికి వాయిదా వేసిన స్పీకర్
- ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్, అన్నా డీఎంకే
- సభను కొనసాగించేందుకు సహకరించాలని కోరిన స్పీకర్
- ఆర్డర్‌లో లేదంటూ లోక్ సభను నేటికి వాయిదా వేసిన సుమిత్రా మహాజన్
- కేంద్రానికి మరో తలనొప్పి
- బీహార్ ప్రత్యేక ప్యాకేజీపై లోక్ సభలో నోటీసు
- లోక్ సభ జనరల్ సెక్రటరీకి నోటీసిచ్చిన పప్పూ యాదవ్
- తక్షణమే చర్చ జరపాలన్న జన్ అధికార్ పార్టీ
- హోదా కోసం పట్టు పట్టుతున్న నితీష్ కుమార్



6లో

జాతీయ రహదారుల దిగ్బంధం నేడు

- వచ్చే ఏడాది మరో 17 శాతం ఆర్థిక వృద్ధి
- రాష్ట్రానికి అవార్డుల పంట
- తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం
- నిధులు ఉంటేనే ప్రగతి

విజయవాడ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా విషయం గురించి పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానంపై చర్చకు గత నాలుగు రోజులుగా స్పీకర్ అనుమతించకుండా కేంద్రంలో మోదీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. ఇందుకు నిరసనగా గురువారంనాడు జాతీయ రహదారుల దిగ్భంధనం చేస్తున్నామని చెప్పారు. బుధవారమిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. టీఆర్ఎస్ కూడా బీపేపీతో లాలూచీ పడిందని ఆయన ఆరోపించారు. కేసీఆర్‌కు, అన్నాడీఎంకేలకు చిత్తశుద్ధి ఉంటే హోదా విషయంలో ఏపీకి సహకరించాలని సూచించారు. ఏపీ ప్రజలు విశాఖ రైల్వే జోన్ అడుగుతుంటే రైల్వే జోన్ ఇవ్వకపోగా, ఉన్న రైళ్లను రద్దు చేస్తారా అని ప్రశ్నించారు. ఏ ప్రాతిపదికన సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేస్తారని రామకృష్ణ మండిపడ్డారు. గురువారం ఉదయం జాతీయ రహదారులను పెద్ద ఎత్తున దిగ్భందం చేస్తామని, అలాగే విజయవాడ కనకదుర్గమ్మ వారధిని కూడా దిగ్బందం చేస్తామన్నారు. ఇందులో అన్ని రాజకీయ పార్టీలు పాల్గొన్నాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ముమ్మాటికీ ధనికులమే

రూ. 24 వేల కోట్లు కేంద్రాన్ని అడిగితే రూ. 24 ఇవ్వలేదు

- వచ్చే ఏడాది మరో 17శాతం ఆర్థిక వృద్ధి
- రాష్ట్రానికి అవార్డుల పంట
- తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం
- నిధులు ఉంటేనే ప్రగతి సాధ్యం
- దేశం 82 లక్షల కోట్ల అప్పులు చేసింది
- నిధులు ఉంటేనే ప్రగతి సాధ్యం
- ప్రజలకు సంక్షేమాన్ని దగ్గర చేసేందుకు అప్పులు చేసేందుకు సిద్ధం
- బడ్జెట్‌పై చర్చకు సమాధానంగా సీఎం కే చంద్రశేఖరరావు

తెలంగాణ కచ్చితంగా ధనిక రాష్ట్రమేనని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్ఘాటించారు. రాష్ట్ర రెవెన్యూలో 22 శాతం అభివృద్ధిని సాధించామని తెలిపారు. వచ్చే ఏడాది మరో 17శాతం ఆర్థిక వృద్ధి సాధిస్తుందని ఆయన భరోసా వ్యక్తం చేశారు. శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చకు సమాధానం చెబుతున్న సందర్భంగా సీఎం మాట్లాడారు. ప్రతిపక్ష సభ్యులు బడ్జెట్‌ను విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకునే మాట్లాడే పరిణితి రావాలన్నారు. బడ్జెట్ చప్పగా ఉంది. అంకెల గారడీ అనడం సరికాదని సీఎం అన్నారు. బడ్జెట్‌పై పూర్తి అవగాహనతో సభ్యులు మాట్లాడాలి.



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తుందని మాట్లాడటం హాస్యాస్పదం. బడ్జెట్ ప్రవేశపెట్టగానే విమర్శలు చేయడం సరికాదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 నుంచి 2014 మధ్య కాలంలో 23 జిల్లాలకు ఖర్చు పెట్టింది రూ. ఒక లక్ష 29 వేల కోట్లు మాత్రమే. ఈ నాలుగేళ్లలో తెలంగాణలో ఖర్చు పెట్టింది రూ. ఒక లక్షా 24 వేల కోట్లు. తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఉంటదని ఉద్యమ సమయంలో చెప్పాం. అదే జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం దేశంలో ఏ రాష్ట్రానికి రానన్ని అవార్డులు తెలంగాణకు వచ్చాయన్నారు.

దేశం 82 లక్షల కోట్ల అప్పులు చేసింది

మన దేశమే దారుణంగా విఫలమైంది. దేశం రూ. 82 లక్షల కోట్లు అప్పు చేసిందని తెలిపారు. అందులో మోదీ ప్రభుత్వం రూ. 24 లక్షల కోట్ల అప్పులు చేసిందని వెల్లడించారు. ఈ అప్పును దుబారా అని అనగలమా? అని సీఎం ప్రశ్నించారు. 30 ఏళ్ల కిందట చైనా జీడీపీ మనకంటే తక్కువ అని గుర్తు చేశారు. ప్రస్తుతం చైనా జీడీపీలో మనది నాలుగో వంతు ఉంది అని సీఎం తెలిపారు. కేంద్రం బడ్జెట్‌లో మూడో వంతు అప్పులకే పోతుందన్నారు.

తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం

తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం అని సీఎం కేసీఆర్ ఉద్ఘాటించారు. రాష్ట్ర అభివృద్ధికి ఖర్చు చేస్తే తప్పుబట్టడం సరికాదన్నారు. చిత్తశుద్ధి ఉంటే పనులు పూర్తి అవుతాయి. అనేక రంగాల్లో మంచి పనులు జరుగుతున్నాయి. మంచి పనులు చేసినప్పుడు అభినందించండి. తప్పులు చేస్తే నిర్మాణాత్మకంగా విమర్శ చేయండి అని సూచించారు. తెలంగాణ అప్పుల పాలైందనడం సరికాదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న 21 రాష్ట్రాలు అప్పులు చేయడం లేదా? అని సీఎం ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి అప్పులు చేస్తే తప్పేంటి అని అన్నారు.

నిధులు ఉంటేనే ప్రగతి సాధ్యం

ఏ రాష్ట్రంలో నిధులు ఉంటే ఆ రాష్ట్రంలో ప్రగతి సాధ్యమవుతుందన్నారు సీఎం. వేగవంతంగానిర్ణయాలు తీసుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. నిధుల కోసం కేంద్రం చుట్టూ ప్రదక్షిణలు చేసే పరిస్థితి ఏర్పడింది. తొలి నీతి అయోగ్‌లో ప్రధాని మాటలు విని సంతోషించాం. దేశం బాగుపడుతుందని తాను పొంగిపోయాను. సహకార సమాఖ్య వ్యవస్థ అని ప్రధాని చెప్పారు. తాము ఏనాడూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కేంద్రం వద్దకు పోలేదని స్పష్టం చేశారు. అన్నీ అర్హతలు ఉండి పైరవీలు చేస్తే గాని కేంద్రం వద్ద పనులు జరగడం లేదన్నారు. మిషన్ భగీరథ, కాకతీయకు రూ. 24 వేల కోట్లు అడిగితే 24 రూపాయాలు కూడా ఇవ్వలేదు. ఈ పథకాలకు నిధులు ఇవ్వాలని నీతి అయోగ్ చెప్పినా కూడా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు సీఎం. విద్యావిధానం కేంద్రం చేతిలో ఎందుకు ఉండాలి? వ్యవసాయం, ఆరోగ్య శాఖలు కేంద్రం రాష్ట్రాలకు వదిలిపెట్టాలన్నారు. పట్టణ, గ్రామీణ అభివృద్ధి శాఖలు కేంద్రం వద్ద ఎందుకు ఉండాలని సీఎం ప్రశ్నించారు.

ప్రతీ ఎకరానికి నీరు ఇవ్వొచ్చు...

దేశంలో 70 వేల టీఎంసీల నీరు ఉంది. ప్రతీ ఎకరానికి నీరిచ్చే సౌకర్యం ఈ దేశంలో పుష్కలంగా ఉందన్నారు. 40 కోట్ల ఎకరాల భూమి వ్యవసాయానికి మిగతా 6లో

మోడీ పక్కనుంటే జైలుకే

- సరిహద్దులో చైనా దూసుకు పోతోంది : రాహుల్ గాంధీ
- ఇక్కడకు వచ్చి నీతి గురించి మోడీ మాట్లాడతారు
- ఆయన పక్కన ఉండేవారంతా జైలుకు వెళ్లి వచ్చినవారే
- హెలీప్యాడ్లు, ఎయిర్‌పోర్ట్‌లు కట్టుకుంటూ చైనా పరుగులు
- మన ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం మౌనంగా కూర్చున్నారు



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

చంద్రబాబు అవినీతిలో మంత్రులకూ పాత్ర

- చిలకలూరి పేట నుంచి పత్తి కొనుగోలు స్కామ్
- మంత్రులు భాగస్వాములై ఉన్నారు
- ప్రజా సంకల్పయాత్ర బహిరంగసభలో వై.ఎస్.జగన్ ధ్వజం
- సీఎంగా ఉండి బాబు హోదా సాధించలేకపోయారు
- ఇప్పుడు నెపం ఇతరులపై నెట్టే యత్నం చేస్తున్నారు : జగన్ ఆరోపణ



పత్తి కొనుగోలు విషయంలో చిలకలూరి పేట కేంద్రంగానే భారీ కుంభకోణం జరిగిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. ఇందులో మంత్రుల హస్తం కూడా దాగివుందని ఆయన ఆరోపించారు. గుంటూరు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలో అడుగు పెడుతూనే ఆశ్చర్యమైన వార్తలు తన చెవిన పడ్డాయని, ఒక ముఖ్యమంత్రిగా చేయగలిగిన పరిస్థితిలో ఉండి చంద్రబాబు చేయనిది ప్రత్యేక హోదా అని వై.ఎస్.జగన్ పేర్కొన్నారు.

(చిలకలూరిపేట నుంచి పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి): 117వ రోజు ప్రజాసంకల్పయాత్రలో భాగంగా గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో చేపట్టిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, దారుణాలు, వేధింపులు అన్నింటిలో చిలకలూరిపేట మొదటి స్థానంలో ఉంది. అన్యాయం జరుగుతోంది ప్రతి నోటా వినపడుతోంది. రైతన్నలు వచ్చారు అన్నా నాలుగేళ్ల పాలనలో గిట్టుబాటు ధరలు లేవని వినిపించింది. ప్రతి రైతన్నను అడుగుతున్నా ఈ నాలుగేళ్ల కాలంలో ఒక్క పంటకైనా గిట్టుబాటు ధర వచ్చిందా, ఇదే నియోజకవర్గంలో పత్తిని దళారుల నుంచి రాష్ట్రంలో మంత్రులు ఎలా కొన్నారో అందరం చూశాం. పత్తిలో దాదాపుగా రూ.650 కోట్ల స్కాం జరిగింది. ఈ భారీ స్కాం చిలకలూరిపేట నుంచే మొదలైంది. మిర్చి రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రతిపక్ష నేతగా నేనొచ్చి ధర్నాలు, నిరాహార దీక్ష చేస్తే తప్ప స్పందన లేదు. మినుములు, పెసలు, మొక్కజొన్న, శెనగ, కంది ఇలా ఏ పంటను చూసిన రైతన్న ముఖంలో కన్నీరే కనిపిస్తోంది. చిలకలూరిపేట నియోజకవర్గంలో సాగునీరు ఇబ్బంది ఉంది. సాగర్ కుడికాలువ నుంచి నీరు వచ్చే అవకాశం ఉన్నా కుర్లపాడు, పసుమర్రు కాలువలను పొడిగించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. వైఎస్ఆర్ పాలన గురించి రైతులు గొప్పగా చెప్పారు. అప్పట్లో మేం పొగాకు వేసుకునేవాళ్లం. తగిన గిట్టుబాటు ధర వచ్చేది. హాయిగా జీవించేవాళ్లం. అందుకే కాలువల పొడిగింపు గురించి వైఎస్ఆర్‌ను అడగలేదని రైతులు చెబుతున్నారు. చిలకలూరిపేట నియోజకవర్గం, గుంటూరు జిల్లాలు నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులకు అడ్డగా మారాయి. సాక్షాత్తు మిగతా 6లో

నివాసానికి హైదరాబాద్ అత్యుత్తమం

- తాజా సర్వేలో వెల్లడి
- ఆహ్లాదకర వాతావరణం, తక్కువ నేరాలు
- తరువాత పుణెకు ఆ ఘనత
- చక్కని నివాస వసతులు
- అంతర్జాతీయంగా ఈ రెండింటికీ 142వ స్థానం
- చివరి స్థానంలో ఢిల్లీ
- మెర్సెర్ క్వాలిటీ సర్వే



5లో

టీఎస్-పాస్ ద్వారా రూ.1.25 లక్షల కోట్ల పెట్టుబడి

- 6609 యూనిట్లకు అనుమతులు జారీ
- రూ.38,203 కోట్లతో 4382 యూనిట్లు ప్రారంభం
- ఎన్నో ఐటీ కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి
- 1.87 లక్షల మందికి ఉద్యోగాలు
- అనుమతి పొందీ యూనిట్‌లు పెట్టని కంపెనీలపై విచారణ
- సీఎస్ శైలేంద్రకుమార్ జోషి వెల్లడి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: టీఎస్-ఐపాస్ ద్వారా 1,24,664 కోట్ల పెట్టుబడి విలువ గల 6,609 యూనిట్లకు అనుమతి నివ్వగా 38, 203 కోట్ల పెట్టుబడితో 4,382 యూనిట్ల ప్రారంభమయ్యాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.శైలేంద్రకుమార్. జోషి వెల్లడించారు. బుధ వారం సచివాలయంలో పరిశ్రమల శాఖ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్, కమీషనర్ నదీమ్ అహ్మద్, టీఎస్ఐఐసి ఎండీ వెంకట నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీఎస్- ఐపాస్ ద్వారా ఇప్పటికే ప్రారంభమైన 4,383 యూనిట్ల ద్వారా 1,87,978 ఉద్యోగాలు లభించా యని మరో 684 యూనిట్ల అడ్వాన్స్ స్టేజ్ లో ఉన్నాయని సి.యస్ తెలిపారు. అనుమతులు ఇచ్చా క 6 నెలలోగా ప్రారంభం కాని యూనిట్లపై కారా ణాలపై విశ్లేషణ చేయ్యాలని సి.యస్ ఆదేశించారు. పరిశ్రమలకు అనుమతులతో పాటు వివిధ శాఖల ఎగ్జిక్యూషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సి.యస్ కోరారు. వివిధ శాఖల ఎగ్జిక్యూషన్‌కు కు నిర్ధీత సమయాన్ని నిర్ణయించాలని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, రిటేల్, ఎలక్ట్రికల్ వాహనాల పాలసీలపై సంబంధిత శాఖల అభిప్రాయలు తీసుకున్నామని, డ్రాఫ్ట్ పాలసీలు రూపొందించాలని త్వరలోనే వీటిపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు సి.యస్. తెలిపారు. ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కి సబంధించి 372 రికమెండేషన్స్ కు గాను మిగతా 6లో

అంతా ఇంతే!



ఎంత అప్పుచేస్తే అంత ధనిక రాష్ట్రం అనుకుంటారా సార్?

కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించిన తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం



- రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా తొలగించాలి
- కేంద్ర ఎన్నిక సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు

న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. తమ పార్టీకి చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ కుమార్‌లను ఎమ్మెల్యే పదవుల నుంచి అనైతికంగా తొలగించారని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా సీఈసీకి ఫిర్యాదు చేశారు. తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీని రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ బాధ్యతల నుంచి తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. తమ పార్టీ ఎమ్మెల్యేల బహిష్కరణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఎలాంటి కారణం లేకుండా ఇద్దరు ఎమ్మెల్యేలను బహిష్కరించారని మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ సెక్రటరీ ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించి ఓటరు జాబితా నుంచి ఇద్దరు ఎమ్మెల్యేల పేర్లు తొలగించారని విమర్శించారు. రాజ్యసభ ఎన్నికల ఓటర్ల జాబితాలో కోమటిరెడ్డి, సంపత్‌ల పేర్లు చేర్చాలని, సెక్రటరీని ఎన్నికల రిటర్నింగ్ బాధ్యతల నుంచి తొలగించాలని సీఈసీని కోరినట్లు తెలిపారు.

అధునాతన సౌకర్యాలతో బస్ షెల్టర్లు : కేటీఆర్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల్లో రోజుకు 90 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శాసనసమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా బస్టాండ్లలో సౌకర్యాలపై సభ్యులు సంధించిన ప్రశ్నలకు మంత్రి జవాబిచ్చారు. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రతి రోజు 30 లక్షల మంది బస్సు ప్రయాణం చేస్తున్నారని మంత్రి వెల్లడించారు. అధునాతన సౌకర్యాలతో బస్టాపులను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. నాలుగు రకాల బస్టాపులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రేడ్ 1లో అత్యున్నత ప్రమాణాలతో వసతులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏసీ, వైఫై సౌకర్యం, టిక్కెటింగ్ మిషన్ ఏర్పాటు, డస్ట్ బిన్, టాయిలెట్స్ ఉంటాయన్నారు. గ్రేడ్ 4లో డస్ట్ బిన్, టాయిలెట్ ఏర్పాటు చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో బస్సు షెల్టర్లు, బస్సుబేలు నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.

టీఆర్ఎస్ పాలనలో విప్లవాత్మకమైన మార్పులు

మంత్రి తలసాని



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః టీఆర్ఎస్ పాలనలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. శాసనసభలో మత్స్య, పశుసంవర్ధక శాఖ పద్దులపై చర్చ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలి పారు. దాదాపు రూ. 5 వేల కోట్ల నిధులతో యాదవులకు గొర్రెలు పంపిణీ చేశా మన్నారు. వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది పశుపోషణ, మత్స్య సంపదపై ఆధారపడి ఉన్నారని చెప్పారు. వెనుకబడిన కులాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఉద్ఘాటించారు. వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలో ఉద్యో గాల భర్తీ చేపట్టామని మంత్రి తలసాని పేర్కొన్నారు.

పవన్‌ను విమర్శించే అర్హత మంత్రులకు లేదు

జనసేన అధికార ప్రతినిధి అద్దేపల్లి శ్రీధర్



హైదరాబాద్,సూర్యబ్యూరో: రాష్ట్ర మంత్రులపై జనసేన పార్టీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేసింది. తమ అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత రాష్ట్ర మంత్రులకు లేదని జనసేన అధికార ప్రతినిధి అద్దేపల్లి శ్రీధర్ అన్నారు. బుధవారం మీడియాతో శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం అవినీతి గురించి పవన్ నాలుగేళ్లుగా చంద్రబాబుకు చెబుతూనే ఉన్నారని వెల్లడించారు. ఇదే సమయంలో మంత్రులు, వారి తనయులపై అవినీతి ఆరోపణలు చేశారు. నారాయణ విద్యా సంస్థలు ఫీజుల విషయంలో కాపీ రైట్స్‌ను ఉల్లంఘిస్తున్నాయంటూ ఆరోపించారు. ప్రొహిబిషన్ కమిటీ ఇప్పటివరకు ఎందుకు వేయలేదో మంత్రి జవహర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి కుమారిడిపై హత్య కేసులున్నాయని అన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తుల విషయంలో ఆరోపణలపై మంత్రి పుల్లారావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ, హైదరాబాద్‌లో తన కుమారుడు ఏయే పనులు చేస్తున్నారో అయ్యన్నపాత్రుడు తెలుసుకోవాలన్నారు.

ఇప్పటికైనా పోలవరంపై నిజాలు చెప్పాలి

మాజీ కాంగ్రెస్ నేత ఉండవల్లి అరుణ్ కుమార్



రాజమహేంద్రవరం,సూర్యబ్యూరో: పోలవరం ప్రాజెక్టు విషయంలో సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను మాజీ కాంగ్రెస్ నేత ఉండవల్లి అరుణ్ కుమార్ విమర్శించారు. ఇప్పటికైనా పోలవరంపై నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలవరం పునరావాస ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని కేంద్రానికి అధికారులు ఎలా చెబుతారని ఉండవల్లి ప్రశ్నించారు. కేంద్రమే నిధులు ఇవ్వాల్సివుండగా రాష్ట్రం ఎలా ఇస్తుందన్నారు. పోలవరం విషయంలో పవన్‌పై చంద్రబాబు వ్యాఖ్యలు సరికాదని, పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం అన్ని అబద్ధాలు చెబుతోందని ఉండవల్లి విమర్శించారు.

వారణాసి నుంచి వచ్చిన మోడీ ఎందుకు మాట తప్పారు


చిత్తూరు ఎంపీ శివప్రసాద్



న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: చిత్తూరు ఎంపీ శివప్రసాద్ నేడు సత్య హరిశ్చంద్రుడి గెటప్‌లో పార్లమెంటుకు హాజరయ్యారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఉన్న వాళ్లు ఒక్కరోజైనా వారణాసిని చూడాలనుకుంటారు. అక్కడున్న గంగానదిలో పవిత్ర స్నానం చేసి జన్మను సార్థకం చేసుకోవాలని కోరుకుంటారు. అలాగే వారణాసికి సంబంధించిన చరిత్రకారుడు మాట మీద నిలబడి భార్యను అమ్ముకుని సత్యవాక్కు పరిపాలన కోసమే కష్టాలెన్ని ఉన్నా ఓర్చుకుని నిలబడ్డాడు అని శివ ప్రసాద్ పేర్కొన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ మహనీయుడు సత్యహరిశ్చంద్రుడు కూడా వారణాసి నుంచి వచ్చాడు. అలాంటి వారణాసి నుంచి ఎంపీగా నిలబడి ప్రధాని అయిన మోదీ ఎందుకు మాట తప్పుతున్నారు? సత్యహరిశ్చంద్రుని పాఠం వినలేదా సత్యహరిశ్చంద్రుడి చరిత్ర కనలేదా మాట మీద నిలబడాలి కదా. ప్రధాని పొజిషన్‌లో ఉన్నవాళ్లు జనాలకు ఆదర్శంగా ఉండాలి కదా మరెందుకు ప్రత్యేక హోదా ఇవ్వకుండా విభజన హామీల అస్యూరెన్స్‌ను నిలబెట్టుకోకుండా నిధులు సక్రమంగా తరలించకుండా విజనరీ నాయకుడు చంద్రబాబు ఎందుకు సహకరించరు అందుకే గంగానదిని.. వారణాసిని, సత్యహరిశ్చంద్రున్ని, మోదీగారిని కలిపాను అని శివప్రసాద్ తెలిపారు.

చిరంజీవిది పోస్ట్ పెయిడ్ పార్టీ, పవన్‌ది ప్రీపెయిడ్ పార్టీ

విజయవాడ ఎంపీ కేశినేని నాని



ఢిల్లీ,సూర్యబ్యూరో: చిరంజీవి, పవన్‌కల్యాణ్‌పై తెలుగుదేశం పార్టీకి చెందిన విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు చేశా రు. బుధవారం ఢిల్లీలో ఆయన విలేకరు లతో మాట్లాడుతూ చిరంజీవిది పోస్ట్‌పె యిడ్ పార్టీ పవన్‌ది ప్రీపెయిడ్ పార్టీ అన్నారు. విభజన సమయంలో అన్న చిరంజీవిని ప్రశ్నించలేని పవన్‌కల్యాణ్ చంద్రబాబుపై విమర్శలు చేయడం సరికాదన్నారు. బీజేపీకి పోయే కాలం వచ్చిందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి బుద్ధి చెబుతారన్నారు. ప్రతి రాష్ట్రంలో అధికారంలోకి రావాలని బీజేపీ భావిస్తోందన్నారు. అలాగే సభను ఆర్డర్‌లో పెట్టాల్సిన బాధ్యత స్పీకర్‌దేనని నాని అన్నారు. అవిశ్వాసంపై చర్చించాలనే ఉద్దేశం కేంద్రానికి లేదని ఎంపీ అన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాడదాం





- విభజనతో రాష్ట్రం 20ఏళ్లు వెనక్కి పోయింది
- ఆదుకోవాల్సిన కేంద్రం తప్పించుకోవాలనుకుంటోంది
- టెలీ కాన్ఫరెన్స్‌లో ఎంపీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమస్యలు జాతీయ స్థాయి అంశంగా మారాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈరోజు ఉదయం పార్టీ ఎంపీలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, అసెంబ్లీ వ్యూహ కమిటి ప్రతినిధులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. తిరుపతిలో ఉన్నప్పటికీ ఢిల్లీ పరిణామాలపై సీఎం నిశిత దృష్టి సారించారు. ప్రజల కోసం పోరాడుతున్నాం. న్యాయం కోసం పోరాడుతున్నాం. మన హక్కుల కోసం పోరాడుతున్నామని ఎంపీలకు ముఖ్యమంత్రి తెలిపారు. చివరి రోజు వరకు ఇదే స్ఫూర్తితో పోరాడాలని, కలిసికట్టుగా పనిచేయాలని, సంఘటితంగా ఉండాలని సూచించారు. ఆగస్ట్ సంక్షోభంలో 161 మంది ఎమ్మెల్యేలు ఒకే తాటిపై చివరిదాకా నిలిచి ఘన విజయం సాధించారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తి ఇప్పుడు ఎంపీలందరిలో కనిపించాలని, రాష్ట్రానికి న్యాయం జరిగేవరకు పోరాడాలని, మనకు ఎవరిమీదా కోపం, ద్వేషం లేదన్నారు. కేంద్ర పెద్దలు చెప్పిన మాట నిలబెట్టుకోలేదు, పైపెచ్చు అన్యాయం చేశారనే భావన ప్రజల్లో ఉంది. బీజేపీ మినహా అన్ని పార్టీలు ఏపీ పట్ల సానుభూతిగా ఉండి మద్దతు ఇస్తున్నాయి. ఇది స్ఫూర్తిదాయక సమయం. ఈ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి. వైకాపాది లాలూచీ అవిశ్వాసం, తెదేపాది ఐదు కోట్ల ప్రజల అవిశ్వాసం. ఈ రెండింటికీ చాలా తేడా ఉంది. కొంతకాలంగా తెలుగుదేశం పార్టీపై బీజేపీ అనుమానం పెంచుకుంది. జాతీయ రాజకీయాల పట్ల నాకు ఆసక్తి లేదన్నా వాళ్లు నమ్మడం లేదు. అందుకే రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ అవసరం లేకున్నా వైసీపీ మద్దతు తీసుకుంది. నాలుగేళ్లు ఎదురుచూశాం. ఆఖరి బడ్జెట్లో కూడా మనకు న్యాయం జరగలేదు. దీంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, తీవ్ర ఆగ్రహం పెల్లుబికింది. ఏపికి జరిగిన అన్యాయంపై దేశ విదేశాల్లోని తెలుగువారిలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇతర రాష్ట్రాల్లోని తెలుగువారు కూడా ఈ అన్యాయాన్ని నిరసిస్తున్నారు. ఎంపీ లందరూ సంఘటితంగా పోరాడాలి.

ఒకే స్ఫూర్తితో పనిచేయాలి. ఐదుకోట్ల ప్రజల మనోభావాలను ప్రతిబింబించాలి. ఎట్టి పరిస్థితుల్లో అవిశ్వాసం నోటీసును అనుమతించాల్సిందే. మరొక ప్రత్యామ్నాయం ఎన్డీఏ ప్రభుత్వానికి లేదు. వాయిదాలు వేసుకుంటూ పోతే ప్రజలు మరింత ఆగ్రహానికి గురవుతారు. అవిశ్వాసంపై చర్చకు అందరూ సన్నద్ధం కావాలి. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఎలుగెత్తాలి. చట్టంలోని 19 అంశాలు, పార్లమెంటులో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాల్సిందే. అరుణ్ జైట్లీ ప్రెస్ మీట్ ప్రజల్లోకి బలంగా వెళ్లింది. దేశ రక్షణ, సైన్యం నిధులు అడిగామనడం ప్రజల్లో ఆవేశం పెంచింది. అనేక అవకాశాలు ఇచ్చినా బీజేపీ వినియోగించుకోలేదు. అవిశ్వాసం పెట్టినవాళ్లకు పీఎంవోలో పనేంటి? విజయసాయి రెడ్డిని ఫొటో తీస్తే పీఎంవో వాళ్లు మీడియాను గదమాయించడం ఏమిటి? ఒకవైపు అవిశ్వాసం నోటీసు ఇస్తారు. మరోవైపు పీఎంవోలో ఉంటారు. అక్కడే వైసీపీ చిత్తశుద్ధి తెలిసిపోతోంది. విభజనతో రాష్ట్రం 20ఏళ్లు వెనక్కిపోయింది. మనం ఎంతచేసినా సరిపోదు. 20 ఏళ్ల అంతరం పూడాలంటే కేంద్రం ఎంతో తోడ్పాటు అందించాలి. వృద్ధిరేటులో తెలంగాణ కన్నా 2 శాతం ముందున్నాం. తలసరి ఆదాయంలో వేల రూపాయలు వెనుక ఉన్నాం. ఇది కేంద్రం చేసిన తప్పు కాదా. దీనిని పూడ్చాల్సిన బాధ్యత వారిపై లేదా? ఆంధ్రప్రదేశ్ దేశంలో అంతర్భాగం కాదా? ఏపికి సాయం చేయాలని సామరస్యంగా అడిగినప్పుడు చేయలేదు. మంత్రులు రాజీనామా చేసినా స్పందించలేదు. ఎన్డీయే నుంచి వైదొలిగినా కదలిక లేదు. అవిశ్వాసం పెట్టినా చేయడం లేదు. కేంద్రం మొండిగా వ్యవహరించడం వెనుక వ్యూహం ఏమిటి. ఏ భరోసాతో ఏపీ పట్ల ఇంత కఠినంగా వ్యవహరిస్తోంది. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అర్థం చేసుకుంటున్నారు. మనం న్యాయం అడుగుతున్నాం. మన వద్ద సత్యం ఉందని చంద్రబాబు అన్నారు.

డబుల్.. అదే ట్రబుల్..!



- నత్తను మరిపిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్ల పనులు
- ఇప్పటికి పూర్తయినవి 8,300 మాత్రమే
- స్టీల్ ధర తగ్గించేలా కంపెనీలను ఒప్పించిన ప్రభుత్వం
- ఇకనైనా కాంట్రాక్టర్లు ముందుకొస్తారన్న ఆశలు
- జూన్ నాటికి 60 వేల ఇళ్ల నిర్మాణమే లక్ష్యం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకం రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారింది. ఎంత పరిగెత్తిద్దామని ప్రయత్నిస్తున్నా కాంట్రాక్టర్ల నుంచి ఆశించిన స్పందన లేకపోవడంతో ఇళ్ల నిర్మాణంలో వేగం పెరగటం లేదు. ఈ ఏడాది చివరికి వాటిని డబుల్ ఇళ్ల నిర్మాణాలన్నింటిని పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నా పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నది. యూనిట్ ధర, ఇళ్ల నమూనాలకు మధ్య ఏమాత్రం పొంతన కుదరకపోవడంతో నిర్మాణ సంస్థలు టెండర్లలో పాలొనేందుకు ఆసక్తి చూపటం లేదు. ఇతర పథకాల్లో పనులు అప్పగించేందుకు ప్రాధాన్యమిస్తామంటూ కొందరు మంత్రులు నిర్మాణదారులకు అనధికార హామీలిస్తుండటం, అనుకున్నట్టుగా పనులు లభిస్తుం డటంతో కొన్ని నియోజకవర్గాల్లో కాస్త వేగం కనిపిస్తోంది. మిగతా చోట్ల ఎంత ప్రయత్నించినా తీరు మారటం లేదు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు పూర్తి కావస్తున్నా, ఈ కీలక ప్రాజెక్టులో వేగం లేకపోవటం ఇప్పుడు ఆ పార్టీకే పెద్ద ఇబ్బందిగా మారింది. ఎన్నికలకు సన్న ద్ధమవుతున్న తరుణంలో ప్రజల నుంచి ఎమ్మెల్యేలకు ఈ పథకంపై ప్రశ్నల వర్షం ఎదురవుతుండటంతో ప్రభుత్వం పథకంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇటీవల మంత్రి కె.తారక రామారావు రంగంలోకి దిగి గృహ నిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలసి స్టీలు తయారీదారులతో సమావేశమై ప్రత్యేకంగా చర్చించారు. సామాజిక బాధ్యతగా భావించి ఈ పథకానికి తక్కువ ధరకే స్టీల్‌ను సరఫరా చేయాలని కోరారు. రెండుసార్లు జరిగిన సమావేశాల అనంతరం కంపెనీలు మార్కెట్ ధర కంటే మెట్రిక్ టన్నుపై రూ.9 వేలు తక్కువ ధరకు స్టీల్‌ను సరఫరా చేసేందుకు అంగీకరించాయి. దీంతో పనుల్లో కాస్త వేగం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 2.38 లక్షల ఇళ్లను నిర్మించాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు అతి కష్టమ్మీద 8 వేల ఇళ్లను మాత్రం పూర్తి చేయగలిగారు. పరిపాలన అనుమతులు జారీ చేసిన మొత్తం ఇళ్లను సిద్ధం చేయటమంటే జాప్యం జరిగే అవకాశం ఉంది. దీంతో కనీసం 60 వేల ఇళ్లను సిద్ధం చేసి డబుల్ బెడ్రూం పథకం వేగం పుంజుకుందని చూపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు జూన్ నాటికి 60 వేల ఇళ్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు లక్ష్యం విధించింది. దీంతో గతంలో టెండర్లకు స్పందన లేని ఇళ్లకు తాజాగా కొత్త టెండర్లు పిలవాలని అధికారులు నిర్ణయిం చారు.

కొన్నింటికి నాలుగైదు సార్లు టెండర్లు పిలిచినా ఎవరూ పాల్గొనకపోవటంతో అవి రద్దయ్యాయి. మరోవైపు ఇళ్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని గుర్తించి అధికారులు ముందు జాగ్రత్త చర్యగా లబ్ధిదారుల ఎంపికలో వ్యూహాత్మకంగా ఆలస్యం చేస్తున్నా రు. ఎంపికలు పూర్తయితే ఇళ్ల కోసం ఒత్తిడి పెరుగుతుం దన్న ఉద్దేశంతో పెండింగులో పెడుతూ వస్తున్నారు. ఇప్పటికీ 17 జిల్లాల్లో ఒక్కరంటే ఒక్క లబ్ధిదారుడిని కూడా గుర్తించకపోవటమే ఇందుకు నిదర్శనం.

మిగతా జిల్లాల్లో 12,758 మందిని మాత్రమే గుర్తించారు. పనుల్లో ప్రస్తుతానికి సిద్దిపేట జిల్లా ముందుంది. ఇక్కడ 10,900 ఇళ్లకు టెండర్లు ఖరారు కాగా 10,600 ఇళ్ల నిర్మాణం మొదలైంది. 2 వేల ఇళ్లు సిద్ధమయ్యాయి. యూనిట్ ధన ఎక్కువగా ఉన్న జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష ఇళ్లకుగాను 92 వేల ఇళ్ల నిర్మాణం మొదలైంది. మహబూబ్‌నగర్, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, వరంగల్ అర్బన్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో కాస్త కదలిక కనిపిస్తోంది. జోగుళాంబ గద్వాల, నాగర్‌కర్నూలు, వనపర్తి, సంగారెడ్డి, ఆదిలాబాద్, కుమ్రంభీమ్, నిర్మల్, పెద్దపల్లి, మంచిర్యాల, వరంగల్ రూరల్, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో స్తబ్ధత నెలకొంది.

స్పీకర్, సర్కార్‌లు ఏపీ గొంతునొక్కేస్తున్నారు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధన పోరాటంలో భాగంగా కేంద్ర సర్కారుపై తాము ఇచ్చిన అవిశ్వాసం నోటీసులు చర్చకు రాకపోవడాన్ని వైసీపీ ఎంపీలు నిరసించారు. లోక్‌సభ స్పీకర్, ఎన్డీఏ సర్కారులు ఏపీ ప్రజల గొంతునొక్కేప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బుధవారం సభ వాయిదా అనంతరం ఎంపీలు మీడియాతో మాట్లాడారు. అవిశ్వాస తీర్మానికి 100 మందికి పైగా ఎంపీల మద్దతు ఉంది. ఐదే ఐదు నిమిషాల్లో స్పీకర్‌గారు కౌంటింగ్ చేసి, చర్చను ప్రారంభించొచ్చు. కానీ అది చెయ్యరు. అవిశ్వాసంపై సభలో నాలుగు సార్లూ ఒకే డ్రామా నడిచింది. ఈ విషయంలో టీఆర్ఎస్, ఏఐడీఎంకే ఎంపీల ఆందోళనను తప్పుపట్టలేం. ఎందుకంటే సభ ఆర్డర్‌లో లేనప్పుడు కూడా ప్రభుత్వం ఆర్థిక బిల్లులను ఆమోదించుకుంది. అవిశ్వాసంపై మాత్రం ద్వంద్వవిధానాన్ని అవలంభిస్తోంది. చర్చ జరిగేదాకా వైసీపీ నోటీసులు ఇస్తూనేఉంటుంది. రెండో విడత బడ్జెట్ సమావేశాల తొలి రోజు నుంచే టీఆర్ఎస్ ఆందోళనలను చేస్తోంది. ఈ మధ్యే ఏఐడీఎంకే కూడా వారికి తోడైంది. సభ ఆర్డర్‌లో ఉంటేనే చర్చ చేపడతానని, సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చోవాలని స్పీకర్ గారు చెబుతున్నారు. కానీ ఎవరూ పట్టించుకోవడంలేదు. అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగేదాకా మేం పోరాడుతూనేఉంటాం. కేంద్రం తీసుకున్న నిర్ణయాల్లో టీడీపీ మంత్రులు కూడా భాగస్వాములే కదా, హోదా కాదు, ప్యాకేజీనే ఇస్తామన్నప్పుడూ ఆ మంత్రులు సంతకాలు చేశారుకదా, బయటికొచ్చి అదే ప్రభుత్వంపై అవిశ్వాసం పెడుతున్నారంటే తీసుకున్నవన్నీ దుర్మార్గపు నిర్ణయాలేనని చెప్పకనే చెబుతున్నారు.

వరంగల్, నల్గొండ జిల్లాలకు కాళేశ్వరం నీళ్లు

- కాళేశ్వరం పూర్తయితే తొలుత ఈరెండు జిల్లాలకు మేలు
- భవిష్యత్తులో మరిన్ని రిజర్వాయర్లు నిర్మాణం
- ప్రాజెక్టుల రీడిజైనింగ్ వల్లే కేంద్రం నుంచి అనుమతులు
- రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖమంత్రి హరీష్‌రావు





హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వరంగల్, పాత నల్లగొండ జిల్లాలోని తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలకు మొదట ఫలితం దక్కుతుందని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు తెలిపారు. ప్రశ్నోత్తరాల సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి అయ్యేలోపు ఆయా నియోజకవర్గాల్లోని కాల్వలను ఆధునీకరిస్తామని చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గానికి ఎస్సారెస్పీ, దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు అందించడం జరుగుతుందన్నారు. ఎస్సారెస్పీ కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్‌లో మరిన్ని రిజర్వాయర్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. ఆన్‌లైన్ రిజర్వాయర్ల సామర్థ్యాన్ని 107 టీఎంసీలకు పెంచుకున్నామన్న ఆయన, గంధమల్ల నుంచి ఆలేరు నియోజకవర్గంలోని 8 వేల ఎకరాలకు, కొండమల్ల నుంచి భువనగిరి నియోజకవర్గంలో 18 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అనుమతులు రాకపోవడానికి, టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనుమతులు రావడానికి కారణాలను అందరూ గమనించాలని మంత్రి సూచించారు. 2007లో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసి 2014 వరకు ఎందుకు అనుమతులు తీసుకోలేదని కాంగ్రెస్ నేతలను ఆయన ప్రశ్నించారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ప్రాజెక్టులను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రాజెక్టులను రీఇంజినీరింగ్ చేయడం వల్లనే అనుమతులు వచ్చాయన్నారు.

రీడిజైనింగ్ చేయడం వల్లే అనుమతులు ఇచ్చామని స్వయంగా సెంట్రల్ వాటర్ కమిషన్ చెప్పిందని గుర్తు చేశారు. ప్రాజెక్టులకు అనుమతుల విషయంలో కేంద్రం సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం వల్లనే సీడబ్ల్యూసీ అనుమతి వచ్చిందన్న విషయాన్ని సభ్యులు గుర్తుంచుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ వ్యూహాత్మకంగా వ్యవహరించి మహారాష్ట్రతో ఒప్పందం చేసుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం వల్లనే కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా దక్కలేదని హరీష్‌రావు అన్నారు. ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని ప్రధాని మోదీని సీఎం కేసీఆర్ పలుమార్లు కోరారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున జాతీయహోదా సాధనకోసం పూర్తిస్థాయిలో ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించేందుకు బీజేపీ సభ్యులు కూడా సహకరించాలని మంత్రి హరీష్‌రావు విజ్ఞప్తి చేశారు.

నా హత్యకు ప్రభుత్వం కుట్ర: మాజీమంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దొరలాగా పోలీసులను నమ్ముకొని బతుకుతుంటే, తాను దమ్మున్న గుండెని, ప్రజలను నమ్ముకున్నానని మాజీమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తన గన్‌మెన్‌లను ప్రభుత్వం తొలగించి, హత్య చేయించేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. తనకు ఏమైనా జరిగితే దానికి కేసీఆర్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తాను చావుకు భయపడే వ్యక్తిని కాదన్న ఆయన, నేను చనిపోతే నా కొడుకు దగ్గర కు వెళతాను అంతేనన్నారు. ఇక బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్యకేసులో కాల్ డేటాలో 26సార్లు మాట్లాడినవారిపై ఇంతవరకూ చర్యలు తీసుకోలేదని కోమటిరెడ్డి అన్నారు. నాలాంటి వాళ్లను భూమి మీద లేకుండా చేయాలని చూస్తు న్నారన్న ఆయన, నీలాగ ఆస్పత్రిలో తాను పోరాటం చేయలేదని, రోడ్డుమీద నిరాహార దీక్ష చేశానని గుర్తు చేశానన్నారు. కోమాలోకి పోతానని తెలిసి కూడా భయప దకుండా దీక్ష చేశానని చెప్పారు. కేసీఆర్ నియంతలాగా వ్యవహరిస్తూ, అకారణంగా మా సభ్యత్వం రద్దు చేశారన్నారు. మండలి ఛైర్మన్ స్వామిగౌడ్‌పై దాడి చేసినందుకే తమ సభ్యత్వం రద్దు చేశామని పేర్కొనడం హాస్యాస్ప దంగా ఉందని కోమటిరెడ్డి విమర్శించారు. దేశంలో ఎక్కడా, ఎప్పుడు లేనివిధంగా ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని రద్దు చేశారని మండిపడ్డారు. బయట ఒకటి చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, కోర్టులో ప్లేట్ ఫిరాయించిందన్నారు. మంత్రి హరీశ్ రావు గవర్నర్ మీద దాడి చేసిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు.

ఆకుపచ్చ తెలంగాణే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం




- డీపీఆర్ లేకుండా ప్రాజెక్టులను కట్టడం లేదు
- పాలమూరు ప్రాజెక్టు కట్టకపోతే చారిత్రక తప్పిదమే
- ఇకపై గోదావరి సజీవంగా ఉండబోతుంది
- నీటి లభ్యత ఆధారంగానే ప్రాజెక్టుల రీడిజైనింగ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణను కోటి ఎకరాల మాగాణిని చేసేందుకే ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశామని నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు తెలిపారు. భవిష్యత్‌లో ఈ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టే భండాగారంగా మారాలని, కోనసీమ కావాలన్నారు. ఆకుపచ్చ తెలంగాణ కావాలనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల రూపకల్పన చేశారమని హరీష్‌రావు తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కోటి ఎకరాలకు నీరిస్తామన్న హామీ అసాధ్యంలా కనిపిస్తుందన్నారు. ప్రాజక్టుల అంచనా వ్యయం విపరీతంగా పెంచారన్నారు. కొన్ని ప్రాజెక్టులకు డీపీఆర్ కూడా ఉండటం లేదని ఆయన అన్నారు. కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి హరీష్ రావు తీవ్రంగా స్పందిస్తూ, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మొబిలైజేషన్ అడ్వాన్సులు, ఈపీసీ రద్దు చేశామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి డీపీఆర్‌ను కేంద్ర జలవనరుల సంఘానికి ఇచ్చామన్న ఆయన, డీపీఆర్ లేకుండా ప్రాజెక్టులను కడుతున్నామని కాంగ్రెస్ నాయకులు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏ ప్రాజెక్టులను చేపట్టలేదన్నారు. నీటి లభ్యత ఆధారంగానే ఐదు ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశామని తెలిపారు. రీడిజైనింగ్ తర్వాత కాళేశ్వరం కింద 16 లక్షల నుంచి 37 లక్షల ఎకరాలకు ఆయకట్టు పెరిగిందని చెప్పారు. 270 కిలోమీటర్ల మేర గోదావరి సజీవంగా ఉండబోతుందన్నారు. గోదావరి నదిపై 3 ప్రాజెక్టులు నిర్మిస్తున్నామన్న హరీష్, గోదావరిలో నీటి నిల్వతో భూగర్భ జలాల వృద్ధి అవుతాయన్నారు. మత్స్య సంపద కూడా పెరుగుతుందన్నారు. రీడిజైనింగ్ చేయకపోతే ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు అలాగే మిగిలిపోయేదన్నారు. పాలమూరు ప్రాజెక్టు కట్టకపోతే తెలంగాణ ప్రభుత్వం చారిత్రక తప్పిదం చేసినట్లు అవుతుందన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తేనే భవిష్యత్ తరాలకు న్యాయం చేసిన వాళ్లం అవుతామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును కట్టుకుంటేనే కృష్ణా జలాల కేటాయింపుల్లో న్యాయం జరుగుతుందన్నారు. కాంతనపల్లి కడితే 20 గిరిజన గ్రామాలు, 12 వేల ఎకరాలు మునుగుతాయని తెలిపారు. అందుకే ఈ ప్రాజెక్టు విషయంలో జాగ్రత్త వహించి రీడిజైనింగ్ చేశామన్నారు. 20 గిరిజన గ్రామాలు మునగకుండా చేసింది తప్పా? అని ఆయన ప్రశ్నించారు. రామప్ప దేవాలయాన్ని కాపాడేందుకే దేవాదుల రీడిజైనింగ్ చేశామని స్పష్టం చేశారు. తుపాకులగూడెం వద్ద కాపర్ డ్యాం ఏర్పాటు చేసి చెరువులకు నీరు ఇస్తున్నామని తెలిపారు. దుమ్ముగూడెం వద్ద నీటి లభ్యత అధికంగా ఉందన్న ఆయన, ఖమ్మం జిల్లా వాసులకు నీరు అందించేందుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు రీఇంజినీరింగ్ చేశామన్నారు. ఒక్క నీటి చుక్క వదులుకోవడానికి కానీ, ఒక ఎకరా ఎండిపోవడానికి వీల్లు లేకుండా ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశామన్నారు. భారతదేశంలోనే ప్రాజెక్టులను కట్టడంలో కొత్త ఒరవడిని తీసుకువచ్చామన్నారు. రాత్రంబవళ్లు మూడు షిప్టుల్లో పని చేసి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు శ్రమిస్తున్నామని తెలిపారు. రైతుల ఆత్మహత్యలు ఆగాలని, ప్రతి నియోజకవర్గానికి నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రం ప్రజల ఆకాంక్షలు ముఖ్యమని హరీష్‌రావు తేల్చిచెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌కి ఆ ప్రతిపాదన లేదు

విజయసాయిరెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ః కర్నూలులో కోస్టల్ ఎంప్లాయిమెంట్ జోన్ ఏర్పాటు ప్రతిపాదన లేదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సీఆర్ చౌదరీ బుధవారం తెలిపారు. రాజ్యసభలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయ సాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానమిచ్చారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం కోస్టల్ ఎంప్లాయిమెంట్ జోన్ (సీఈజెడ్) ను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించిందని విజయసాయి రెడ్డి తెలిపారు. సీఈజెడ్ ఏర్పాటులో కేంద్రం చేపట్టిన చర్యలేమిటో తెలపాలని సంబంధిత మంత్రిని ఆయన కోరగా ప్రస్తుతానికి సీఈజెడ్ ఏర్పాటు ప్రతిపాదనేదీ లేదని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎగుమతుల ప్రోత్సాహానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా విశాఖ జిల్లా దువ్వాడలోని స్పెషల్ ఎకనమిక్ జోన్ (సెజ్)లో ఐటీ టవర్ నిర్మాణానికి కేంద్రం సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని సీఆర్ చౌదరీ వెల్లడించారు. అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పురోగతిని మాత్రం వెల్లడించలేదు. ఏ మేరకు నిధుల కేటాయింపులు జరిగాయన్న విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి సమాధానం దాటవేశారు.

టీఆర్ఎస్, బీజేపీల మధ్య లోపాయికారి ఒప్పందం

మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం జరిగిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఏపీ నాయకుల అవిశ్వాసానికి మద్దతు ఇవ్వకుండా టీఆర్ఎస్ డ్రామాలాడుతోందని విమర్శించారు. ముస్లిం రిజర్వేషన్ సాకుగా చూపి అవిశ్వాసానికి మద్దతు ఇవ్వడం లేదన్న ఆయన, అంత చిత్తశుద్ధి ఉంటే రాబోయే ఎన్నికల్లో పోటీచేయమని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పక్కింట్లో పెళ్లైతే మన ఇంట్లో సున్నం వేసుకుంటామా అన్నట్టుగా టీఆర్ఎస్ ఎంపీలు మాట్లాడుతున్నారని, 60 ఏళ్లు మనతో కలిసి ఉన్న సోదరులపై మనం చూపే సంస్కారం ఇదేనా? అని ఆయన ప్రశ్నించారు. విభజన సమయంలో తెలంగాణకు ఇచ్చిన హామీలపై పార్లమెంట్‌లో టీఆర్ఎస్ ఎంపీలు ఎందుకు ప్రశ్నించరని నిలదీశారు. పార్లమెంట్‌లో టీఆర్ఎస్ ఎంపీలు వెల్‌లోకి దూసుకువెళితే తప్పులేదు కానీ, మరోపక్క అసెంబ్లీ మౌనంగా ఉన్న ఎమ్మెల్యేలను సైతం సస్పెండ్ చేసి బయటకు పంపడాన్ని చూస్తే టీఆర్ఎస్ అనైతిక విధానమేమిటో తెలిసిపోతుందన్నారు. మంత్రి కేటీఆర్ చెబితేనే పర్సంటేజీలు తీసుకుంటామని చెప్పిన సిరిసిల్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్‌పై వేటు వేసినప్పుడు కేటీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆయన స్థానంలో మరో మంత్రి ఉంటే ఊరుకునేవారా? అని ఆయన నిలదీశారు.

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



- రైతుకు పంటపెట్టుబడి పథకం
- రైతు బీమా ద్వారా కుటుంబానికి భరోసా
- రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి పోచారం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రైతు నాగలి పట్టి దున్నితే సుభీక్షం లేకపోతే దుర్భీక్షం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిపోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈరోజు శాసనసభలో వ్యవసాయ రంగంపై జరిగిన చర్చలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతు సంక్షేమానికి దేశంలో ఏ రాష్ట్రం తీసుకోనన్ని చర్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. గత 70 ఏళ్ళలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా , ముఖ్యమంత్రులు మారినా రైతుల తల రాత మాత్రం మారలేదన్నారు. కాని రైతుల కష్టాలు తెలిసిన, స్వయంగా రైతు అయిన ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ రైతాంగ సంక్షేమానికి ఎన్నో చర్యలు తీసుకున్నారన్నారు. కెసిఆర్ క్యాబినెట్‌లో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేయడం నా అదృష్టమని ఆయన పేర్కొన్నాను. రాజుల కాలం నుండి గత ప్రభుత్వాల వరకు రైతుల నుండి భూమి శిస్తు వసూలు చెసేవారన్న ఆయన, కానీ, రైతులకు ముందస్తు పెట్టుబడిగా ఎకరాకు రూ. 4000 ఇవ్వడం దేశ చరిత్రలోనే మొదటిసారిగా జరుగుతోందన్నారు. దేశంలో 21 బిజేపి పాలిత రాష్ట్రాలున్నా, అనేక రాష్ట్రాలలో మిగులు విద్యుత్తు ఉన్నా వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్తును ఉచితంగా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్తు కోసం గత ఏడాది కంటే ఈ ఏడాది బడ్జెట్ లో నిధులను పెంచారని మంత్రి గుర్తు చేశారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగంలో కూలీల కొరత పెరుగుతుందని భావించి, దాన్ని నివారణకు ముఖ్యమంత్రి, ముందస్తుగానే యంత్రీకరణను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. వ్యవసాయ యంత్ర పరికరాలపై భారీ ఎత్తున సబ్సిడీలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని పేర్కొన్నారు. గోదావరి నదిపై ఎగువ రాష్ట్రాలు వందల సంఖ్యలో ఆనకట్టలు, బ్యారేజీలు నిర్మించాయని, దాంతో శ్రీరాంసాగర్ ఎండిపోయిందన్నారు. రాజులు, నవాబుల కాలంలో నిర్మించిన చెరువులు పూడికతీతతో నీటి నిల్వ సామర్ధ్యం కొల్పొయామని, కానీ గత ప్రభుత్వాలు ఏనాడు ఈ అంశాన్ని పట్టించుకోలేదన్నారు. లక్షా యాభై వేల కోట్లతో కోటి ఎకరాలకు సాగు నీరందించడానికి గోదావరి, కృష్ణ నదులపై కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం నిర్మిస్తుందని చెప్పారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులలో పూడిక తొలగించడం ద్వారా నీరు నిల్వ ఉండి భూగర్భ జలాలు పెరిగి సేద్యం పెరిగిందన్నారు. ఇవన్నీ గత ప్రభుత్వాలు, పెద్దలు ఏనాడు ఆలోచించలేదని విమర్శించారు. ప్రతీ రైతుకు రూ. 5 లక్షల భీమా రక్షణ కల్పించడం దేశంలోనే మొదటిసారిగా జరిగిందన్నారు. రైతు తదనంతరం ఆ కుటుంబానికి ఈ ఆర్ధిక సహాయం వెన్నుదన్నుగా ఉంటుందని చెప్పారు. సూక్ష్మ బింధూ సేద్యం అమలులో తెలంగాణ దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నదని, స్వయంగా కేంద్ర ప్రభుత్వ బృందం పేర్కొన్నదని గుర్తు చేశారు. మైక్రో ఇరిగేషన్ అమలులో మన రాష్ట్ర ఉద్యానశాఖ తీసుకుంటున్న చర్యలను ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేశారు.

బాబు నిజాయతీని నిరూపించుకోవాలి

వైసీపీ నేత ఆళ్ల నాని



ఏలూరు, మేజర్‌న్యూస్ః ఏపీ సీఎం చంద్రబాబునాయుడికి చిత్తశుద్ధి ఉంటే వైసీపీ అవిశ్వాస తీర్మానానికి మద్దతిచ్చి నిజాయితీని నిరూపించుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఆళ్ల నానీ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక హోదాపై రోజుకో మాట మాట్లాడే చంద్రబాబు కపట నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నియోజక వర్గాల పెంపునకు కేంద్రం అంగీకరించినా చంద్రబాబు ప్రత్యేక హోదా వద్దంటారని విమర్శించారు. జగన్‌కు ప్రజల్లో పెరుగుతున్న మద్దతును చూసి చంద్రబాబు ప్రత్యేక హోదాపై మనసు మార్చుకున్నారని ఆళ్ల నాని అన్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే వైసీపీకి మద్దతిచ్చి నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.








తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబునాయుడు, కుటుంబ సభ్యులు

27 గురుకుల స్కూళ్ల స్థాయి పెంపునకు ఉత్తర్వులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని 27 గురుకుల పాఠశాలల స్థాయి పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలలను ఇంటర్ స్థాయికి పెంచుతున్నట్లుగా ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. 27 గురుకుల పాఠశాలల్లో ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో 40 చొప్పున సీట్లు కేటాయించనున్నట్లు వెల్లడించింది. 14 బాలికలు, 13 బాలుర గురుకుల పాఠశాలలను ఇంటర్ స్థాయికి ప్రభుత్వం పెంచింది. 2018–19 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ తరగతులు ఆయా గురుకుల పాఠశాలల్లో ప్రారంభం కానున్నాయి. ఇంటర్ స్థాయి పెంపు నేపథ్యంలో 405 లెక్చరర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

ఆకట్టుకొన్న వైఎస్ జగన్ 'రాజు గారి కథ'



- ప్రజా సంకల్పయాత్ర సభలో బాబుపై జగన్ చలోక్తులు



(చిలకలూరిపేట సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా చిలకలూరిపేట బహిరంగసభలో బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి మాట్లాడారు. అనగనగా అన్యాయమైన రాజు ఉండేవాడు. ఆయన అన్యాయమైన పాలన చేస్తూ ప్రజలను వీరబాదుడు బాదేవాడట. ఆ రాజుకు ఒకసారి దేవతా వస్త్రాలను ధరించాలని అనిపించింది. అందుకు చేనేతలను పిలిపించి ఆర్డర్ ఇచ్చాడు. తనకు సరిపడే దేవతా వస్తువులను తయారు చేయమని ఆదేశించాడు. అప్పటికే రాజు పరిపాలనపై విసుగు వచ్చిన ప్రజలు రాజుకు బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నారట. మంచి వారైన చేనేతలు అయ్య రాజు గారితో మాకు మూడు నెలలు సమయం ఇవ్వాలని, దేవతా వస్త్రాలు కుట్టుకొస్తాం అన్నారట. మూడు నెలల తర్వాత పెద్ద పెట్టెలు తీసుకుని రాజుగారి ఆస్థానానికి వెళ్లారట. పెట్టెల్లో దేవతా వస్త్రాలు ఉన్నాయన్నారట. అయితే, మేం తెచ్చిన వస్త్రాలు మూర్ఖులకు కనిపించవని చెప్పారట. కేవలం మంచివారికి మాత్రమే కనిపిస్తాయని చెప్పారట. ఆ తర్వాత వాటిని పెట్టెలో నుంచి తీసి రాజుగారిని బట్టలు విప్పమన్నారట. దీంతో రాజు బట్టలు తీసేసి వారితో దుస్తులు కట్టించుకున్నారట. అలా బట్టలు కడుతూ రాజుగారూ వస్త్రాలపై ఈ బంగారు పువ్వు చాలా బావుంది కదూ అన్నారట. అవును. బ్రహ్మాండంగా ఉందని రాజు కూడా అన్నారట. ఆ తర్వాత సభలోకి రాజు వచ్చారట. సభలోకి వచ్చిన రాజు గారికి బట్టలు లేవు. సభలో ఉన్న రాజ గారికి చెందిన వంది మాగధులు (మన ఎల్లో పేపర్లు , టీవీలు మాదిరి) అబ్బో మీ బట్టలు బ్రహ్మాండంగా ఉన్నాయి. వాటిలో మీరు ధగధగా మెరిసిపోతున్నారని అన్నారట. ఆ వస్త్రాలతో రాజుగారు బ్రహ్మాండంగా ఏనుగుపై ఊరేగింపునకు బయల్దేరారట. ఏనుగుపై ఎక్కి బట్టలు లేకుండా ఊరేగుతున్నారట. అలా ఊరేగుతున్న రాజును చూసిన మీలాంటి వ్యక్తి ఒకరు అయ్యో రాజుగారికి బట్టలు లేవు షేమ్ షేమ్ షేమ్ అన్నారట.

కథలోని ఆ అన్యాయపు రాజుగారు ఈ జన్మలో మన చంద్రబాబులా పుట్టాడు. ఆ రాజు గారికి దేవతా వస్త్రాలు ధగధగలాడుతున్నాయని చెప్పిన వాళ్లంతా మన ఎల్లో పేపర్లు, ఎల్లో టీవీలు. ఆయన ఏమన్నా సరే తానా తందానా అనడం వాటికి రివాజు. చంద్రబాబు హోదా వద్దు, హోదా కన్నా ఏ ప్యాకేజి లేకపోయినా అన్యాయపు ప్యాకేజి ముద్దూ అన్నా దాన్ని అవి గొప్పగా చెప్తాయి. ఆ తర్వాత మాటమార్చి హోదా కోసం పోరాటం అనగానే చంద్రబాబు అరివీర భయంకరుడు, విక్రమార్కుడు, బ్రహ్మాండమైన వాడు అని మోసేస్తాయి. చంద్రబాబును హోదా సంజీవని అనగానే ఉదయాన్నే ఔను ఔను హోదా సంజీవని అని ఎల్లో టీవీలు, పేపర్లు అనేవి. మధ్యాహ్నానికి చంద్రబాబు హోదా సంజీవని కాదు అనగానే ఈశాన్య రాష్ట్రాలు ఏం బాగుపడ్డాయని ఇవి అంటాయి. సాయంత్రం హోదా కోసం పోరు అనగానే చంద్రబాబు విక్రమార్కుడు, నాలుగేళ్లుగా హోదా కోసం చెమటను కార్చి కార్చి కార్చి కార్చి పోరాటం సాగిస్తున్నాడని అంటాయి. చంద్రబాబు హోదాపై ఇన్నిసార్లు మాటలు ఎందుకు మార్చారని ఏ ఒక్క ఎల్లో పేపర్, టీవీ ప్రశ్నించదు. చంద్రబాబు ఒక పందిని చూపించి అది నంది అంటే వీరందరూ(ఎల్లో పేపర్లు, టీవీలు) దాన్ని నంది నంది నంది అంటాయి. రాజీనామాలు చేయకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు మంత్రి పదువులు తీసుకోవడం వాటికి తప్పుగా కనిపించలేదు. చంద్రబాబు విచ్చలవిడిగా మట్టి నుంచి ఇసుక, మద్యం, బొగ్గు, కరెంటు, కాంట్రాక్టర్లు, రాజధాని భూములు, గుడి భూములను దోచేస్తున్నా ఎల్లో పేపర్లు, టీవీలకు అది కనిపించదు. చంద్రబాబు నాలుగేళ్లుగా ప్రజల జీవితాలతో ఆడుకుంటుటే ఈ ఎల్లో మీడియాకు అసలు కనిపంచదు. చంద్రబాబు ఎన్డీయేకు, బీజేపీకి జై అంటే వీళ్లూ జై అంటారు. చంద్రబాబు కాంగ్రెస్‌కు జై అంటే వీళ్లూ జై కొడతారు. ఒక్కసారి ఈ ఎల్లోమీడియాను చూడండి. అబద్దాన్ని నిజం చేయడానికి వీళ్లందరూ ఎలా ప్రయత్నిస్తున్నారో. ఈ ఎల్లోమీడియా ఎలా పని చేస్తుందో ప్రతి గ్రామంలోని ప్రజలకు తెలియాలి. అలా ప్రతి చోటా చర్చలు జరగాలి. ఈ చెడిపోయిన రాజకీయ వ్యవస్థ మారాలంటే ఇలాంటి చర్చ ఆవశ్యకం.


డప్పు, చెప్పు చేతివృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలి

మంత్రులతో ఎమ్మార్పీఎస్ నేతల భేటీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రులు కడియం శ్రీహరి, ఈటెల రాజేందర్, హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, లక్ష్మారెడ్డితో తెలంగాణ ఎంఆర్పీఎస్ నేతలు సమావేశమయ్యారు. 50 నుంచి 65 ఏళ్ల మధ్య ఉన్న డప్పు, చెప్పు చేతి వృత్తుల వారందరికీ పెన్షన్ ఇవ్వాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎంఆర్పీఎస్ నేతలు వంగపల్లి శ్రీను, సుంకపాక దేవయ్య, యాతాకుల భాస్కర్, మేడి పాపయ్య, రేగుంట సునీల్, ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ బుద్ధ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రులు ఎంఆర్పీఎస్ నేతలకు హామీ ఇచ్చారు.

రిజర్వేషన్లపై డ్రామా ఆడుతున్న టీఆర్ఎస్

మండలి విపక్షనేత షబ్బీర్అలీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పార్లమెంటులో రిజర్వేషన్లపై టీఆర్ఎస్ డ్రామాలాడుతోందని కాంగ్రెస్ నేత షబ్బీర్అలీ విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముస్లిం, ఎస్టీ రిజర్వేషన్లపై ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆరోపించారు. ముస్లిం, ఎస్టీలు ఉన్న జనాభా కంటే ఎక్కువ రిజర్వేషన్లు ఎందుకనీ కేంద్ర హోంశాఖ అడిగిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. రిజర్వేషన్లపై కేంద్ర హోంశాఖ నాలుగుసార్లు లేఖ రాసినా, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. మోదీ, అమిత్‌షా కనుసన్నల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు.

సంపాదకీయం

editpage@suryaa.com

"ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్లీనరీలో మాత్రం రాహుల్ సరైన రీతిలో ప్రత్యామ్నాయ లక్ష్యాన్ని నిర్దేశించ లేకపోయారు. రాహుల్ ప్రసంగంలో చాలా భాగం బిజెపిపైన, ఆ పార్టీ ప్రధాన నేతలు ప్రధాని నరేంద్ర మోడీపైన, బిజెపి అధ్యక్షుడు అమిత్ షాపైన విమర్శలకే కేటాయించారు. మోడీని అవినీతిపరునిగాను, అమిత్ షాను హత్య కేసు నిందితునిగాను ఆయన అభివర్ణించారు. ఇటీవల వెలుగు చూసిన బ్యాంకు కుంభకోణాన్ని ప్రస్తావిస్తూ మోడీని, గుజరాత్‌లో సో(హ్రా)బుద్దీన్ ఎన్‌కౌంటర్ హత్యను ప్రస్తావిస్తూ అమిత్ షాను రాహుల్ అలా అభివర్ణించారు. సర్వంసహాధికారం కోసం బిజెపి తహతహలాడుతోందని దుయ్యబట్టిన రాహుల్ తమ కాంగ్రెస్ పోరాటం సత్యం కోసమని చెప్పుకు న్నారు. అంతే కాదు. రాహుల్ గాంధీ బిజెపితో పోరును కురుక్షేత్ర సంగ్రా మంతో పోల్చారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని పార్టీతో సంఘర్షణను సత్యాసత్యాల మధ్య పోరుగాను, పాండవులు, కౌరవుల మధ్య పోరుగాను ఆయన అభివర్ణించారు. 'సర్వం కోల్పోయినా సత్యం కోసం పోరాడిన' పాండ వుల వంటిది కాంగ్రెస్ పార్టీ అని రాహుల్ పేర్కొన్నారు. ఒక సంస్థ (ఆర్‌ఎస్‌ఎస్) భావజాలానికి అంకితమైన సంస్థగా బిజెపిని పేర్కొన్న రాహుల్ తమ కాంగ్రెస్ పార్టీ మొత్తం దేశం వాణిని వినిపిస్తోందని చెప్పారు. అయితే, కేవలం దూకుడుగా వ్యవహరించగానే సరిపోదు."

రాహుల్ సమర నాదం

నెహ్రూ– గాంధీ కుటుంబ వారసుడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ సారథ్య బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన వ్యవహరణ సరళిలో చాలా మార్పు కానవస్తోంది. ఇది వరకు ఎన్నడూ లేని విధంగా ఆయన చాలా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ)పైన, దానికి నేతృత్వం వహిస్తున్న భారతీయ జనతా పార్టీపైన తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. బిజెపి విభజనవాద సిద్ధాంతాన్ని, పాలనపరంగా దాని వైఫల్యాలను రాహుల్ నిశితంగా ఎండ గడుతున్నారు. అంతే కాదు. ప్రభుత్వ సారథి నరేంద్ర మోడీని కూడా రాహుల్ ఏమాత్రం లెక్కచేయడం లేదు. గతంలో వలె మోడీని రాహుల్ తూర్పారం పడుతున్నారు. అయితే, ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్లీనరీలో మాత్రం రాహుల్ సరైన రీతిలో ప్రత్యామ్నాయ లక్ష్యాన్ని నిర్దేశించ లేకపోయారు. రాహుల్ ప్రసంగంలో చాలా భాగం బిజెపిపైన, ఆ పార్టీ ప్రధాన నేతలు ప్రధాని నరేంద్ర మోడీపైన, బిజెపి అధ్యక్షుడు అమిత్ షాపైన విమర్శలకే కేటాయించారు. మోడీని అవినీతిపరునిగాను, అమిత్ షాను హత్య కేసు నిందితునిగాను ఆయన అభివర్ణించారు. ఇటీవల వెలుగు చూసిన బ్యాంకు కుంభకోణాన్ని ప్రస్తావిస్తూ మోడీని, గుజరాత్‌లో సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ హత్యను ప్రస్తావిస్తూ అమిత్ షాను రాహుల్ అలా అభివర్ణించారు. సర్వంసహాధికారం కోసం బిజెపి తహతహలాడుతోందని దుయ్యబట్టిన రాహుల్ తమ కాంగ్రెస్ పోరాటం సత్యం కోసమని చెప్పుకు న్నారు. అంతే కాదు. రాహుల్ గాంధీ బిజెపితో పోరును కురుక్షేత్ర సంగ్రా మంతో పోల్చారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని పార్టీతో సంఘర్షణను సత్యాసత్యాల మధ్య పోరుగాను, పాండవులు, కౌరవుల మధ్య పోరుగాను ఆయన అభివర్ణించారు. 'సర్వం కోల్పోయినా సత్యం కోసం పోరాడిన' పాండ వుల వంటిది కాంగ్రెస్ పార్టీ అని రాహుల్ పేర్కొన్నారు. ఒక సంస్థ (ఆర్‌ఎస్‌ఎస్) భావజాలానికి అంకితమైన సంస్థగా బిజెపిని పేర్కొన్న రాహుల్ తమ కాంగ్రెస్ పార్టీ మొత్తం దేశం వాణిని వినిపిస్తోందని చెప్పారు. అయితే, కేవలం దూకుడుగా వ్యవహరించగానే సరిపోదు. సుస్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక లేకుండా అటువంటి మాటల తూటాలు రువ్వడం డొల్లతనాన్ని సూచిస్తాయి. ప్లీనరీలో ఆమోదించిన తీర్మానాలు కూడా పేలవంగా కానవస్తు న్నాయి. కాంగ్రెస్ ఆర్థిక తీర్మానం 'మార్పు కోసం వెంపర్లాడడం గమనిం చాం. కానీ మార్పునకు ఇదే తగిన సమయం' అన్న కార్ల్ మార్క్స్ 11వ సిద్ధాంతాన్ని పైపైన ప్రస్తావించింది. అంతకు మించి తీర్మానంలో వివరణ లేదు. ఇక వ్యవసాయం, ఉపాధి కల్పన, దారిద్ర్య నిర్మూలన అంశాలపై తీర్మానం బడ్జెట్ ప్రతిపాదనను తలపించింది. దానిలో ప్రధానాంశం ఏమంటే నిరుపేదలను ఆదుకోవడానికి ఒక శాతం ఉన్న సంపన్నులపై 5 శాతం సెస్ విధిస్తామన్నది. అందరికీ సమానంగా ఆర్థిక అవకాశాలు కల్పించాలన్న మధ్యే వాద దృక్పథాన్ని అనుసరించాలని పార్టీ అనుకుంటున్నది. అయితే, అధిక పన్నులతో ప్రజలను భయపెట్టడం గాని, శ్రుతిమించిన నిబంధనలు లేదా ఆంక్షలు విధించడం గాని చేయరాదన్నది పార్టీ ఆలోచనగా కనిపిస్తోంది. ఉపాధి కల్పనను, భద్రతను పెంపొందించేందుకు ఇచ్చిన ప్రాముఖ్యాన్నే వాణిజ్య సంస్థలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి, రిస్క్ తీసుకోవడాన్నీ ప్రోత్సహించడానికి పార్టీ తన ఆర్థిక తీర్మానంలో ఇచ్చింది. రక్షణ, రవాణా, ఆర్థిక సేవలు వంటి కీలక రంగాలలో పబ్లిక్ సెక్టార్‌కు గత పాముఖ్యాన్ని పార్టీ గుర్తించింది. దేశంలోని పారిశ్రామికవేత్తలకు తిరిగి ఆర్థిక స్వేచ్ఛను కల్పిస్తామని పార్టీ తీర్మానించింది. అయితే, ఆ విధానాలలో స్పష్టత అంతగా కానరావడం లేదు. ఫలితంగా కాంగ్రెస్ విధానాలకు, బిజెపి విధానాలకు మధ్య అంతరం ఏమాత్రం కనిపించడం లేదు. కాంగ్రెస్ ఆర్థిక తీర్మానం మధ్యే మార్గాన్ని అనుసరించగా రాజకీయ తీర్మానం 'భావ సారూప్య పార్టీలతో చేతులు కలిపి సాగాలి, 2019లో బిజెపి – ఆర్‌ఎస్‌ఎస్ పరాజయానికి ఉమ్మ డి కార్యాచరణ ప్రణాళిక రూపొం దించాలి' అని పిలుపు ఇచ్చింది. భారతీయ జనతా పార్టీయేతర కూటమి దేని లోనైనా ఏకైక పెద్ద పార్టీ నిస్సందేహంగా కాంగ్రెస్ అవుతుంది. అయినప్పటికీ ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో ఆ పార్టీ అత్యంత జూనియర్ భాగస్వామి పాత్రనే పోషించవలసి ఉంటుంది. ఇక గుజరాత్, కర్నాటక వంటి రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రధాన పార్టీయే అయినా చిన్న మిత్రపక్షాల తోడ్పాటు తీసుకోవలసిన అగత్యం ఉన్నది. బిజెపికి వ్యతిరేకంగా సంకీర్ణాన్ని రూపుదిద్దేందుకు మిత్ర పక్షాలతో పాటు వామ పక్షాల మద్దతు కూడా కాంగ్రెస్‌కు ఎన్నికల అనంతరం అవసరం అవుతుంది. వామపక్షాల బలం ప్రస్తుతం తగ్గితే ఉండవచ్చు. కాని వాటికి కొన్ని చోట్ల గట్టి బలమే ఉన్నది. విభిన్న దృక్పథాలు ఉన్న పార్టీలతో సంకీర్ణాన్ని ఏర్పాటు చేయడానికి ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించవలసి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీలు ఒక చోట కలసినా వోటర్లను ఆకట్టుకోగలవా? కాగా, కాంగ్రెస్ ప్లీనరీలో పాత తరం నేతలు అంతగా కనిపించక పోవడం గమనార్హం. తదుపరి తరం నేతలపై పార్టీ ఆధారపడే సూచనలు గోచరించాయి. అయితే, తదుపరి లోక్‌సభ ఎన్నికలకు ముందుగా కాంగ్రెస్‌కు ఉన్న సమస్య వేరేది. అది అంతర్గతంగా అంటే సంస్థాగతంగా పార్టీలో మార్పులు తీసుకురావలసిన అవసరం గురించి కాదు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య అగాథాన్ని పూడ్చివేయడం గురించి రాహుల్ మాట్లాడారు. బలమైన ప్రత్యర్థిపై గెలిచే అవకాశాలు కాంగ్రెస్‌కు లేవనే భావన జనంలో పాతుకుపోయినందున పార్టీ ముందుగా ఆ సమస్యను పరిహరిం చడం ఆవశ్యకం. ఎందుకంటే గత కొన్ని సంవత్సరాలలో పలు ఎన్నికలలో కాంగ్రెస్‌కు బిజెపి చేతిలో ఓటమే ఎదురైంది.

ఇది ఇలా ఉండగా, బిజెపి ఉత్థానానికి సవాల్ వినూత్నంగా ఆలోచించే, రిస్క్ తీసుకోవడానికి సంకోచిం చని చిన్న చితక పార్టీలు, ప్రాంతీయ పార్టీల నుంచి ఎదురైంది. ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ, బీహార్‌లో పూర్వపు జెడి (యు)– ఆర్‌జెడి కూటమి, ఇంకా చెప్పాలంటే తాజాగా ఉత్తర ప్రదేశ్‌లో ఉప ఎన్నికలలో ఎస్‌పి– బిఎస్‌పి కూటమి దెబ్బకు బిజెపి డీలా పడింది. ఇక ఈ సంవత్సరం కాంగ్రెస్ పార్టీ కర్నాటక, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలలో బిజెపిని నేరుగా ఢీకొనబోతున్నది. వాటిలో చివరి మూడు రాష్ట్రా లలో బిజెపి ప్రభుత్వాలు చాలా కాలంగా అధికారంలో ఉన్నాయి. అక్కడ బిజెపి కి ప్రభుత్వ వ్యతిరేక ధోరణులు కాన రావచ్చు. ఇప్పుడు ఆ ప్రాంతాలలో గెలవగలమన్న దృఢ సంకల్పాన్ని కాంగ్రెస్ చాటవలసిన అవసరం ఉన్నది.

కేసీఆర్ 'తృతీయం' అడుగులు ఎటు వైపు?

ఎం.రామ్‌గోపాల్– హైదరాబాద్

- మళ్లీ హోదాకు జై కొట్టిన సీఎం చంద్రబాబు నాయుడు
- దేశం వ్యూహం రాజకీయంగా కలసి వచ్చేనా?
- హోదాపై దేశంపై విమర్శలు జగన్‌కీ మైలేజ్ ఇస్తాయా?
- అవిశ్వాసంతో దేశం, వైసీపీలకు జనంలో జైజేలు
- ఎవరెన్ని చేసినా దిగిరాబోమంటున్న కమలనాథులు



దేశానికి నాయకత్వం వహిస్తానంటూ తెరాస అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ఒకే ఒక ప్రకటనతో ఆయన జాతీయ స్థాయిలో హీరోగా మారి పోయారనటంలో సందేహం లేదెవ్వరికీ. అనుకున్న లక్ష్యాలను చేరుకోగల సత్తా ఉన్న నేతగా తెలంగాణ సాధించిన నాటికే ఆయన పేరు దక్కించుకున్న ఆయన బిజెపి, కాంగ్రెసేతర కూటమి కోసం ప్రకటన చేసిన నాటి నుంచి దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని పార్టీలతో మాట్లాడటం ప్రారంభిం చారు. కేవలం అది అంతా ప్రకటనలకే పరిమితమనుకున్న విపక్షాలు కూడా ఆశ్చర్యపడేలా ఆయన తన తన తదుపరి కార్యాచరణను కూడా ప్రారంభిం చారు. ఇందులోభాగంగా, అఖిల భారత రైతు సంఘాలు, వివిధ రాష్ట్రాల్లో పని చేస్తున్న రైతు సంఘాలు, ప్రముఖ ఆర్థికవేత్తలు, పారిశ్రామికవేత్తలు, రిటైర్డ్ ఆర్థిక కార్యదర్శులు, కార్మికసంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేసుకుం టున్నారు.

మరోవైపు ఇందుకోసం ఆయన హైదరాబాద్‌తో పాటు దేశ రాజధాని ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా, బెంగళూరులలోప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించే యోచ నలో కేసీఆర్ పలు వేదికలతో కేంద్రంపై ఒరకమైన యుద్ధాన్ని ప్రకటిం చేసార ని చెప్పక తప్పదు.. జాతీయ రాజకీయాలపై ఆసక్తి కనబరుస్తూ తను అన్ని విధాలా ఈ దేశానికి సేవ చేయడానికి సిద్ధమే అని ప్రకటించిన సీఎం కేసీఆర్ ఆ దిశగా వడివడిగా తన అడుగులు వేస్తున్నారు. కొద్ది కాలం క్రితం ఢిల్లీ వెళ్లిన ప్పుడే కాకుండా ఇక్కడికి వచ్చాక కూడా పలు పార్టీల నేతలతో సం ప్రదింపులు ప్రారంభించారు. త్వరలో ఇదే విషయంపై వివిధ పార్టీలతో చర్చలు జరిపేం దుకు మరోసారి ఢిల్లీకి వెళ్లాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు తెరాస పార్టీ వర్గాల నుంచి తెలుస్తోంది.

ఈ సారి ఢిల్లీ టూర్లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రాంతీయ పార్టీల నేతలు, ఇతర పార్టీల నేతలు, వామపక్షాల నేతలను కలవనున్నారు. స్వయంగా వెళ్లి ఆయా పార్టీల నేతలతో చర్చించాలని భావిస్తున్నారు. వీలు కుదరకపోతే ఆయా పార్టీల ఎంపీలను తన వద్దకు ఆహ్వానించి చర్చించనున్నారు. బీజేపీ, కాంగ్రెస్లను వ్యతి రేకించే పార్టీలను ఏకతాటిపైకి తెచ్చేలా జాతీయస్థాయిలో ప్రాంతీయ, వామపక్ష పార్టీలను సమన్వయం చేయాలనుకుంటున్నారు.

తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమంపై జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందుతున్న నేపథ్యంలో వాటిని రోల్‌మోడల్‌గా అజెండాలో ప్రస్తావించ నున్నారని తెలుస్తోంది. ఇప్పటికే కోటి ఎకరాలను సాగునీరు, ప్రతీఇంటికి నల్లా నీరు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలం గాణ అమలు చేస్తుంటే ఇలాంటివి జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం చొరవ దీసుకుని అమలు చేసేందుకు ఆస్కారం ఉన్నప్పటికీ ఎందుకు అమలు చేయ లేక పోతున్నారని ప్రశ్నించాలనుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ రెండూ తాము రూపొందించే జాతీయ అజెండాలోని అంశాలను ప్రస్తావించ కుండా ఉండలేని పరిస్థితి కల్పించాలని కేసీఆర్ లక్ష్యంగా నిర్దేశించుకున్నారని, ఇందుకు అనుగుణంగా కార్యాచరణని సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

ఈ క్రమంలో ఆయన తొలుత పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ఫైర్ బ్రాండ్ మమతా బెనర్జీతో భేటీ అయ్యి రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, భాజపాల ధోరణులకు వ్యతిరేకంగా తను ఈ కూటమిని ఎందుకు తీసుకురావాల్సి వచ్చిం దో వివరించారు. ఆ రెండు పార్టీలో జాతీయ వాద దృక్పథం ముసుగులో రాష్ట్రా ల హక్కులను హరించివేస్తున్నాయనేది ఆయన తన వాదనని బలంగా వినిపిం చారు. కేసీఆర్ చేస్తున్న వాదనకు–నిత్యం జాతీయ పార్టీలతో వైరంతోనే వ్యవహ రించే మమత జత కలుస్తున్నారంటూ ప్రచారం చేసిన తెరాసా శ్రేణు లు రాష్ట్రాలకు ఏ విధంగా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తూ వస్తున్నదీ. ఫెడర ల్ వ్యవస్థలో ఎలాంటి మార్పులు రావడం శ్రేయస్కరమో కేసీఆర్, మమతలు చర్చించినట్లు కనిపిస్తోంది. మమత కేసీఆర్ వాదనతో ఎంతమేరకు ఏకీభవిస్తా రు అనే దానిని బట్టి.. జాతీయ స్థాయిలో ఇతర అనేక చిన్న పార్టీలను జట్టులోకి ఒప్పించడం అనేది కూడా సాధ్యమవుతుంది. అయితే కేవలం సోనియా గాంధీ నాయకత్వంలో ఇమడలేక కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చినట్లు చెప్పుకొన్న ఎన్సీపీ అధినేత శరద్ పవర్ సహితం కాంగ్రెస్ పార్టీ లేకుండా దేశంలో ప్రస్తు తం నెలకొన్న పరిస్థితులలో నరేంద్ర మోదీని ఓడించడం సాధ్యం కాదని ఈ మధ్య చెప్పడం గమనార్హం. కేసీఆర్ తృతీయ కూటమి ఆలోచనకు సంఘీ భావం తెలిపిన మమతా బెనర్జీ సహితం కాంగ్రెస్‌తో పొత్తు కోసం తహతహ లాడుతున్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి. మమత కేవలం కేసీఆర్‌కే కాదు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు, తమిళనాడులో కొత్త పార్టీ పెట్టిన కమల్ హాసన్‌కు కూడా ఆమె సంఘీభావం తెలిపారు. బిజెపి కూటమికి గుడ్‌బై చెప్పి బైటకు వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కు ఆమె మద్దతు తెలియ జేయటంతో పాటు ఫ్రంట్ సారథ్యం బాధ్యతలు స్వీకరించాలని సూచించినట్లు కూడా కథనాలు బోలెడు వచ్చాయి. నిజానికి మమతా బెనర్జీ మనస్ఫూర్తిగా పూనుకుంటే.. గనుక ఖచ్చితంగా తృతీయ కూటమికి గణనీ యమైన బలం చేకూరుతుందని పలువురు అంచనా వేస్తున్నారు. ఇవాళ్టికి చంద్రబాబు పోకడ ఏమిటో స్పష్టం కాకపోతున్నప్పటికీ.. పరిణామాలు మరి కొన్ని మలుపులు తిరిగే లోగా.. ఆయ న కూడా ఈ కూటమి లోకి రాక తప్పద నే వాదన కూడా వినిపిస్తోంది.

అదేసమయంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కూడా కేసీఆర్ కదలికలపై ఓ కన్నేసి వుంచాయంటూ జాతీయ మీడియాలో కథనాలు వెల్లువలా వస్తున్నాయి. ముఖ్యంగా కేంద్రంలోని బిజెపి సర్కారు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, కెసిఆ ర్‌ని విపక్షం ఓట్లు చీల్చేందుకు వినియోగించేందుకు వీలుగా ఫ్రంట్‌ను తెరమీ దకు తెచ్చిందంటూ కథనాలూ సామాజిక మీడియాలో కనిపిస్తున్నాయి. అయి తే జాతీయస్థాయిలో విడివిడిగా వామపక్షాలు, వివిధ ప్రాంతీయ పార్టీల ప్రభా వం గణనీయమైనది కాకపోయినా, ఫ్రంట్‌గా ఏర్పడిన సమయంలో విజ యా వకాశాలను కల్పించే శక్తిని తోసివుచ్చలేము. అయితే గత సార్వత్రిక ఎన్ని కల్లో దెబ్బతిని, అస్తిత్వ సంక్షోభంలోకి కూరుకు పోయిన కాంగ్రెస్ బలమైన జాతీ య ప్రత్యామ్నాయంగా నిలుస్తుందన్న ఆశలు లేనే లేవన్నది మాత్రం వాస్తవం. కానీ పలు పెద్ద రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ మాత్రమే బలపడు తుందన్న వాదన పెరిగింది. ఇదే జరిగితే బీజేపీకి వ్యతిరేకంగా బలమైన కూట మిని కాంగ్రెస్ మాత్రమే ఏర్పాటు చేసే వీలుంటుందని రాజకీయవర్గాలు చెపుతున్నాయి.ఇటీవల ఎన్నికలు జరిగిన త్రివుర అనుభవాన్ని పరిగణలోకి తీసుకొంటే కేసీఆర్ చెబుతున్న తృతీయ కూటమి ప్రయత్నం కేవలం మోడీ ప్రభుత్వ వ్యతి రేక ఓట్లను చీల్చడానికి ఉపయోగ పడుతుంది తప్ప ఫ్రంట్‌కు ఎలాంటి ఉప యుక్తం కాదన్నది నిజం. ఇప్పటికే 21 రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బీజేపీకి కేసీఆర్ ఏర్పాటు చేస్తున్న ఫ్రంట్ ఎంతో మేలు చేసినట్లు అవు తుందని ప్రధాని పదవిని తిరిగి నరేంద్ర మోదీ చేపట్టడం కోసం కేసీఆర్ తనదై న సహాయం చేసిన వారు కాగలరన్న వాదనకు మరింత బలం చేకూరే ఆస్కా రం కనిపిస్తోంది. మరి రానున్న రోజుల్లో ఏం జరగనుందో చూడాలి.

చరిత్రలో ఈరోజు


మార్చి 22

జననాలు
1828 : అమరావతి శేషయ్య శాస్త్రి
1868 : నోబెల్ బహుమతి గ్రహీత రాబర్ట్ మిల్లికాన్
1900: యనారాయణ శాస్త్రి, ప్రముఖ తెలుగు రచయిత, కవి
1907: టేకుమళ్ల కామేశ్వరరావు, విమర్శకుడు.
మరణాలు
1832: గేథే, జర్మనీ రచయిత.
2005: జెమినీ గణేశన్, సుప్రసిద్ధ తమిళ నటుడు.
2007: ఉప్పలూరి గోపాలకృష్ణమూర్తి, సుప్రసిద్ధ తత్వవేత్త.
2009: టి.ఎల్. కాంతారావు, తెలుగు సినిమా నటుడు.

టి.ఎల్. కాంతారావు

కాంతారావు నల్గొండ జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామములో జన్మించాడు. తెలుగు సినిమా రంగములో అనేక సాంఘిక, జానపద మరియు పౌరాణిక పాత్రలు ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశాడు. ఈయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 2000లో రఘుపతి వెంకయ్య అవార్డు ప్రదానం చేసి సత్కరించింది.వీరి స్వీయ చరిత్ర అనగనగా ఒక రాకుమారుడు.ఇతను మొత్తం 400 పైగా చిత్రాలలో నటించాడు. రామారావు, నాగేశ్వరరావు లకు సమకాలికులుగా కొన్ని సందర్భాలలో వారితో సమానమైన గుర్తింపు పొందారు. దాసరి నారాయణరావు మాటల్లో తెలుగు చలనచిత్రసీమకు రామారావు, నాగేశ్వరరావులు రెండు కళ్ళైతే , వాటి మధ్య తిలకం వంటివారు కాంతారావు.

ఉప్పులూరి గోపాలకృష్ణమూర్తి



ఉప్పులూరి గోపాలకృష్ణ మూర్తి (జులై 9, 1918 – మార్చి 22, 2007) ఒక సుప్రసిద్ధ తత్వవేత్త. యూజీగా సుప్రసిద్ధుడు. ఆయన జులై 9, 1918న కోస్తా ఆంధ్ర ప్రాంతానికి చెందిన మచిలీపట్నంలో జన్మించాడు. గుడివాడలో పెరిగాడు. ఆయన తల్లి ఇతనికి జన్మనిచ్చిన ఏడురోజులకే కన్నుమూసింది. అప్పుడు ఆయన అమ్మమ్మ అతన్ని పెంచి పెద్దచేసింది. ఆమె ఒక సంపన్న బ్రాహ్మణ కుటుంబానికి చెందిన పేరొందిన న్యాయవాది. దివ్యజ్ఞాన సమాజం కార్యక్రమాల్లో పాలు పం చుకుంటూ ఉండేది. అలా యూజీకి కూడా బాల్యంలోనే ఆ సమా జంతో పరిచయం కలిగింది. ఎక్కువకాలము విదేశాలలో గడిపి తన దైన తత్వాన్ని ప్రజలకు పంచిన వ్యక్తి యు.జి. 2007 మార్చి 22 లో ఆయన మరణించారు. తర్వాతనే తెలుగువారు అటువంటి తత్వవేత్త ఒకరున్నారని తెలుసుకున్నారు.

జోహన్ వుల్ఫ్‌గ్యాంగ్ వోన్ గేథే



జోహన్ వుల్ఫ్‌గ్యాంగ్ వోన్ గేథే (ఆగస్టు 28, 1749–మార్చి 22 1832). ఒక జర్మనీ రచయిత, మరియు జార్జి ఈలియట్ ప్రకారం, జర్మనీకు చెందిన, ఓ గొప్ప లేఖల వురుషుడు, భూమిపై నడచిన నిజ మైన ఆఖరి పాలిమత్. గోథే కవిత్వం, డ్రామా, సాహిత్యం, మత శాస్త్రం, మానవతావాదం, విజ్ఞాన శాస్త్రము మొదలైన రంగాలలో నిష్ణాతుడు. గేథే యొక్క మహారచన (మాగ్నమ్ ఒపస్) ఫాస్ట్ రెండు భాగాల డ్రామా, ప్రపంచ సాహిత్యంలో ఓ కలికితురాయి. గేథే రచనలలో అనేక కవి తలు, బిల్డుంగ్‌స్రోమన్ విల్హెమ్ మీస్టర్స్ అప్రెం టైస్‌షిప్ మరియు ఎపిస్టోలరీ నావెల్ ద సారోస్ ఆఫ్ యంగ్ వెర్దర్ మొదలగునవి ప్రసిద్ధ మైనవి. గేథే 18 మరియు 19వ శతాబ్దవు జర్మన్ సాహిత్యం మరియు వీమర్ క్లాసిసిజం ఉద్యమంలో ఓ ప్రముఖుడు, ఇతడి ఉద్యమం జ్ఞానావేశం, సెంటిమెంటాలిటీ, స్టర్మ్ ఉండ్ డ్రాంగ్ మరియు రొమాం టిసిజం కల్గివున్నది. శాస్త్రీయ గ్రంథము థియరీ ఆఫ్ కలర్స్ ద్వారా ఛార్లెస్ డార్విన్‌ను ఇతని వృక్షశాస్త్ర మార్ఫాలజీ సిద్ధాంతాలలో ప్రభావితం చేయగలిగాడు.

తీవ్ర విషాదం



–డా. డి.వి.జి. శంకరరావు
మాజీ పార్లమెంటు సభ్యుడు
పార్వతీపురం, విజయనగరం జిల్లా

ఇరాక్ లో మోసుల్ పట్టణంలో ఐసిస్ తీవ్రవాదుల బందీలుగా ఉన్న 39 మంది అమాయక భారతీయులు ఊచకోతకు గురికాబడ్డారని తెలియరావడం జాతీయ విషాదం.గుండెల్ని కలచివేసే వార్త.భారత్ నుండి పొట్ట చేత బట్టుకొని ఆ పట్టణం చేరిన అభాగ్యులు 2014 లో ఉగ్రవాదుల పాల బడ్డారని తెలిసినా,క్షేమంగానే ఉంటారన్న ఆశ ఇంతవరకూ ఉంది.



అయితే కరడు గట్టిన ముష్కరులకు ప్రాణం తియ్యడం తప్ప మరోటి చేతగాదని ఈ ఊచకోత ద్వారా మరో సారి నిరూపిత మైంది.అభాగ్యుల కుటుంబాలకు ప్రభుత్వం,పౌరసమాజం అండగా నిలబడాల్సిన సమయమిది.'తమ వారి మరణ వార్తని తెలియబర్చడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసిందని' వారి బంధువులు ఆక్షేపించడంలో తప్పు లేదు.దుర్వార్త తెలిసిన షాక్ లో ఆవేదన చెందడం అర్థం చేసుకోదగ్గది. అయితే ఆ రకమైన విమర్శలు ప్రతిపక్షాలు చెయ్యకూడదు. పూర్తి నిర్ధారణ జరగ కుండా,ఐడెంటిటీ ధృవీకరించుకోకుండా మరణం లాంటి సీరియస్ విషయాన్ని ప్రభుత్వం ఎలా ప్రకటిస్తుంది? లోక్ సభ లో కూడా ప్రతిపక్షాలు మరింత హుందాగా ప్రవర్తించి ఉంటే బాగుండేదనిపించింది.. ఇంత టి పెను విషాదాన్ని మానవత్వవు కోణంలో తప్ప మరే కోణం లోనూ చూడరాదు.

మోసుల్ పట్టణం ఐసిస్ ముష్కరుల కబంధ హస్తాలనుండి విముక్తి అయ్యుండొచ్చు. అయితే ప్రపంచంలో అన్ని ప్రాంతాలూ ఉగ్రవాదం నుండి విముక్తి కావాల్సిన అవసరాన్ని అంతా గుర్తిం చాలి. అంతవరకూ ప్రమాదం పొంచి ఉన్నట్టే.ఏ మూల విష బీజాలున్నా, అన్ని దేశాలకూ అవి ప్రమా దకరమే.ప్రపంచదేశాలు తమతమ స్వార్థాన్ని పక్కన పెట్టి ఉగ్ర వాదంపై ఏకోన్ముఖ పోరు సల్పకుంటే అందరికీ ప్రమాదమే.

'హోదా' కోసం పవన్ దీక్ష?

- హోదా దీక్ష కోసం విజయవాడను ఎంపిక చేసిన జనసేనాని?
- త్వరలో కాంగ్రెస్‌కు రాజీనామా చేయనున్న చిరంజీవి
- జనసేనలో చేరికకు రంగం సిద్ధం చేస్తున్న పవన్ కళ్యాణ్
- పార్టీ గౌరవ అధ్యక్ష స్థానం అందించేందుకు నిర్ణయం
- అజ్ఞాత వాసి నష్టాన్ని పూడ్చేలా మరో సినిమాకు పవన్ సిద్ధం



సత్య ఎంవిఎస్. – హైదరాబాద్

ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో కలిపేసి, రాజ్యసభ సభ్యత్వంతో పాటు మంత్రిపదవినీ కొట్టేసిన మెగాస్టార్ చిరంజీవి త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయబోతున్నారంటూ మీడియాలో వస్తున్న కథనాలపై స్పష్టత రాకున్నా, తమ్ముడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పార్టీలో చేరి కీలక బాధ్యతలు చేపట్టబోతున్నారంటూ ఆ పార్టీ వర్గాల నుంచి కూడా వినిపిస్తోంది. దీంతో రాజకీయాల్లో అన్నదమ్ముళ్లు ఏకమై, ఫాన్స్ ఓట్లన్ని కొల్లగొట్టేందుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోందంటున్నారు సినీజనాలు ఇప్పటికే ఏపీలో చాలా పర్యాయాలు పర్యటించిన జనసేనాని.. అన్నయ్య ప్రజా రాజ్యం పార్టీ పేరు ఎత్తితేనే భావోద్వేగానికి గురయ్యేవాడు. ప్రజారాజ్యం పార్టీ గంగ లో కలిసిపోవటానికి అనేకరకాల కారణాలను కూడా వివరించిన ఆయ న. ఈ మేర కు పార్టీని భ్రష్టుపట్టించిన వాళ్లపై పగదీర్చుకుంటానంటూ కూడా ప్రకటనలు గుప్పిం చాడు. ఈ ప్రకటన అప్పటిలోనే తీవ్ర చర్చనీయాంశమైంది. అందునా ముఖ్యమంత్రి చంద్రబాబు సలహా దారుగా ఉన్న పరకాల ప్రభాకర్‌ని టార్గెట్ చేసినట్లు కనిపిస్తోందన్న వాదన వెనుక చాలా కారణాలున్నట్లు రాజకీయ వర్గాలు చెపుతుంటాయి కూడా.

ప్రస్తుతం పార్లమెంటుకు కూడా హాజరు కాకుండా షూటింగ్ బిజీలతో, పార్లమెం టు సమావేశాలకు కూడా సెలవు పెట్టిన అన్నయ్యను పూర్తి స్థాయి సినిమాలు చేయ మంటూనే.. జనసేనలో కీలక బాధ్యతలను పవన్ చిరంజీవికి అప్పగించే పనుల్లో వున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. అంతేగాకుండా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అన్న య్య, తమ్ముడు ఇద్దరూ ఉత్తరాంధ్రా నుంచి ఒకరు రాయలసీమ నుంచి మరొకరు పోటీ చేస్తారని టాలీవుడ్‌లో చర్చ సాగుతోంది.

గతాన్ని ఓ సారి పరశీలిస్తే పీఆర్పీని స్థాపించిన మెగాస్టార్ చిరంజీవి.. అధికారాన్ని సొంతం చేసుకోవడంలో విఫలమై.. ఆపై పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. అటు పిమ్మట కాంగ్రెస్‌లో కేంద్ర మంత్రి పదవిని, ఎంపీగానూ కొనసాగారు. కానీ ప్రస్తుతం రాజకీయాలకు చిరంజీవి దూరంగా వుంటున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకలా పాల్లో చిరంజీవి పాల్గొనేందుకు ఆసక్తి చూపట్లేదు. అయితే ఇటీవల కొంత కాలంగా ఆయన సినిమాలపై పూర్తిగా దృష్టి పెట్టేశారు.మరోవైపు చిరంజీవికే పిసిసి పదవీ బాధ్య తలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీని గట్టెక్కించేందుకు ఆస్కారం లభిస్తుందని అధిష్టానం భావి స్తున్నా, ప్రస్తుత తరుణంలో ఆ పార్టీ తరవున ఎంత కష్టపడినా ప్రయోజనం వుండదని భావి స్తున్న చిరంజీవి బాధ్యతలు స్వీకరించేందుకు నిరాకరించినట్లు అప్పట్లో కథ నా లు వినిపించాయి. తాజాగా రాజకీయంగా మరింత బిజీ కావటం కోసం సిని మాలను వదులుకుంటున్నట్లు ప్రకటించిన జనసేనాని అజ్ఞాతవాసి సినిమా నష్టాలను పూడ్చేం దుకు మరో సినిమా చేసేందుకు సిద్ధమేనని పవన్ చేసిన ప్రక టన అభిమానుల్లో కొత్త ఉత్సాహం రేపింది. ఈ క్రమంలోనే పార్టీకి సంబంధించిన వ్యవహారాలను నడిపే విష యంపై చిరంజీవితో చర్చలు జరిపినట్లు పవన అభిమానులు సామాజిక మీడియాలో చేస్తున్న వ్యాఖ్యలు పరిస్థితిని తెలియ జేస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీకి చిరంజీ వి త్వరలో రాజీనామా చేసి జనసేనలో చేరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జనసేనలో చిరంజీవి చేరిన పక్షంలో పార్టీ అధ్యక్షులుగా లేదా గౌరవ అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని తెలుస్తోంది. త్వరలోనే ఈవిషయంపై ఓ స్పష్టమైన ప్రకటన జనసేనాని నేరుగా విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఇక జనసేన నాలుగోవార్షిక సభలో ప్రత్యేక హోదాపై కదనరంగంలోకి దిగబోతు న్నానని పవన్ ప్రకటించిన క్రమంలో నిరాహార దీక్ష చేసేందుకు కూడా వెనుకం జవే యనని ప్రకటించుకున్నారు. ప్రస్తుతం ఏపికి హోదా విషయంలో పార్లమెంట్ సమా వేశాలు పదే పదే వాయిదాలు పడుతూ వస్తున్న విషయాన్ని పరిగణలోనికి తీసుకుని తన వెను బిజెపి ఉందంటూ వస్తున్న కథనాలను ఖండిస్తునే, ఇటు అధికారం తెలుగు దేశం పార్టీకి, అటు విపక్ష వైసిపికి ధీటైన జవాబు చెపుతునే ఉన్నా, హోదాను ఇవ్వాల్సి న కేంద్రంని కానీ, ప్రధాని మోడీని కానీ పల్లెత్తు మాట్లాడకపోవటం వెనుక అంతరార్థం అంతుచిక్కడంలేదు. ప్రత్యేక హోదా కోసం ఆంధ్రప్రదేశ్ అట్టుడుగుతుంటే ఆ విషయంపైనే జనసేన ఎప్పుడే ప్రకటన చేస్తారో అని సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తు న్న క్రమంలో హోదాపై దీక్షకు దిగాలని నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. ఈ మేరకు ఇటీవల విజయవాడలో జనసైన్యంతో మంతనాలు జరిపిన ఆయనను దీక్షకి దిగితే బాగుంటుందనే ఉద్దేశం సర్వత్రా వ్యక్తమయినట్లు సమాచారం. ఈ క్రమంలోనే బెజవాడలోని పీడబ్ల్యూడీ గ్రౌండ్‌లో తొలుత రెండు రోజుల పాటు 24 గంటల దీక్షలు చేపట్టడానికి నిర్ణయం తీసుకున్నారని, కేంద్రం నుంచి సానుకూల ప్రకటన రాని పక్షంలో తనే ఆమరణ దీక్షలో కూర్చోవాలని పవన్ ఆలోచిస్తున్నారన్నది ఆ పార్టీ వర్గా ల నుంచి అందుతున్న సమాచారం. దీక్ష చేస్తే ఎలా ఉంటుంది, పార్టీకి లాభమా? నష్ట మా? అని పార్టీలో ఇటీవల చేరిన సీనియర్ రాజకీయ నాయకులతో పాటు పలువు రు జర్నలిస్టులతో కూడా చర్చిస్తున్నారని సమాచారం. అందరూ ఓకే అం టే పవన దీక్షపై తగిన నిర్ణయాన్ని తీసుకుని అధికారి కంగా జనసేన పార్టీ ప్రకటించే అవకాశం ఉంది. రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత పవన్ కల్యాణ్ చేపట్టే మొదటి దీక్ష ఇదే అవుతుంది. మరి దీనిపై పవన్ ఎప్పుడు ప్రకటన చేస్తారో వేచి చూడాలి.



బ్యాంకులకు రూ.800కోట్లకు పైగా రుణాలు ఎగ్గొట్టిన కనిష్క్

చెన్నై: భారీగా రుణాలు తీసుకొని ఎగవేసిన గీతాంజలి గొలుసుకట్టు ఆభరణాల సంస్థ కేసు ఓ కొలిక్కి రాకముందే.. ఇప్పుడు మరో ఆభరణాల సంస్థ బండారం వెలుగులోకి వచ్చింది. కనిష్క్ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) సహా మరో 14 బ్యాంకులకు దాదావు రూ.824.15కోట్ల మేర కుచ్చుటోపీ పెట్టింది. దీనిపై సీబీఐకి ఎస్‌బీఐ ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. చెన్నైలోని కనిష్క్ గోల్డ్ దుకాణం డైరెక్టర్స్ భూపేష్‌కుమార్, ఆయన భార్య నీతా జైన్‌పై సీబీఐకి ఎస్‌బీఐ ఫిర్యాదు చేసింది. ఎస్‌బీఐతో పాటు 14 కన్సార్టియం బ్యాంకుల వద్ద నుంచి కనిష్క్ జ్యూయలరీ దాదావు రూ.800కోట్లకు పైగా రుణాలు తీసుకొని ఎగ్గొట్టింది. రాత్రికి రాత వాళ్లు దుకాణాలన్నింటినీ మూసివేసి, రికార్డులను కూడా మాయం చేసినట్లు ఎస్‌బీఐ సీబీఐకిచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. రుణం మొత్తానికి వడ్డీ కూడా కలువుకొని మొత్తం రూ.1000కోట్ల మేర బ్యాంకులు నష్టపోయినట్లు తెలుస్తోంది. గతేడాది నవంబరులో ఎస్‌బీఐ కనిష్క్ జ్యూయలరీ యజమానిని రుణ ఎగవేతదారుడిగా ప్రకటించింది. రుణాలు వసూలు చేసేందుకు బ్యాంకులు ప్రయత్నిస్తుండగా అసలు వాళ్ల ఆచూకీ తెలియడం లేదు. భూపేష్, నీతా జైన్‌లు మారిషస్ పారిపోయి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది.

బిజినెస్

20-3-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		& నిఫ్టీ	
ఆరంభం	33,818.22	ఆరంభం	10,181.95
గరిష్ఠం	34,067.24	గరిష్ఠం	10,223.90
కనిష్ఠం	33,731.63	కనిష్ఠం	10,133.80
ముగింపు	**33,136.18**	ముగింపు	**10,155.25**
మార్పు (పా)	139.42	మార్పు (పా)	30.90
మార్పు (శా)	0.27	మార్పు (శా)	0.31

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,620.28	+36.31	+0.34
S&P BSE SENSEX Next 50	32,906.63	+117.65	+0.36
S&P BSE 100	10,531.84	+36.26	+0.35
S&P BSE Bharat 22 Index	3,467.30	+11.79	+0.34

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
IBVENTUREPP	72.00	+12.00	+20.00
BALRAMCHIN	93.60	+7.65	+8.90
RCOM	25.20	+2.05	+8.86
RADICO	343.30	+22.60	+7.05
BEML	1101.00	+52.60	+5.02

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
HCC	28.90	-1.65	-5.40
WELCORP	140.20	-7.65	-5.17
PCJEWELLER	344.85	-16.50	-4.57
IIFL	693.75	-30.65	-4.23
UBL	965.85	-36.55	-3.65

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
HDFC	1818.85	63.24	347168
GHCL	286.95	62.90	2199459
ICICIBANK	289.60	62.62	2153080
FORCEMOT	2925.70	52.16	176254
IDEA	79.10	44.75	5661980

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	65.0375	యూరో	79.7750
యన్	61.5000	పౌండ్	90.5582

ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేస్తున్న ఫేస్‌బుక్

ఐటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరిక

● ఎన్నికల కోసం ఫేస్‌బుక్ సాయాన్ని కాంగ్రెస్ కోరిందన్న కేంద్ర మంత్రి రవిశంకర్ వార్నింగ్ ● ఫేస్‌బుక్ సీఈఓ జుకర్‌బర్గ్‌కు హెచ్చరికలు ● అనుచిత రీతిలో భారత ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేస్తే ఊరుకునేది లేదు ● భారతీయుల వ్యక్తిగత సమాచారం చోరీ చేసినట్లు తెలిస్తే సమన్లు పంపుతామని ఫేస్‌బుక్ సీఈఓకి వార్నింగ్ ● పత్తాలేని ఫేస్ బుక్ అధినేత ● యూజర్ల సమాచారం చోరీపై స్పందన కరవు ● ఇంత వరకు అధికారికంగా స్పందించని జుకెర్ బెర్గ్ ● కంపెనీ సీవోవో శాండ్ బర్గ్ సైతం మౌనం ● వివరణ కోరిన యూరోపియన్ యూనియన్



న్యూఢిల్లీ: అనుచితమైన రీతిలో భారతదేశ ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేయాలని చూస్తే సహించేది లేదని ఫేస్‌బుక్ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ సహా సామాజిక మాధ్యమాల వేదికలను కేంద్ర ఐటీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఈ రోజు ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హెచ్చరించారు. అవసరమనుకుంటే కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో పత్రికా స్వేచ్ఛకు, భావ ప్రకటనా స్వేచ్ఛకు తమ ప్రభుత్వం ఎప్పుడూ మద్దతుగా ఉంటుందని ఆయన తెలిపారు. దాదావు 20 కోట్ల మంది భారతీయులు ఫేస్‌బుక్‌ను ఉపయోగిస్తున్నారని ఆయన చెప్పారు. అమెరికా తర్వాత ఫేస్‌బుక్‌కు అతిపెద్ద మార్కెట్‌గా భారత్ ఉందని మంత్రి చెప్పారు.

డేటా చోరీకి సంబంధించి ఏవైనా ఉల్లంఘనలు జరిగినట్లు తమ దృష్టికి వస్తే ఐటీ చట్టం కింద తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన ఫేస్‌బుక్ సహా సోషల్ మీడియాని సూటిగా హెచ్చరించారు. మిస్టర్ మార్క్ జుకర్‌బర్గ్.. భారత ఐటీ శాఖ మంత్రిగా నేను చెబుతున్న మాటను మీరు గుర్తించుకోవడం మంచిది. భారత్‌లో ఫేస్‌బుక్ ప్రొఫైల్‌ని మేం స్వాగతిస్తాం. కానీ, భారతీయులకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని చోరీ చేస్తే మాత్రం సహించేది లేదు. ఐటీ చట్టం కింద మాకు కఠిన చర్యలు తీసుకునే వీలుంది. ఆ చట్టం కింద భారత్‌కు రప్పించడానికి మీకు సమన్లు జారీ చేయడం సహా పలు చర్యల్ని తీసుకుంటాం అని ప్రసాద్ తీవ్ర హెచ్చరిక చేశారు. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ కోసం పనిచేసిన కేంబ్రిడ్జ్ అనలిటికా సంస్థకు దాదావు 5 కోట్ల మంది ఫేస్బుక్ ఖాతాల సమాచారం చిక్కిందన్న వార్తల నేపథ్యంలో మంత్రి ఈ మేరకు ఫేస్‌బుక్ సీఈఓను హెచ్చరించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

కాగా, ఫేస్ బుక్ యూజర్లు ఐదు కోట్ల మంది సమాచారం చోరీకి గురైన విషయం ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనకు దారితీస్తుంటే, మరోవైపు ఆ సంస్థ అధినేత, సీఈవో మార్క్ జుకెర్ బెర్గ్ మాత్రం ఇప్పటికీ స్పందించకుండా మౌనం దాలుస్తుండడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కనీసం ఫేస్ బుక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, కంపెనీ ప్రజా సంబంధాల వ్యూహకర్త షెరిల్ శాండ్ బర్గ్ కూడా ఇంత వరకు స్పందించకపోవడంతో వీళ్లెక్కడికి పోయారు? అన్న సందేహాలు చాలా మందిలో మొదులుతున్నాయి. సాధారణంగా ఫేస్‌బుక్‌కు సంబంధించి విమర్శలు వచ్చినా, వివాదాలు ఏర్పడినా జుకెర్ బెర్గ్ కానీ, షెరిల్ శాండ్ బర్గ్ కానీ ఎవరో ఒకరు బ్లాగ్ ద్వారా స్పందిస్తుంటారు. కానీ, డేటా చోరీపై వీరింత వరకు మీడియా ముందుకు రాలేదు. ఈ శుక్రవారం కంపెనీ ఉద్యోగులను ఉద్దేశించి జుకెర్ బెర్గ్ మాట్లాడాల్సి ఉంది. కేంబ్రిడ్జ్ అనలైటిక అనే ఆన్ లైన్ ప్రకటనల కన్సల్టింగ్ కంపెనీ, ఫేస్ బుక్ యూజర్ల సమాచారాన్ని అనధికారికంగా సేకరించినట్టు ఆరోపణలు రాగా, దీన్ని ఫేస్ బుక్ కూడా ధ్రువీకరించిన విషయం తెలిసిందే. దీనిపై వివరణ ఇవ్వాలని యూరోపియన్ యూనియన్, బ్రిటిష్ చట్ట సభ సభ్యులు ఇప్పటికే డిమాండ్ చేయడం గమనార్హం.

ఫేస్‌బుక్ ఖాతాలను డిలీట్ చేయండి

● వాట్సాప్ సహ వ్యవస్థాపకుడి సంచలన పిలుపు ● ట్వీట్‌తో సంచలనం ● యూజర్ల డేటాను అనధికారికంగా వినియోగించుకున్న కేంబ్రిడ్జ్ అనలిటికా ● డొనాల్డ్ ట్రంప్ ప్రచార బాధ్యతలు నిర్వహించినది ఈ సంస్థే ● డేటా లీక్ వార్తలతో నష్టపోయిన ఫేస్‌బుక్



న్యూఢిల్లీ: వాట్సాప్ సహ వ్యవస్థాపకుడు బ్రియన్ ఆక్టన్ సంచలన ట్వీట్ చేశారు. తమ ఫేస్‌బుక్ ఖాతాలను ప్రతి ఒక్కరు డిలీట్ చేయాలని పిలువునిచ్చారు. పొలిటికల్ డేటా అనాలసిస్ కంపెనీ కేంబ్రిడ్జ్ అనలిటికా యూజర్ల అనుమతి లేకుండా ఏకంగా 5 కోట్ల మంది ఖాతాదారుల డేటాను ఉపయోగించుకున్నట్టు వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆక్టన్ ఈ పిలువునివ్వడం గమనార్హం. వాట్సాప్‌ను 2014లో ఫేస్‌బుక్ 19 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకుంది. వాట్సాప్‌ను అమ్మేసినప్పటికీ ఆక్టన్ మాత్రం ఈ ఏడాది జనవరి వరకు కొనసాగారు. అయితే మరో కంపెనీని స్థాపించాలనే ఉద్దేశంతో ఈ ఏడాది మొదట్లో వాట్సాప్ నుంచి బయటకు వచ్చారు. ఫేస్‌బుక్ యూజర్ల డేటాను కేంబ్రిడ్జ్ అనలిటికా అనధికారికంగా ఉపయోగించుకుందన్న వార్తలతో ఫేస్‌బుక్ షేర్లు సోమవారం ఒక్కసారిగా ఏడుశాతం పడిపోయాయి. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో డొనాల్డ్ ట్రంప్‌కు ప్రచార బాధ్యతలు నిర్వహించిన బ్రిటిష్ సంస్థ కేంబ్రిడ్జ్ అనలిటికా 5 కోట్ల మంది ఫేస్‌బుక్ యూజర్ల లైకులను అనధికారికంగా ఉపయోగించుకుంది. ఎన్నికలను ప్రభావితం చేసే ఉద్దేశంతోనే ఈ పనిచేసినట్టు వార్తలు రావడంతో సోమవారం ఫేస్‌బుక్ దారుణంగా నష్టపోయింది. ఈ ఘటనపై స్పందించిన ఫేస్‌బుక్ కేంబ్రిడ్జ్ అనలిటికాపై సమగ్ర ఆడిట్ నిర్వహించనున్నట్టు పేర్కొంది. యూజర్ డేటాను దొంగిలించేందుకు అవసరమైన యాప్ రూపొందించిన కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ సైకాలజిస్ట్ అలెక్సాండర్ కోగన్ ఈ విషయంలో తమకు సహకరిస్తామని చెప్పారని ఫేస్‌బుక్ తెలిపింది. అలెక్సాండర్ కోగన్‌తో కలిసి పనిచేసిన కెనడాకు చెందిన డేటా నిపుణుడు క్రిస్టఫర్ వైలీనే ఫేస్‌బుక్ డేటా లీక్‌ను మీడియా ఎదుట బయటపెట్టడం గమనార్హం.

నాగర్‌నార్‌లో కోక్ ఓవెన్ బ్యాటరీ యూనిట్




న్యూఢిల్లీ: ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించుకునే దిశగా స్టీల్ ప్లాంట్ ముందడుగు వేస్తోంది. దీనిలో భాగమైన నాగర్‌నార్ స్టీల్ ప్లాంట్ లక్ష్యం దిశగా చేరుకుంటోందని ఎన్ఎండీసీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్రకే నందా తెలిపారు. కాగా నాగర్‌నార్‌లో స్టీల్‌ప్లాంట్‌లో కోక్ ఓవెన్ బ్యాటరీ యూనిట్‌ను నెలకొల్పనున్నారు. దీనిద్వారా ఏడాదికి 8.4 లక్షల టన్నుల బిఎఫ్ గ్రేడ్ కోక్‌ను తయారు చేస్తారు. ఈ సిఒబి ఎత్తు ఏడు మీటర్లు కాగా అందులో 67 ఓవెన్స ఉంటాయి. ఇది టాప్ ఛార్జ్ టైప్ బ్యాటరీ. బై ప్రొడక్ట్‌లను రికవరీ చేస్తుంది. ఇందులో నుంచి వెలువడే వృథా ఉష్ణ వాయువులతో 14 మెగావాట్ల విద్యుతను ఉత్పత్తి చేస్తారు.కాగా ఎన్ఎండీసీ రూ. 15525 కోట్ల విలువైన 3ఎంటీపీఎ కెపాసిటీ స్టీల్‌ప్లాంట్‌ను బస్తర్‌లో నెలకొల్పుతోంది. దీని నిర్మాణం 2018 సెప్టెంబరునాటికి పూర్తికానుందని ఎన్ఎండీసీ తెలిపింది.

హైదరాబాద్‌లో ఆప్టం ప్రొడక్ట్ క్యాంప్

హైదరాబాద్: యునైటెడ్ హెల్త్ గ్రూప్‌కు చెందిన హెల్త్ సర్వీసెస్ బిజినెస్ ఆప్టం హైదరాబాద్‌లో ప్రొడక్ట్‌క్యాప్ నిర్వహించింది. ప్రొడక్ట్‌మేనేజిమెంట్ దిశగా ఇండియన్ మైండ్ సెట్ మారడంపై అవగాహన కల్పిస్తూ ఈ సదస్సు నిర్వహించినట్లు ఆప్టం తెలిపింది. ఈ సందర్భంగా ఆప్టం గ్లోబల్ సొల్యూషన్ ప్రొడక్ట్ మేనేజిమెంట్ అండ ఇంటర్నేషనల్ ప్రొడక్ట్స్ హెడ్ యోగేషన్ రావు మాట్లాడుతూ ప్రొడక్ట్ మేనేజర్లు వినియోగదారుల అవసరాలను తెలుసుకోవాలని, ఎప్పటికప్పుడు డాటాను అనలైజ్ చేయాలని అన్నాడరు. గుడ్ ప్రొడక్ట్ మేనేజిమెంట్ స్కిల్స్‌ను పెంపొందించుకోవడం ద్వారా వినియోగదారుల అభిమానాన్ని చూరగొనడంతోపాటు, సంస్థ అభివృద్ధికి పాటుపడినవారవుతారన్నారు.

నివాసానికి హైదరాబాద్ అత్యుత్తమం

● తాజా సర్వేలో వెల్లడి ● ఆహ్లాదకర వాతావరణం, తక్కువ నేరాలు ● తరువాత పుణెకు ఆ ఘనత ● చక్కని నివాస వసతులు ● అంతర్జాతీయంగా ఈ రెండింటికీ 142వ స్థానం ● చివరి స్థానంలో ఢిల్లీ ● మెర్సెర్ క్వాలిటీ సర్వే



హైదరాబాద్: హైదరాబాద్ మరోసారి మెరుగైన నగరమనే కీర్తిని సొంతం చేసుకుంది. తక్కువ నేరాలు, ఆహ్లాదకర వాతావరణం వెరసి సిటీ ఆఫ్ పెర్ల్స గా గుర్తింవు పొందింది. దేశంలోనే అత్యుత్తమ నివాస నగరంగా మెర్సెర్ క్వాలిటీ ఆఫ్ లివింగ్ సర్వే 2018లో మరోసారి చోటు దక్కించుకుంది. హైదరాబాద్ నంబర్ 1 నగరంగా నిలవడం వరుసగా ఇది నాలుగో ఏడాది.

హైదరాబాద్ అంతర్జాతీయంగా మెరుగైన నగరాల్లో వుణెతో సమానంగా నిలిచింది. ఈ రెండూ అంతర్జాతీయంగా 142వ స్థానంలో ఉన్నాయి. దేశంలో మిగిలిన నగరాలు బెంగళూరు, చెన్నై, ముంబై, కోల్ కతా, న్యూఢిల్లీతో పోలిస్తే హైదరాబాద్ ఎంతో ముందుంది. దేశీయంగా చూస్తే న్యూఢిల్లీ నివాసానికి అనుకూలత విషయంలో ఎప్పటి మాదిరిగానే చివరి స్థానం దక్కించుకుంది. ట్రాఫిక్, వాయు కాలుష్యమే ఢిల్లీ దుర్గతికి కారణం. నాణ్యమైన జీవనం విషయంలో బెంగళూరు, ముంబై, కోల్ కతా, చెన్నై తక్కువ ర్యాంకుల్లోనే ఉండడం గమనార్హం. టెక్నాలజీ కేంద్రాలైన హైదరాబాద్, వుణె నగరాలు మాత్రం నివాసయోగ్యత విషయంలో మెరుగ్గా ఉన్నట్టు ఈ సర్వే నివేదిక తెలిపింది.

హైదరాబాద్‌లో నేరాలు తక్కువ, చక్కని వాతావరణం సానుకూలతలు కాగా, వుణెలో నివాస వసతులు, వినియోగ వస్తువుల లభ్యత సానుకుల అంశాలు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 450 పట్టణాలతో కూడిన జాబితాలో వియన్నా నివాస స్వర్గధామంగా మొదటి స్థానం సొంతం చేసుకుంది. జ్యూరిచ్, ఆక్లాండ్, మ్యునిచ్, వాంకోవర్ తర్వాత ఉన్నాయి. పట్టణ పారిశుద్ధ్యం విషయంలో బెంగళూరు 194, చెన్నై 199, కోల్ కతా 227, న్యూఢిల్లీ 228 స్థానాల్లో నిలిచాయి.

ముంజల్ యూనివర్శిటీ నూతన కోర్సులు



న్యూఢిల్లీ: ప్రముఖ హీరో గ్రూప్‌నకు చెందిన బీఎంఎల్ ముంజల్ యూనివర్శిటీ(బీఎంయూ) తాజాగా రెండు నూతన కోర్సులను ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. వీటిలో ఎంబీఏ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్టిమెంట్ బ్యాంకింగ్, బీబీఏ ఇన్ ఫ్యామిలీ బిజినెస్, అండ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఉన్నాయని పేర్కొంది. ఫైనాన్స్ అండ్ బ్యాంకింగ్‌లో కెరియర్ ఎంచుకునేవారికి ఎంబీఏ పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సు ఉపకరిస్తుందని వర్శిటీ తెలిపింది. హర్యానాలోని గుర్‌గావ్‌లో బీఎంఎల్ ముంజల్ యూనివర్శిటీ ఉంది. భవిష్యత్‌లో మంచి ఉపాధి దొరికేందుకు ఉపకరించే కోర్సులను ముంజల్ యూనివర్శిటీ అందిస్తుంది.

రూ. 1000 కోట్ల అమీర్ ఖాన్ 'మహాభారత్'కు సహనిర్మాతగా ముఖేష్ అంబానీ

న్యూఢిల్లీ: బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించబోతున్న 'మహాభారత్' సినిమా సిరీస్ కు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. రూ. 1000 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కనున్న ఈ సిరీస్ కు దేశంలోనే అత్యంత సంపన్నుడు, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ సహ నిర్మాతగా వ్యవహరించబోతున్నారట. అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా ఈ విషయం తెలిసినట్టు మిడ్-డే పత్రిక తెలిపింది.

ఇప్పటికే ఈరోస్, ఏక్తా కపూర్ కు చెందిన బాలాజీ టెలీ ఫిలింస్ లలో ముఖేష్ పెట్టుబడులు పెట్టారు. అయితే కొత్త సంస్థను స్థాపించడం ద్వారా 'మహాభారత్'కు ముఖేష్ పెట్టుబడులు పెడతారా? లేక ఇప్పటికే ఆయనకు ఉన్న మీడియా సంబంధిత సంస్థలు జియో, వయాకామ్ 18 ల ద్వారా పెట్టుబడులు పెడతారా? అనే విషయంలో క్లారిటీ లేదు. మూడు నుంచి ఐదు భాగాలుగా ఈ సినిమా నిర్మితమవుతుందని తెలుస్తోంది. ఎక్కువ మంది దర్శకులు ఈ సినిమాకు పని చేసే అవకాశం ఉందని సమాచారం. ప్రపంచ ప్రేక్షకుల కోసం అంతర్జాతీయ రచయితలను రప్పిస్తున్నట్టు తెలుస్తోంది.

రూ. 200 కోట్లు డిపాజిట్ చేయండి జేపీ అసోసియేట్స్‌కు సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ జేపీ ఇన్‌ఫ్రాటెక్ మాతృసంస్థ అయిన జేపీ అసోసియేట్స్ రూ.200కోట్లు డిపాజిట్ చేయాల్సిందిగా సర్వోన్నత న్యాయస్థానం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. గృహనిర్మాణ ప్రాజెక్టులో ఫ్లాట్ల కొనుగోలుకు డబ్బులు చెల్లించిన వారికి ఇళ్లు కట్టించనందున వారికి తిరిగి చెల్లించాల్సిందిగా న్యాయస్థానం ఆదేశించింది. రెండు దఫాలుగా ఈ రూ.200కోట్లు చెల్లించాల్సిందిగా సూచించింది. ఏప్రిల్ 15, మే 10 తేదీల్లో కోర్టు రిజిస్ట్రీకి ఈ డిపాజిట్లు చేయాల్సిందిగా పేర్కొంది. ఈ కేసు విషయంలో డెవలపర్లు లేవనెత్తిన డిమాండ్లను న్యాయస్థానం తోసివుచ్చింది. అలాగే ఇప్పటి వరకు ఎంతమంది ఇళ్ల కొనుగోలుదారులు నిధులు వాపసు కోరుతున్నారనే దానికి సంబంధించిన పూర్తి జాబితాను న్యాయస్థానానికి అందజేయాల్సిందిగా సుప్రీంకోర్టు జేపీ ఇన్‌ఫ్రాకు సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 16కు వాయిదా వేసింది. జేపీ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు కింద ఇళ్లను కట్టిస్తామని చెప్పి సరైన సమయానికి వాటిని అప్పగించకపోవడంతో కొనుగోలు దారులు తాము చెల్లించిన డబ్బులను తిరిగి ఇవ్వాలని కోరుతూ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం జేఏఎల్(జై ప్రకాశ్ అసోసియేట్ లిమిటెడ్)ను రూ.2000కోట్లు జమ చేయాలని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. అనంతరం విడతలుగా ఈ మొత్తాన్ని జమ చేసేందుకు అంగీకరించింది. మరోవైపు మొత్తం కొనుగోలుదార్లలో 8శాతం మంది మాత్రమే నిధులు వాపసు కోరుతున్నారని జేపీ తరవు న్యాయవాది వాదిస్తున్నారు.

నూతన ప్రచారాన్ని ప్రారంభించిన అమెజాన్ ఫ్యాషన్

బెంగళూరు: ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ తాజాఆ తన ఫ్యాషన్ విభాగంలో అమెజాన్ ఫ్యాషన్‌తో ఫ్రెష్ ఇట్ అప్ అనే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీనిలో భాగంగా రాబోయే సీజన్‌కు అనుగుణంగా 75 నూతన బ్రాండ్‌లను అందుబాటులో ఉంచింది. ఈ కార్యక్రమానికి బాలీవుడ్ నటి యామీ గౌతమ్, సఖిబ్ సలీమ్ ప్రచారకర్తలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా మాస్ బ్రాండ్ మార్కెటింగ్ డైరెక్టర్ అరుణ్ దేశాయ్ మాట్లాడుతూ అమెజాన్ ఫ్యాషన్ అనేది ప్రస్తుత యువత మెచ్చే కలెక్షన్లను అందుబాటులో ఉంచింది. వివిధ బ్రాండ్లను ఒకే వేదికపై పొందుపరచినట్లు తెలిపారు.

బిట్ కాయిన్ల రూపంలో రూ. 41 లక్షల మోసం

న్యూఢిల్లీ: డిజిటల్ రూపంలో ఉండే క్రిప్టోకరెన్సీ బిట్ కాయిన్, ఈథర్, రిపిల్ తరహా వాటిలో ఇన్వెస్ట్ చేసే వారికి కనువిప్పు కలిగించే ఘటన ఒకటి తాజాగా ఢిల్లీలో వెలుగు చూసింది. క్రిప్టోకరెన్సీలు అన్నీ చట్టవిరుద్ధమైనవనే విషయం తెలిసిందే. ఇవి డిజిటల్ రూపంలో ఉంటాయి. కొనుగోలు తర్వాత వాటిని వ్యాలెట్ లో జమ చేస్తారు. ఢిల్లీకి చెందిన ఓ మహిళ (50) బిట్ కాయిన్ రాబడులకు ఆకర్షితమై రూ.41 లక్షల మేర మోసపోయింది. బిట్ కాయిన్లను తన వ్యాలెట్ లో ఉంచుకోగా, వాటిని హ్యాకర్లు కొట్టేశారు. మయూర్ విహార్ ప్రాంతంలో నివసించే సదరు మహిళ దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తొలుత ఆమె వ్యాలెట్ నుంచి 6.5 లక్షల విలువైన బిట్ కాయిన్లను కొట్టేశారు. తర్వాత వాటిని తిరిగి పొందేందుకు సాయం చేస్తామంటూ ఓ వ్యక్తి సంప్రదించి రూ.35 లక్షలు వసూలు చేసి మోసం చేసినట్టు సైబర్ సెల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితురాలు తెలిపారు.

మణిపాల్‌తో స్టార్ యూనియన్ దైచీ భాగస్వామ్యం

బెంగళూరు: ప్రముఖ స్టార్ యూనియన్ దైచీ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తాజాగా మణిపాల్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీంతో మణిపాల్ గ్లోబల్.. స్టార్ యూనియన్ సిబ్బందికి ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించనుంది. ఈ శిక్షణ కార్యక్రమం బెంగళూరులోని మణిపాల్ గ్లోబల్ అకాడమీ క్యాంపస్‌లో జరగనుంది. ఏడాదిపాటు రెసిడెన్షియల్ విధానంలో ఈ కోర్సు జరగనుంది. తరువాత ఆరు నెలల పాటు జాబ్ ట్రైనింగ్ ఉంటుందని తెలిపింది. ఈ సందర్భంగా ఎస్‌యుడీ లైఫ్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ గిరీష్ కులకర్ని మాట్లాడుతూ మణిపాల్ భాగస్వామ్యంతో నిర్వహించే ఎస్‌యుడి లైఫ్ ఏసీఈ ప్రోగ్రాం ద్వారా వినియోగదారులకు మరింత చేరువకానున్నామని తెలిపారు.


ప్రిఫర్డ్ హొటల్స్ ఆసియా పసిఫిక్ సిరీస్ ప్రారంభం



న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా 650కి పైగా విశిష్ట మెంబర్ హోటల్స్, రిసార్ట్స్, రెసిడెన్సీలతో ప్రపంచ అతిపెద్ద స్వతంత్ర హోటల్ బ్రాండ్ అయిన ప్రిఫర్డ్ హోటల్స్ రిసార్ట్స్ తన 50 వ వార్షికోత్సవ ఆసియా పసిఫిక్ సిరీస్‌ను న్యూఢిల్లీలోని ది లీలా ప్యాలెస్‌లో నిర్వహించింది. సంస్థ సీఈఓ లిండ్సె -బెర్‌రొత్, ఎగ్జిక్యూటీవ్ వైస్‌ప్రెసిడెంట్ సౌరభ్ రాయ్ ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చారు. ఈ సందర్భంగా బెర్‌రొత్ మాట్లాడుతూ ప్రిఫర్డ్ బ్రాండ్ 50 ఏళ్ళ స్ఫూర్తిదాయక ప్రయాణ వారసత్వాన్ని మనం వేడుక చేసుకుంటున్న సందర్భంగా స్వేచ్ఛా స్ఫూర్తిని అందించేందుకు పర్యాటకులకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కట్టుబడిఉన్నామన్నారు. ఒక కంపెనీగా మనం ఆయా అడ్డంకులను అధిగమించిన తీరు ఎంతో ఉద్వేగభరితం, ఉత్తేజపూరితం. ఈ గొప్ప మైలురాయిని దాటిన సందర్భంగా స్నేహితులతో కలిసి వేడుకచేసుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు.

2 నుంచి హెచ్1బీ దరఖాస్తుల స్వీకరణ

● 2019 ఆర్థిక సంవత్సరం కోటా కింద ప్రాసెసింగ్ ● ఆగిపోయిన ప్రీమియం ప్రాసెసింగ్ ● ప్రకటించిన ఫెడరల్ ఏజెన్సీ



న్యూయార్క్: కోటి ఆశలతో అమెరికాలో అడుగు పెట్టాలని ఎదురు చూస్తున్న వారికి శుభవార్త. ఏప్రిల్ 2 నుంచి హెచ్1బీ వీసా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలుకానుంది. ఈ మేరకు ఫెడరల్ ఏజెన్సీ ప్రకటించింది. భారత ఐటీ నిపుణులకు హెచ్1బీ వీసాయే ఆధారమన్న విషయం తెలిసినదే. 2018 అక్టోబర్ 1 నుంచి ఆరంభమయ్యే 2019 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి హెచ్1బీ వీసా కోటా కింద దరఖాస్తులను స్వీకరించనున్నారు.

అలాగే, 2018 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి హెచ్1బీ వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ప్రక్రియ గరిష్ట పరిమితిని చేరడంతో నిలిపివేస్తున్నట్టు ఫెడరల్ ఏజెన్సీ తెలిపింది. అర్హతలకు అనుగుణంగా దరఖాస్తు దారులు తదుపరి ఆర్థిక సంవత్సరం కోటా కింద ప్రాసెసింగ్ కోసం అభ్యర్థన చేసుకోవచ్చని సూచించింది. హెచ్1బీ అన్నది నాన్ ఇమిగ్రెంట్ వీసా. అమెరికాలోని కంపెనీలు విదేశీ నిపుణులను భర్తీ చేసుకునేందుకు వీలు కల్పించేది.

'బంగీ జంప్' చేస్తుండగా మాజీ మిస్ ఇండియాకు గాయాలు

• ఇండోనేసియాలో దుకాణం ప్రారంభోత్సవానికి వెళ్లిన నటి • సాహసాలపై మక్కువతో బంగీ జంప్ చేసిన వైనం

జకార్తా : ఫెమీనా మిస్ ఇండియా వరల్డ్-2006 విజేత, బాలీవుడ్ నటి, వ్యాఖ్యాత నటాషా సూరీ ప్రమాదానికి గురయింది. బంగీ జంప్ సాహసం చేస్తుండగా ఆమె ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. ఇండోనేసియాలో ఓ దుకాణాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె ఈ సాహసాన్ని చేసిందని సమాచారం. నటాషాకు మామూలుగానే ప్రయాణాలన్నా, సాహసాలన్నా విపరీతమైన ఆసక్తి. అందువల్ల ఈ బంగీ జంప్ సాహసం ఆమె చేసినట్లు తెలుస్తోంది. ఓ సరస్సుపై ఏర్పాటు చేసిన ఈ బంగీ జంప్ సాహసం చేస్తున్నప్పుడు తాడు కొద్దిగా తెగిపోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. అయితే, కింద రాళ్లు రప్పలు లేకుండా నీరు మాత్రమే ఉండడం వల్ల ఆమె నేరుగా నీళ్లలో పడిందని, అందువల్ల స్వల్ప గాయాలతోనే ఆమె తప్పించుకుందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఆమె ప్రస్తుతం ఇండోనేసియాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. 'ఇన్‌సైడ్ ఎడ్జ్' అనే బాలీవుడ్ వెబ్ సీరీస్ ద్వారా ఆమె పాపులర్ అయిన సంగతి తెలిసిందే.



షరా మామూలే!


• 50 మందిని లెక్కించడం కష్టమంటూ లోక్ సభను నేటికి వాయిదా వేసిన స్పీకర్ • ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్, అన్నా డీఎంకే • సభను కొనసాగించేందుకు సహకరించాలని కోరిన స్పీకర్ • ఆర్డర్‌లో లేదంటూ లోక్ సభను నేటికి వాయిదా వేసిన సుమిత్రా మహాజన్ • కేంద్రానికి మరో తలనొప్పి • బీహార్ ప్రత్యేక ప్యాకేజీపై లోక్ సభలో నోటీసు • లోక్ సభ జనరల్ సెక్రటరీకి నోటీసిచ్చిన పప్పూ యాదవ్ • తక్షణమే చర్చ జరపాలన్న జన్ అధికార్ పార్టీ • ప్రత్యేక హెూదా కోసం ఇప్పటికే పట్టు పట్టుతున్న నితీష్ కుమార్



న్యూఢిల్లీ : ఊహించిందే మళ్లీ జరిగింది. టీడీపీ, వైసీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాసాన్ని చర్చకు స్వీకరించలేమని లోక్ సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు. అంతకు ముందు అవిశ్వాస తీర్మానాలను ఆమె చదివి వినిపించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్, అన్నా డీఎంకే ఎంపీలు వెల్‌లోకి దూసుకువెళ్లి ఆందోళనలు చేపట్టారు. సభను సజావుగా నడిపేందుకు సహకరించాలని స్పీకర్ పదేపదే విన్నవించారు. మరో పక్క, కాంగ్రెస్ నేతలు కూడా మాట్లాడుతూ, సభను కొనసాగించేందుకు సహకరించాలని కోరారు. అయినా ఆ రెండు పార్టీల ఎంపీలు తమ నిరసన కార్యక్రమాలను ఆపలేదు. దీంతో, సభ ఆర్డర్‌లో లేదని, ఇలాంటి పరిస్థితుల్లో అవిశ్వాసానికి మద్దతు పలుకుతున్న 50 మందిని లెక్క పెట్టడం కష్టం అని చెప్పిన స్పీకర్ సభను గురువారానికి వాయిదా వేశారు.

ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం టీడీపీ, వైసీపీ నోటీస్ ఇచ్చిన అవిశ్వాస తీర్మానంతో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నానా తంటాలు పడుతోంది. పార్లమెంటు ఉభయ సభలను నిమిషాల వ్యవధిలోనే వాయిదా వేస్తూ, రోజులు గడిపే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో, కేంద్రానికి మరో కొత్త ఇబ్బంది వచ్చి పడింది. బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలనే డిమాండ్ లోక్ సభ తలుపు తట్టింది. తక్షణమే బీహార్‌కు ప్రత్యేక హోదా అంశంపై చర్చ జరపాలని కోరుతూ జన్ అధికార్ పార్టీ (జేఏపీ) ఎంపీ పప్పూ యాదవ్ లోక్ సభ సెక్రటరీ జనరల్‌కు నోటీసు ఇచ్చారు. మరో వైపు, రెండు రోజుల క్రితం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మాట్లాడుతూ, 13 ఏళ్ల క్రితమే ప్రత్యేక హోదా అంశాన్ని తాను లేవనెత్తానని చెప్పారు. ఈ డిమాండ్‌ను విడిచిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. 2005లోనే ప్రత్యేక హోదా కోసం అప్పటి ప్రధానికి లేఖ రాశానని చెప్పారు. ఏడాది తరువాత ప్రత్యేక హోదా తీర్మానాన్ని అసెంబ్లీలో ఆమోదించామని, అప్పటి నుంచి పట్టు వదలని విక్రమార్కుడిలా పట్టు పట్టుతూనే ఉన్నానని నితీష్ తెలిపారు.

మోడీ పక్కనుంటే జైలుకే



చిక్కమగళూరు : కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. చిక్కమగళూరులో నిర్వహించిన ఓ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగిస్తూ, మోడీ ఇక్కడకు వచ్చి నీతి గురించి చాలా గొప్పగా మాట్లాడతారని, కానీ, స్టేజ్‌పై ఆయన పక్కన కూర్చునే నేతలందరూ జైలుకు వెళ్లి వచ్చిన వారే అనే విషయాన్ని గమనించాలని చెప్పారు. బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి సహా పలువురు కీలక నేతలు అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చినవారే అని ఎద్దేవా చేశారు. సరిహద్దులో ఉన్న డోక్లాం ప్రాంతంలో హెలీప్యాడ్లు, ఎయిర్‌పోర్ట్‌లు కట్టుకుంటూ చైనా ముందుకు సాగుతుంటే మోడీ మౌనంగా ఎందుకు ఉన్నారని మండిపడ్డారు. 1978లో చిక్కమగళూరు నుంచి తన నాయనమ్మ ఇందిర పోటీ చేస్తే, ఇక్కడి ప్రజలంతా ఆమెకు మద్దతుగా నిలిచారని చెప్పారు. ఆ విషయాన్ని తాను మరచిపోనని, ప్రజలకు ఎలాంటి అవసరమున్నా తాను అందుబాటులో ఉంటానని రాహుల్ భరోసా ఇచ్చారు.

మయన్మార్ అధ్యక్షుడి రాజీనామా



నే పి త్యా : మయన్మార్ అధ్యక్షుడు హతిన్ క్యా తన పదవికి రాజీనామా చేశారు. మయన్మార్‌కు చెందిన ప్రముఖ నాయకురాలు, హక్కుల నేత ఆంగ్ సాన్ సూకీకి కుడి భుజంగా ఉండే హతిన్ తన పదవి నుంచి వైదొలిగారు. హతిన్ బుధవారం రాజీనామా చేసినట్లు అధ్యక్షుడి కార్యాలయం ప్రకటనలో వెల్లడించింది. వారం రోజుల్లో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారని అధ్యక్షుడి కార్యాలయానికి చెందిన అధికారిక ఫేస్‌బుక్ ఖాతాలో పోస్ట్ చేశారు. నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ పార్టీకి చెందిన ఆయన రెండేళ్ల కంటే తక్కువ సమయం పదవిలో ఉన్నారు. ఉపాధ్యక్షుడు యు మైయింట్ స్వే తాత్కాలిక అధ్యక్షుడిగా పని చేయనున్నారు. హతిన్ విశ్రాంతి తీసుకోవడం కోసం పదవి నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఆయన రాజీనామా చేయబోతున్నారని గత ఏడాది నుంచి వార్తలు వస్తున్నాయి. కానీ వాటిని పార్టీ ఖండిస్తూ వచ్చింది. కాగా బుధవారం ఆయన తన రాజీనామాను సమర్పించారు. గతంలో ఆయన పలు మార్లు అనారోగ్య కారణాలతో విదేశాల్లో చికిత్స చేయించుకున్నారు. ఇటీవల జనవరిలో కూడా సింగపూర్‌లో చికిత్స పొందారు.



రాహుల్ గాంధీ పిలుపు

• కాంగ్రెస్‌లో సీనియర్ల రాజీనామాల హెూరు • ముఖ్యమైన పదవుల నుంచి సీనియర్లు తప్పుకోవాలన్న రాహుల్ • ఒక్కొక్కరుగా పదవులకు రాజీనామాలు చేస్తున్న నేతలు • రాజ్యసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు

న్యూఢిల్లీ : ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ ఉత్తర ప్రదేశ్ పార్టీ శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్టు రాజ్ బబ్బర్ ప్రకటించారు. సీనియర్లు పక్కకు తప్పుకోవాలన్న కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ ప్రకటనతో ఒక్కొక్కరుగా రాజీనామాల బాట పడుతున్నారు. రాహుల్ సూచన మేరకు తాను పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్టు గోవా కాంగ్రెస్ అధ్యక్షుడు శాంతారామ్ నాయక్ ప్రకటించిన మరుసటి రోజే రాజ్ బబ్బర్ తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. గుజరాత్ పీసీసీ చీఫ్ భరత్‌సింగ్ సోలంకి కూడా వారిని అనుసరించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్లీనరీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, పార్టీ ముఖ్య పదవుల నుంచి సీనియర్లు తప్పుకునే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. దీనితో సీనియర్లు ఒక్కొక్కరుగా పదవులకు గుడ్‌బై చెప్పేస్తున్నారు. అయితే, రాజ్యసభ ఎన్నికలకు మూడు రోజుల ముందు ఈ పరిణామాలు జరుగుతుండడం కాంగ్రెస్‌ను ఆందోళనకు గురి చేస్తోంది. బబ్బర్ తన పదవికి ఇప్పటికే రాజీనామా చేసినట్టు తెలుస్తున్నా అధికారికంగా బయటపడలేదు. బబ్బర్ తన రాజీనామా లేఖను అధిష్ఠానానికి పంపించారని, ఇంకా ఆమోదం పొందలేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ యూపీ చీఫ్‌గా మరో వ్యక్తిని నియమించే వరకు ఆయన తన పదవిలో కొనసాగుతారని చెబుతున్నారు. యూపీ కాంగ్రెస్ చీఫ్ పోస్టు కోసం నలుగురు పోటీ పడుతున్నట్టు తెలుస్తోంది.

'రాహుల్ స్పీచ్ అదిరిపోయింది... రిజైన్ చేశా'

పణజి : కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మాటలు తనను అమితంగా ఆకర్షించాయని, అందుకే తాను పార్టీ చీఫ్ బాధ్యతల నుంచి తప్పుకున్నానని గోవా కాంగ్రెస్ చీఫ్‌గా పని చేసిన శాంతారామ్ నాయక్ చెప్పారు. యువ నాయకత్వానికి పార్టీ సీనియర్లే మార్గం వేయాలని, వారికి రాజకీయాల్లో అవకాశం ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీలో యువ నాయకత్వాన్ని నింపాలని చెప్పిన రాహుల్ మాటలతో తాను మనస్ఫూర్తిగా ఏకీభవిస్తున్నానని చెప్పారు. అందుకే తన స్థానంలో యువ నాయకత్వానికి అవకాశం ఇచ్చేందుకు తాను పార్టీ చీఫ్ బాధ్యత నుంచి తప్పుకున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్లీనరీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ పార్టీలో సీనియర్లు తప్పుకొని యువకులకు అవకాశం ఇవ్వాలని పిలుపు ఇచ్చారు. దాంతో గోవా కాంగ్రెస్ చీఫ్‌గా ఉన్న 71 ఏళ్ల శాంతారామ్ నాయక్ తన బాధ్యతలకు రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో నాయక్ మాట్లాడుతూ, తన రాజీనామా లేఖను ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి పంపించానని, అలాగే, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీకి మరో లేఖను పంపించానని తెలియజేశారు. అలాగే, ఉత్తర ప్రదేశ్‌లోని రాజ్ బబ్బర్, గుజరాత్‌లోని భరత్‌సింహ్ సోలంకీ కూడా పార్టీ చీఫ్ బాధ్యతలకు రాజీనామా చేసి ఆ లేఖలు పంపించారని, అందుకు తనకు చాలా ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. రాహుల్ ఇచ్చిన పిలుపు మేరకు సీనియర్లు సానుకూలంగా స్పందిస్తూ సహకరిస్తున్నారని, ఇది చాలా మంచి పరిణామం అని ఆయన తెలిపారు. 'రాహుల్ మాటలు నన్ను ఎంతో ఆకర్షించాయి. ఆ క్షణంలోనే రాజీనామా చేద్దామనుకున్నాను. అయితే, ఒక విశిష్ట కార్యక్రమం జరుగుతున్న సమయంలో రాజీనామా చేయడం సబబు కాదని ఆగాను. అయితే, నా స్థానంలో ఎవరు వస్తారనేది మాత్రం నేను చెప్పను. ఎందుకంటే అది పార్టీ నాయకత్వం చూసుకుంటుంది. అయితే, కనీసం పదేళ్ల పాటు పార్టీ కోసం పని చేసిన యువకుడిని పెడితే బాగుంటుందని మాత్రమే నా ఉద్దేశం. రాష్ట్ర పార్టీ సారథిగా వచ్చే వారికి పార్టీపై ప్రేమ, అంకితభావం ఉండాలి.

జెకెలో ఎన్‌కౌంటర్



శ్రీనగర్ : జమ్ము కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో జరిగిన ఎదురు కాల్పుల్లో 10 మంది మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు ఆర్మీ జవాన్లు, ఇద్దరు పోలీసులు, ఐదుగురు ఉగ్రవాదులు ఉన్నారు. మరి ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. హల్‌మత్పొరా ప్రాంతంలో ఏడుగురు ఉగ్రవాదులు దాక్కొని ఉన్నారనే సమాచారంతో సైన్యం, జమ్ము కాశ్మీర్ పోలీసులకు చెందిన ప్రత్యేక ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్త బృందం ఆపరేషన్ చేపట్టగా ఉగ్రవాదులు కాల్పులకు దిగడంతో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల గాలింపు కొనసాగుతోంది.

మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు అవినీతిలో మంత్రులకు పాత్ర







జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇందులో భాగం ఉంది. వైఎస్ఆర్ హయాంలో చిలకలూరిపేట నియోజకవర్గంలోని 1200 మందికి 52 వేల ఎకరాలు సేకరించి ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. ఇవాళ చంద్రబాబు కళ్లు దానిపై పడ్డాయి. ఆ భూమిని చంద్రబాబు ప్రజల నుంచి లాక్కున్నారు. ఫ్లాట్లు కట్టిస్తామని డ్రామాలు ఆడుతున్నారు. ఒక్కో ఫ్లాట్‌ను 300 అడుగుల్లో నిర్మించి ఇస్తారట. అడుగుకు 2 వేల చొప్పున పేదవాడి నుంచి వసూలు చేస్తారట. ఒక్కసారి అడుగుకు ఎంత అవుతుంది అని బయట విచారణ చేయండి. అడుగుకు వెయ్యి కూడా కాదని చెబుతున్నారు కాంట్రాక్టర్లు. అంటే 3 లక్షలకు వచ్చే ఫ్లాట్‌ను 6 లక్షలకు అమ్ముతారట. అందులో మూడు లక్షలు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం భరిస్తాయట. మిగిలిన డబ్బు 20 ఏళ్ల పాటు 3 వేల చొప్పున పేదవాడు చెల్లించాలట.

అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు ఇప్పించరట. తక్కువ రేటుకు చంద్రబాబు బినామీ, చిలకలూరిపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, మంత్రి ఆ భూములను కొంటున్నారు. విచ్చలవిడిగా బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని కథనాలు రాస్తే ఆ జర్నలిస్టును కొట్టి చంపిన ఘనత చిలకలూరిపేట నియోజకవర్గ మంత్రిది కాదా, జాతీయ హైవే 16 రూటును మార్చారు. దీంతో ఆ ప్రాజెక్టు అంచనా వ్యయం 150 కోట్ల నుంచి 1500 కోట్లకు చేరింది. మరో సంవత్సరంలో ఎన్నికలు జరగబోతున్నాయని చంద్రబాబు చెబుతున్నారు. మిమ్మల్ని అందరినీ ఒక్కసారి ఆలోచన చేయండని అడుగుతున్నా. మనకు ఎలాంటి నాయకుడు కావాలనే గుండెల మీద చేయి వేసుకుని అడగండి. చంద్రబాబు నాలుగేళ్ల పాలనలో మీలో ఏ ఒక్కరైనా కూడా సంతోషంగా ఉన్నారా అని అడుగుతున్నా. బ్యాంకులో పెట్టిన బంగారం ఇంటికి వచ్చిందా, రాలేదు. కానీ బ్యాంకులు బంగారాన్ని వేలం వేస్తామన్న నోటీసులు మాత్రం వస్తున్నాయి. రుణమాఫీ పథకం ఇచ్చిన కొద్ది సొమ్ము వడ్డీలకు కూడా సరిపోలేదు. చంద్రబాబు పాలనలో ప్రతి ఏటా పంట విస్తీర్ణం పడిపోతోంది. నాలుగేళ్ల కిందట చంద్రబాబు పొదుపు సంఘాల గురించి మాట్లాడారు. పొదుపు సంఘాల వాళ్లు ఇప్పుడు కేరింతలు కొడుతున్నారని అంటున్నాడు. పొదుపు సంఘాల రుణాలు పూర్తిగా మాఫీ కావాలంటే బాబు సీఎం కావాలన్నాడు. ఇవాళ అడుగుతున్నా. కనీసం ఒక్క రూపాయి అయినా మాఫీ అయిందా. చంద్రబాబు నోరు తెరిస్తే మోసపూరిత మాటలు వస్తాయి. చిన్నపిల్లలను సైతం చంద్రబాబు వదల్లేదు. జాబు రావాలంటే బాబు రావాలి అని అన్నాడు. ఇంటి ఇంటికి తిరిగి అందరి చేతిలో పంప్లెట్ పెట్టించాడు. ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తాడమ్మా అంటూ ప్రతినిధులతో చెప్పించాడు. లేకపోతే నెలకు రెండు వేలు ఇస్తాడని ప్రతినిధులతో రెండు వేళ్లు చూపించాడు. చంద్రబాబు ఎప్పుడైనా ఈ రోడ్డు మీద కనిపిస్తే అయ్యా మాకు రూ. 94 వేలు బాకీ ఉన్నావని అడగండి. పిల్లలు తాగి చెడిపోతున్నారని అన్నాడు. అధికారంలోకి వస్తూనే బెల్టు షాపు అనేది లేకుండా చేస్తానని అన్నాడు. ఇవాళ తాగడానికి మినరల్ వాటర్ ఉందో లేదో గానీ.. మందు షాపు లేని గ్రామం లేదు. ఈ నాలుగేళ్ల చంద్రబాబు హైటెక్ పాలనలో ఫోన్ కొడితే మందు ఇంటికి తెచ్చిస్తున్నారు.

డీలర్ల షాపులో బియ్యం, చక్కెర, కందిపప్పు, పామాయిల్, గోధుమ పిండి, గోధుమలు, కారం, పసుపు, ఉప్పు, చింతపండు, కిరోసిన్ దొరికేవి. ఇవన్నీ ప్యాక్ చేసి 185కు ఇచ్చేవారు. కానీ చంద్రబాబు పాలనలో కేవలం బియ్యం మాత్రమే దొరుకుతోంది. ఆ బియ్యం కూడా వేలిముద్రలు పడటం లేదని కటింగ్ చేస్తున్నారు. అధికారంలోకి వస్తూనే కరెంటు బిల్లులు తగ్గిస్తాను అని అన్నాడు. మీ ఇంట్లో మీకు కరెంటు బిల్లు 50, 100 ఇలా వచ్చేది. ఇప్పుడు 500, 1000, 2000 వస్తోంది. నాలుగేళ్ల చంద్రబాబు పాలన అన్యాయాలు, అక్రమాలే. ఒక ముఖ్యమంత్రిగా చేయగలిగిన పరిస్థితిలో ఉండి చంద్రబాబు చేయనిది ప్రత్యేక హోదా. ఇదే ప్రత్యేక హోదాను చంద్రబాబు సీఎం హోదాలో ఉండి కేంద్రాన్ని గట్టిగా అడగలేదు. హక్కుగా మనకు కేంద్రం, పార్లమెంటు ఇచ్చిన మాటను వద్దన్నాడు. ఎన్నికలకు ముందు 15 ఏళ్ల పాటు ప్రత్యేక హోదా కావాలని అన్నాడు. ఆ రోజు చెప్పిన మాట ఇప్పుడు ఏమైంది. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగుళూరు, చెన్నైకు తెలుగు విద్యార్థులు వలసపోతున్నారు.

ప్రత్యేక హోదాపై ఎన్నికలకు ముందు ఒకమాట మాట్లాడారు. మార్చి 2, 2014న రాష్ట్రాన్ని విడగొట్టి కేబినేట్‌లో తీర్మానాన్ని చేసి ప్రత్యేక హోదా ప్రతిపాదనను అప్పుడే ప్లానింగ్ కమిషన్‌కు పంపారు కాంగ్రెస్ నాయకులు. జూన్ 6, 2014న ఈ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఏడు నెలల పాటు ప్లానింగ్ కమిషన్‌లో పడివున్న ఫైల్‌ను ఉత్తర్వులు ఇవ్వమని ఎందుకు అడగలేదు. ఆ ఏడు నెలల పాటు చంద్రబాబు గాడిదలు కాశాడా. ప్లానింగ్ కమిషన్‌ను 2015 జనవరి 1న రద్దు చేసి నీతి ఆయోగ్‌ను తెచ్చారు. 2016 సెప్టెంబర్ 8న అరుణ్ జైట్లీ హోదా ఇవ్వమని ప్రకటించారు. ఆ మేరకు సీఎం అభ్యర్థనను ప్రత్యేక ప్యాకేజిని కోరారన్నారు. అది విన్న తెలుగువాడి రక్తం మరిగిపోయింది. చంద్రబాబు మాత్రం ఆయన్ను అభినందించారు. శాలువా కప్పి వచ్చారు. ఈ మధ్య కాలంలో అరుణ్ మళ్లీ ప్రకటన చేశారు. దీనికి సెప్టెంబర్ 8, 2016న ఇచ్చిన ప్రకటనల్లో తేడా ఏంటి?. చంద్రబాబు అవిశ్వాస తీర్మానం పెట్టే కార్యాన్ని ఆ రోజే చేసివుంటే ప్రత్యేక హోదా వచ్చేది. ఆ రోజు ఎందుకు మంత్రి పదవులను వదులుకోలేదు. చంద్రబాబు మంత్రులు రాష్ట్ర ప్రజలను అడ్డగోలుగా మోసం చేస్తున్నారు.


కేంద్రం ఏం చెప్పకపోయినా ప్యాకేజ్ బావుందన్నాడు. ఈశాన్య రాష్ట్రాలు ప్రత్యేక హోదా తీసుకుని ఏం వెలగబెడుతున్నాయని ప్రశ్నించాడు. కోడలు మగపిల్లాడిని కంటాను అంటే అత్త వద్దంటుందా అని అసెంబ్లీలో స్టేట్‌మెంట్ ఇస్తాడు. అంటే అమ్మాయిలను కనడం తప్పా. ఇన్ని చేసిన బాబు ఇప్పుడు ప్రత్యేక హోదాపై మాట్లాడతాడు. జనవరి 27, 2017న కేంద్రప్రభుత్వం మన రాష్ట్రానికి చేసినట్లు ఏ రాష్ట్రానికైనా చేసిందా అని సవాల్ విసిరాడు. ఇప్పుడు ఎన్నికల సమయంలో తన తప్పులను ఇంకొకరిపై నెట్టేస్తాడు. ఇంతటి దారుణంగా ముఖ్యమంత్రి వ్యవహార శైలి ఉన్నా ఏ పేపర్, టీవీ ఆయన్ను ప్రశ్నించవు. ఆస్కార్ నటీనటుల కన్నా అద్భుతంగా నటిస్తున్నాడు చంద్రబాబు.

హీరోయిన్లపై తీవ్ర వ్యాఖ్యలు
చేసిన నిర్మాత భార్య

చెన్నై : హీరోయిన్లను వేశ్యలతో పోలుస్తూ ప్రముఖ తమిళ సినీ నిర్మాత జ్ఞానవేల్ రాజా భార్య నేహా చేసిన వ్యాఖ్యలు కోలీవుడ్‌లో ప్రకంపనలు పుట్టించాయి. 'పచ్చని సంసారాలను కూల్చేసేవారు హీరోయిన్లు' అంటూ ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే, తాను హీరోయిన్లందరినీ ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయడం లేదని, తన వ్యాఖ్యలు కొందరికి మాత్రమే వర్తిస్తాయని చెప్పారు. త్వరలోనే వారి పేర్లను వెల్లడిస్తానని మరో బాంబు వేసింది. తప్పుడు దారిలో వెళుతూ, ఆనందంగా ఉన్న కుటుంబాల్లో సమస్యలను సృష్టించే వారిని శిక్షించాలని ఆమె కోరారు. భర్తలను నియంత్రించడం భార్యల బాధ్యత అని, బరి తెగించే భార్యలను నియంత్రించాల్సిన బాధ్యత భర్తలదని చెప్పారు. ఇలాంటి మహిళలను తాను పబ్లిక్‌లో కొడతానని అన్నారు. అయితే, కాసేపటికే ఆమె తన ట్వీట్లను డిలీట్ చేశారు. తరుఆత మళ్లీ కొత్త ట్వీట్ చేశారు. తన భర్తతో తనకు ఎలాంటి సమస్యా లేదని కొత్త ట్వీట్‌లో పేర్కొన్నారు. పెళ్లి చేసుకున్న పురుషుల జీవితాల్లోకి కొందరు మహిళలు ప్రవేశిస్తున్నారని, అలాంటి వారి గురించే తాను ట్వీట్లు పెట్టానని చెప్పారు. 'సింగం-3' సినిమాకు నేహా కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేశారు.

మొదటి పేజీ తరువాయి

ముమ్మాటికీ ధనికులమే



అనుకూలంగా ఉందన్నారు. 70 ఏళ్లుగా నీటి కోసం రాష్ట్రాలు కొట్లాడుకుంటున్నాయి. సరియైన అవగాహన లేకనే నీటి రంగంలో దారుణంగా విఫలమవుతున్నామని సీఎం చెప్పారు

ఈ అప్పును దుబారా అనగలమా?

బడ్జెట్ పెట్టిన వెంటనే అంకెలగారడీ అనడం కామన్ అయిపోయిందని సీఎం కేసీఆర్ అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకన్నా తెలంగాణ వృద్ధి రేటు ఎక్కువని చెప్పారు. రాష్ట్ర రెవెన్యూలో 22 శాతం అభివృద్ధి సాధించామని, ధనిక రాష్ట్రమైన తెలంగాణ అప్పులు చేస్తోందనడం హాస్యాస్పదమని అన్నారు. దేశం రూ. 82 లక్షల కోట్లు అప్పు చేసిందని, అందులో 24 లక్షల కోట్లు మోదీ ప్రభుత్వం అప్పు చేసిందని అన్నారు. ఈ అప్పును దుబారా అనగలమా? అని కేసీఆర్ ప్రశ్నించారు.

టీఎస్-పాస్ ద్వారా
రూ.1.25 లక్షల కోట్ల పెట్టుబడి

362 అప్రువల్ అయ్యాయని మరో 4 వర్తించవని, మరో 6 వివిధ శాఖలలో ఉన్నాయని సి.యస్ వివరించారు. వివిధ శాఖలకు సంబంధించి 1 యాక్ట్, 17జోఓలు, 42 సర్క్యూలర్ లు జారి చేశామన్నారు. 78 అంశాలపై ఫీడ్‌బ్యాక్ నిర్వహించనున్నందున స్టేక్ హోల్డర్ల తో ఇప్పటికే ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించామని సి.యస్. వివరించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటినుండి టీఎస్-ఐడియా స్కీం ద్వారా 10195 యూనిట్ల కు 1658 కోట్లు, ఎస్‌సీపీ ద్వారా 8994 యూనిట్లకు 542 కోట్లు టీఎస్‌పి ద్వారా 7976 యూనిట్లకు 363 కోట్లు ఇన్సెంటివ్ ను మంజూరు చేశామన్నారు.

టీఎస్ఐఐసి కి సంబంధించి 23 మెగా ప్రాజెక్టులపై సమీక్షించారు. ప్రతి ప్రాజెక్టుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పనుల పై కార్యాచరణ ప్రణాళికను రూపొందించు కోవాలన్నారు. పనుల పురోగతిని ఆన్ లైన్ ద్వారా పర్యవేక్షించాలన్నారు. మెగా టెక్స్‌టైల్‌పార్క్, ఫార్మాసిటీ, నిమ్జ్ తదితర అంశాలపై సమీక్షించారు. పనులు త్వరతగతన పూర్తి అయ్యేలా చర్యలు



ఉండాలన్నారు. పరిశ్రమలు సత్వరం ప్రారంభించేలా చూడాలన్నారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సీఎస్ కోరారు.



యూనిట్ల గ్రౌండింగ్‌లో పారదర్శకత పాటించాలి: జిల్లా కలెక్టర్

–దళారుల ప్రమేయం లేకుండా లబ్దిదారులని అర్హత మేరకు రుణం మంజూరు.

సూర్యాపేటప్రతినిధి,మేజర్‌న్యూస్: జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వారికి వారి యొక్క అభిరుచి మేరకు యూనిట్లను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంక్ అధికారులు, యంపిడివోలతో ఏర్పాటు చేసిన వివిధ శాఖ ద్వారా గ్రౌండింగ్ చేసిన యూనిట్ల సమీక్షాసమావేశంలో కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈమార్చి మాసాంతానికి మిగత యూనిట్ల గ్రౌండింగ్ చేసిన యూనిట్లను ఆయన సమీక్షించారు. ఈసందర్భంగా దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకతతో యూనిట్ల అందజేసినప్పుడు ఎలాంటి ఇబ్బంది ఉండవని తెలిపారు. యూనిట్ గ్రౌండ్ చేసిన వెంటనే సంబందిత ఫోటోలను యూసీలు సంబందిత బ్యాంకులకు పంపాలని, లబ్దిదారుని నుండి తిరిగి చెల్లింపులు సకాలంలో జరిగే విధంగా చ ర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో స్వయంసహాయక సంఘాలు బ్యాంకుల నుండి ఋణాలు పొంది తిరిగి చెల్లింపులు చక్కగా చేస్తున్నారని, బ్యాంక్ అధికారులపై నమ్మకంపై కలిగే విధంగా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. వరికోత ట్రాక్టర్స్, కొబ్బరిపీచు, పశులదానా యూనిట్లు, వరిగడ్డి కట్టే మిషన్, ఇటుకలు తయారుచేసే మిషన్లపై గ్రామీణ ప్రాంతంలో వారి అవశ్యకత, అవగాహన కల్పించాలని, వీటివలన ఎన్నో ఉప యోగాలు వున్నవని, ప్రోత్సహించేందుకు చర్య లు తీసుకోవాలని సంబందిత అధికారులకు సూచిం చారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ అధికారి శ్రీనివాస్, పరిశ్రమలశాఖ జియం బాబురావు, జిల్లా సంక్షేమ అధికారి మున్నయ్య, వివిధ శాఖల అధికారులు, యంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం కార్పోరేషన్ కంపు కంపు

• డ్రైయిన్లలో పెరుకుపోతున్న చెత్త • దుర్గంధం వెదజల్లుతున్న వీధులు • గాడిలో పడని పాలన • కార్పొరేటర్ల అసంతృప్తి • పనులు చేసినా బిల్లులు అందని వైనం • మూలుగుతున్న నిధులు అక్కరకు రాని 260 కోట్లు • తీరని డంపింగ్ యార్డు పొగ గోల • కబేళా తరలింపులోనూ జాప్యం • విలీన గ్రామాల్లో పేరు మార్పిడి ఇబ్బందికరం

ఖమ్మం–సూర్యబ్యూరో : పేరుకు కార్పొరేషన్... నిధులు ఫుల్.... ఖర్చునిల్... అక్కరకు రాని నిధులు... సకాలంలో జరగని పాలకవర్గసమావేశాలు... గాడిలో పడని పాలన... డంపింగ్ యార్డునుంచి వస్తున్న దట్టమైన పొగలు... స్థానికుల ఉక్కిరి బిక్కిరి... కబేళా తరలింపుకు కుదరని ముహర్తం..... చెల్లించని బిల్లులు, ముందుకు రాని కాంట్రాక్టర్లు, కార్పొరేటర్ల అంసతృప్తి ఇది స్థూలంగా ఖమ్మం కార్పొరేషన్‌లో ఉన్న పరిస్థితి. అధికార పార్టీ ఏలుబడిలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్‌లో అవినీతిపై అనేక ఆరోపణలు వచ్చినా వాటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇక డ్రైన్లన్నీ కంపు కోడుతున్నాయి. దీనిపై నెత్తినోరు పెట్టి మొత్తుకుంటున్న కార్పొరేటర్ల, ఇక ఇది అయ్యో పనికాదని ప్రజలకు మొఖం చాటేస్తున్నారు. కార్పొరేషన్ పాలక వర్గం ఏర్పడి ఇటీవలనే రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఖమ్మం కార్పొరేషన్‌లో ఉన్న సమస్యలు పాలక వర్గం వస్తే తీరతాయని గంపెడు ఆశతో ఉన్న నగర పౌరులకు అడుగు ముందుకు పడక ఏమిటిరా? ఈ ఖర్మ అనే పరిస్థితులు దాపురించాయి. పైగా డనమిక్ ఎమ్మెల్యే, పవర్‌ఫుల్ మంత్రి ఉన్నారు. ఇక ఎంపి, ఎమ్మెల్సీలు పాలక పక్షం నుంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అయినా ఎక్కడో తేడా కొడుతుంది. గత పాలకవర్గ సమావేశం జరిగి మూడు నెలలు దాటింది. ప్రతి మూడు నెలలకొకసారి జరగాల్సిన పాలక వర్గ సమావేశం ఊసే లేదు. ఇక జరిగితే బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. అంతే తప్ప అంతుకు మించి ఏముంటుందని కార్పొరేటర్ల నిట్టూర్పుగా మాట్లాడుతున్నారు. పాలక వర్గం సమావేశం జరిగినా తమకు మాట్లాడే ఆవకాశమే ఇవ్వకుండా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీనే మాట్లాడుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కార్పొరేటర్లు వారి వారి డివిజన్లలో ఉన్న సమస్యలను ప్రస్తావించే ఆవకాశమే లేకుండా పోతుందని వాపోతున్నారు. టిఆర్‌ఎస్‌లో నెలకొన్న గ్రూపు తగాదాలు కార్పొరేషన్‌పై కూడా చూపిస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్రంలో మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ మునిసిపాలిటీల్లో ఉన్న సమస్యలను సత్వరం పరిస్కారించాలని అందుకు అధికార యంత్రాంగం పరుగులు పెట్టాలని చెబుతున్నా వారిలో ఏ మాత్రం మార్పు రావటంలేదనే అభియోగాలు ఉన్నాయి. ఖమ్మం కార్పొరేషన్‌లో నెలకొన్న సమస్యలపై గత పాలక వర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. జనన మరణ ధృవీకర పత్రాల జారీలోనూ, ఇళ్ళ నిర్మాణాల పర్మిషన్లలోనూ, విద్యుత్ స్థంభాల తొలగింపుపై అనేక తీర్మానాలు చేశారు. కాని అవి అమలుకు నోచుకోలేదనే అభిప్రాయాలు ఉన్నాయి. జనన, మరణ ధృవీకరణ పత్రాలు జారీ విషయంలో ప్రత్యేక ఒక డాక్టర్‌ను నియమించాలని కూడా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సూచించారు. అవుట్ సోర్సింగ్‌లో డాక్టర్‌ను నియమించేవరకు డాక్టర్ అయిన మేయర్‌పాపా లాల్ ^నే సర్టిఫికిట్ ఇవ్వాలని కోరారు. అయినా వాటి వేగం పుంజుకోలేదనే విమర్శలు ఉన్నాయి. ఇంటి నిర్మాణాలకోసం ఇప్పటికీ 400 కు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఎల్‌ఆర్‌ఆర్ స్కీములో ఉన్న వాటిని కూడా పరిష్కరించ కుండా చాలా వాటిని రిజక్టు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇక వీధులన్నీ చెత్తమ యంగా నిండుతున్నాయి. ప్రధాన మంత్రి స్వచ్ఛభారత్ జాడలేదు. బైపాసు రోడ్డులో నిర్మించిన కాలువలు రెండు దశాబ్దాలు కావస్తున్నా పిడికెడు మట్టితీయ లేదు. ప్రధాన రహదారుల్లో కొంత వరకు చెత్త తీస్తున్నా మిగతా ప్రాంతాల్లో రోజుల తరబడి చెత్తు పేరుకు పోతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కమీషనర్‌గా ఐఎఎస్ అధికారిని నియ మించారు. డైరెక్టు రిక్రూటి కావటంతో కార్పొరేషన్‌లో పాలన పరుగులు పెట్టిస్తారని ఆశించారు. కాని ఆయన నిబంధనల పేరుతో గతంతో స్పీడ్‌గా అయిన పనులు కూడా కాకుండా చేస్తున్నారనే అభియోగాలు ఉన్నాయి. ఆయన వచ్చిన కొత్తలో అవినీతిపై కొంత కొరడా జూలిపించే ప్రయత్నం చేశారు. డిజీల్ కుంభకోణంపై సీరియస్‌గా కదిలారు. రికవరీ చేస్తామన్నారు. మొదట్లో వీధుల్లో పర్యటించి పనులను పర్వేవేక్షించారు. కాని ఇటీవల కాలంలో ఆఫీసు నుంచి బయటకు వెళ్ళటం లేదనే విమర్శలు ఉన్నాయి. గత పాలకవర్గ సమావేశానికి ముందు డివిజన్లలో కొంత కదలిక కనిపించింది. సమావేశం తరువాత మందగించింది. వీధుల్లో గుంటలు పూడ్చలేదు. ప్రధానంగా జమ్మ బండ నుంచి పాకబండ మీదుగా బోనకల్లు, చర్చికాంపౌండ్ రోడ్లులో ప్రయాణం కంకరరోడ్లను తలపిస్తున్నాయి. డిఆర్‌డిఏ దగ్గర డ్రైన్‌పై కల్వర్టు నిర్మాణం కోసం నెలరోజులకు పైగా రహదారిని మూసివేశారు. బస్సుడిపో, బస్సు



స్టాండ్‌కు వెళ్ళె ప్రధాన రహదారి కావటంతో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారు. వినోద మహల్ పక్కసందు నుంచి వాహనాలు, పాదచారులు వెళ్లాలంటే కంపు కొడుతుంది. దానిపై దశాబ్దాలు గడుస్తున్నా చర్యలు లేవు. పైగా పోలీసువారు వన్‌వే ట్రాఫిక్ పెట్టడంతో ఆ దారి గుండా వెళ్ళటం తప్పనిసరైంది. ఇక డంపింగ్ యార్డును దానవాయిగూడెం నుంచి తొలగించినా అక్కడ ఉన్న చెత్త ఉండటంతో ఆ చెత్తకు పెట్టిన మంటలు ఆ ప్రాంత ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. విలీన గ్రామాల్లో ఇంటి యాజమాని పేరు మార్పిడి సరైన డాక్యుమెంట్లు లేక ఇబ్బందికరంగా మారింది. ఇక మమత రోడ్డుకు దగ్గరలో ఉన్న కబేళా తొలగించాలనే డిమాండ్ నేరవేరటంలేదు. అక్కడ గత కొన్ని సంవత్సరాలుగా కౌన్సిలర్‌గా తరువాత కార్పొరేటర్‌గా ప్రస్తుతం కార్పొరేషన్‌లో పాలక పక్ష ఫ్లోర్‌లీడర్‌గా ఉన్న కర్నాటి కృష్ణ దీనిపై పెద్ద పోరాటం సాగించినా దాని తొలగింపు జరుగలేదు. ఇక చేసిన పనులకు బిల్లులు రావటంలేదని కాంట్రాక్టర్లు మొత్తుకుంటున్నారు.

కొత్తపనులకోసం టెండర్లు పిలిస్తే బిల్లులు తొందరగా రావటంలేదని కాంట్రాక్టర్లు రావటం లేదని ముందుకు రావటంలేదని తెలుస్తుంది. కార్పొరేషన్‌లో నిధులు 260 కోట్లకు పైగా దండిగా ఉన్నా బిల్లులు ఇవ్వకపోవటం వీటిని పై అధికారులు క్లియర్ చేయకపోవటంపై పలు అను మానాలు ఉన్నాయి. సిరిసిల్లలో స్వయంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ అవినీతి ఏలా జరుగుతుందో చెప్పటంతో రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది.

అన్నవరం ఠాణాపై వీఆర్‌లో ఉన్న ఖాకీల కన్ను

అన్నవరం (తూర్పుగోదావరిజిల్లా), మేజర్‌న్యూస్ : తూర్పుగోదావరిజిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోన్న పవిత్ర పుణ్యక్షేత్రమైన అన్నవరం పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ పోస్టింగ్‌పై ఇద్దరు ఖాకీల కన్నుపడింది. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ పార్ధసారధిని ఎలాగైనా బదిలీ చేయించి ఆ పోస్టింగ్‌లో చేరేందుకు వీఆర్‌లో ఉన్న ఎస్ఐలు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన కొందరు ఎస్ఐల బదిలీల నేపథ్యంలో అన్నవరంకు దగ్గర్లో ఉన్న రెండు పోలీసుస్టేషన్‌ల ఎస్ఐలు వారికి డీఓలు పడకముందు నుంచే అన్నవరం పోలీసుస్టేషన్ కావాలంటూ పోలీసు ఉన్నతాధికారులపై సైతం రాజకీయ ముఖ్యనేతలతో వీరు తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు తీసుకొచ్చినట్లు తెలిసింది. తుని సర్కిల్‌కు సంబంధించి కోటనందూరు, తునిటౌన్, తునిరూరల్, ఒంటిమామిడి పోలీసుస్టేషన్లు ఉండగా అందులో తునిరూరల్ పోలీసుస్టేషన్ మినహాయించి తునిటౌన్ ఎస్ఐకు ఒంటిమామిడి పోస్టింగ్ ఇచ్చి కోటనందూరు, ఒంటి మామిడి స్టేషన్ల ఎస్ఐలను వీఆర్‌లో ఉంచినట్లు కార్యా లయ వర్గాలు తెలిపాయి. ఇదిలాఉండగా రెండురోజుల క్రితం వరకు ఒంటి మామిడి పోలీసు స్టేషన్ ఎస్ఐగా ఉన్న కృష్ణమాచార్యులు,కోటనందరూ ఎస్ఐగా ఉన్న శంకంరావు అన్నవరం పోలీసుస్టేషన్‌కు పోస్టింగ్‌పై వచ్చేందుకు తమ వంతు ప్రయత్నాలు ఇప్పటికే ప్రారంభించినట్లు వార్తలు వినబడుతున్నాయి. అన్నవరం పోలీసుస్టేషన్లో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి స్టేషన్ సిబ్బందిని సమన్వయపరుస్తూ నేరనియంత్రణను తగ్గించేందుకు ప్రజల్లో కేసుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్న పార్ధ సారధిని ఎలాగైనా తప్పించాలని వీఆర్‌లో ఉన్న ఇద్దరు ఎస్ఐలు వ్యూహరచన చేస్తున్నట్లు తెలిసింది. కాగా ఒంటిమామిడి పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న గోపాల పట్నంలో రహస్యంగా పేకాట శిబిరాలు నిర్వహించుకునేందుకు పోలీసులు పరోక్షంగా అనుమతులు ఇవ్వడం అలాగే ఈ శిబిరాలపై జిల్లా ఎస్పీ వరకు పిర్యాదులు అందడం తదుపరి శిబిరాలపై ఎస్పీ ఆదేశాల మేరకు దాడులు జరగడం ఒక వంతు అయితే తమ్మయ్యపేట జాతీయ రహదారిపై యధేచ్ఛగా అక్రమ ఆయిల్ వ్యాపారం నడుపుకునేందుకు కొందరు పెద్దల ప్రోద్బలంతో మాఫియాకు భరోసా ఇస్తూ పోలీసు అధికారులు సైతం మామూళ్లకు అలవాటు పడి నిమ్మకుండిపోవడం వంటి వివాదాస్పదమైన సంఘటనలు చోటుచేసుకోవడం పోస్టింగ్‌పై ప్రభావం చూపే అవకాశాలు మెరుగ్గా ఉన్నట్లు కనిపిస్తోంది. అదే విధంగా అదే పోలీసుస్టేషన్ పరిధిలోఉన్న అన్ని దాబాల్లోనూ జిల్లా ఎస్పీ ఆదేశాలకు విరుద్ధంగా మద్యంప్రియుల కోసం మద్యం సేవించేందుకు, సమయానికి మించి అర్ధరాత్రి వరకు దాబాలు నడుపుకోండంటూ అనుమతులు ఇవ్వడం అనుమానాలకు దారితీసింది. దగ్గర్లోనే కార్యకలాపాలు అన్నీ చక్కబెట్టుకోవచ్చునే ధోరణిలో వీఆర్‌లోఉన్న ఖాకీలు ఆలోచన చేస్తున్నట్లు ఆయా పోలీసు స్టేషన్ల సిబ్బందిద్వారా తెలిసింది. ఇటువంటి వాటిపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, రాజకీయ ముఖ్య నేతలు దృష్టి సారించాలని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



ఏపిని అగ్రగామిగా నిలిపేందుకు శ్రీవారు శక్తి ప్రసాదించాలి

ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉండాలి : సీఎం చంద్రబాబు

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ సుభీక్షంగా ఉండాలని, ప్రజలకు ఆనందం, సుఖసంతోషాలు, మెరుగైన జీవన ప్రమాణాలు ప్రసాదించాలని కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించినట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. ముఖ్యమంత్రి తమ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ఉదయం స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తనకు శక్తి ప్రసాదించాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తులకు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

తిరునామం ధరించి సామాన్య భక్తునివలె

ముందుగా వైకుంతం క్యూకాంప్లెక్స్‌లోనికి ప్రవేశించిన ముఖ్యమంత్రి, కుటుంబ సభ్యులను శ్రీవారి సేవకులు భక్తిభావంతో గోవింద.. గోవింద అని సంభోదిస్తూ తిరునామం చేశారు. ఈ సందర్భంగా తిరుమల జెఇఓ శ్రీనివాస రాజు భక్తులకు తిరుమలలోని ప్రధాన ప్రాంతాలలో శ్రీవారి సేవకులతో తిరునామధారణ నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు. టిటిడి శ్రీవారి సేవకులతో తిరునామధారణ నిర్వహించడం బాగుందని సీఎం ప్రశంసించారు. అనంతరం వైకుంఠ క్యూ కాంప్లెక్స్ ద్వారా కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి ఆలయంలోకి ప్రవేశించారు. మహద్వారం వద్దకు చేరుకోగానే టిటిడి ఇఓ అనిల్‌కుమార్ సింఘాల్ సాదరంగా ఆహ్వానించగా, ఆలయ అర్చకులు కలిసి సాంప్రదాయబద్ధంగా ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణగా వచ్చి విమాన వేంకటేశ్వరస్వామి, సబేరా, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహ స్వామివారిని దర్శించుకొని హుండీలో కానుకలు సమర్పించారు.

ముడుచుకునే పైకపను పరిశీలించిన ముఖ్యమంత్రి

శ్రీవారి ఆలయంలో పడికావలి నుంచి ధ్వజస్తంభం మధ్య ఏర్పాటు చేసిన ముడుచుకునే పైకప పనితీరును ముఖ్యమంత్రి పరిశీలించారు. ఎండకు, వర్షానికి భక్తులు ఇబ్బంది పడకుండా ఈ మేరకు ఏర్పాట్లు చేసినట్లు టిటిడి ఇఓ వివరించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా టిటిడి ఇఓ, తిరుమల జెఇఓలు కలిసి ముఖ్యమంత్రికి వారి కుటుంబ సభ్యులకు శ్రీవారి శేషవం, తీర్ధప్రసాదాలు, శ్రీవారి చ్రిపటం, శ్రీ విళంభినామ సంవత్సర టిటిడి పంచాంగం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, రాష్ట్రమంత్రి నారా లోకేష్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, డిజిపి ప్రభాకర్‌రావు, జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, సివిఎస్ఓ రవికృష్ణ, అర్బన్ ఎస్పి అభిషేక్ మహంతి, ఆలయ డిప్యూటి ఇఓ హరీంధ్రనాథ్, విజిఓ రవీంద్రారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



శ్రీవారి సేవకులుగా ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు

శ్రీవారి దర్శనానంతరం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ముఖ్యమంత్రి తమ కుటుంబ సభ్యుతో కలిసి స్కార్ఫ్‌లు ధరించి స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించి శ్రీవారి సేవ చేశారు. అనంతరం భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. తన మనుమడు దేవాన్ష్ 4వ పుట్టినరోజు సందర్భంగా తిరుమలలో ఒక్కరోజు అన్నప్రసాదానికి అయ్యే ఖర్చు 26 లక్షల రూపాయలను ఆన్‌లైన్‌లో విరాళంగా అందించారు.


నేటినుంచి నేషనల్ హ్యాండ్‌ల్యూమ్ ఎక్స్‌పో

విజయవాడ, సూర్యబ్యూరో : చేనేత పరిశ్రమపై ఆధారపడిన నేత కార్మికులకు ఆర్థిక పరిపుష్టి కల్పించి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే చర్యల్లో భాగంగా జాతీయ స్థాయి చేనేత వస్త్ర ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు చేనేత, జౌళీ శాఖ అదనపు సంచాలకులు శ్రీకాంత్ ప్రభాకర్ తెలిపారు. ఈ నెల 22వ తేది నుండి విజయవాడలో నిర్వహించనున్న నేషనల్ హ్యాండ్లల్యామ్ ఎక్స్‌పో2018 వస్త్ర ప్రదర్శనకు సంబంధించి బుధవారం శాతావాహన కళాశాల ప్రాంగణంలో చేనేత జౌళి శాఖ అదనపు సంచాలకులు కె. శ్రీకాంత్ ప్రభాకర్ మీడియా ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేత కార్మికులకు వారి సృజనాత్మక శక్తితో రూపొందించిన చేనేత ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించే చర్యలో భాగంగా చేనేత వస్త్ర ప్రదర్శనను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మారుతున్న కాలానికి వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఆధునాతన డిజైన్‌లతో రూపొందించిన చేనేత వస్త్రాలను ప్రదర్శన ద్వారా వస్త్రాభిమానులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. ప్రదర్శనలో చేనేత మరియు పట్టువస్త్రాలతో పాటు ఫర్నిషింగ్, కార్పెట్లులతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, కాశ్మీర్ వంటి పలు రాష్ట్రాలలో పేరొందిన చేనేత కళాకారులు తయారు చేసిన వస్త్రాలను ప్రదర్శించనున్నామన్నారు. ప్రదర్శనకు తరలివచ్చే సందర్శకు లకు వినోదాన్ని కలిగించేందుకు ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమా లను నిర్వ హిస్తున్నట్లు ఆయన తెలిపారు. శాతవాహన డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 22వ తేది నుండి ఏప్రియల్ 4వ తేది వరకు ప్రదర్శన కొనసాగుతుందన్నారు. 22వ తేది సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మరియు రవాణా, బిసీ సంక్షేమ శాఖల మాత్యులు కింజ రపు అచ్చెన్నాయుడు, నేషనల్ హ్యాండ్‌లూమ్ ఎక్స్‌పో 2018ని ప్రారంభించనున్నట్లు శ్రీకాంత్ ప్రభాకర్ తెలిపారు. ఈ సమావేశంలో వీవర్స్ సర్వీస్ సెంటర్ డిప్యూటి డైరెక్టర్ కె.రవీంద్ర, చేనేత జౌళిశాఖ డిప్యూటి డైరెక్టర్లు ఎం.నాగేశ్వర రావు, ఎం. నాగలక్ష్మీ, సహాయ సంచాలకులూ ఎ.చత్రపతి, డి. ఐజయ్య, ఎం. జోగారావు, ఎడిఓ బి.రాజశేఖర్ పాల్గొన్నారు.



నాడు సాంస్కృతిక వైవిధ్యభరితమైన జీవన విధానం

పురావస్తు, ప్రదర్శన శాల శాఖ కమిషనరు వాణీమోహన్



విజయవాడ, సూర్య బ్యూరో : గత సంవత్సరాల తర్వాత మన దేశంలోనే అతిపెద్ద మెఘలిథిక్ కల్చర్ త్రవ్వకాలు మన రాష్ట్రంలో రుద్రమ కోట పశ్చిమ గోదావరి జిల్లాలోని, రామునిపేట తూర్పు గోదావరి జిల్లాలోని రాష్ట్ర పురావస్తు, ప్రదర్శన శాల శాఖ కమీషనరు వాణీమోహన్ నేతృత్వంలో భారీ ఎత్తున, విస్తృతంగా జరుగుతుంది. ఈనెల 14న దాదావు 100 మంది పైగా ప్రఖ్యాత చరిత్రకారులు, పురావస్తు అధ్యయన వేత్తలు, రుద్రమకోట ప్రాంతంను సంద ర్శించారు. ఈ సందర్భంగా అనేక ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఉత్తర భారతదేశానికి, దక్షిణ భారతదేశానికి అనుసంధానం నాడు ఆనాటి ప్రజలు సంస్కృతి వ్యాపనం, వర్తక వాణిజ్యాల వ్యాప్తికి కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా పలువురు చరిత్రకారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాఖ కమీషనరు వాణీమోహన్ మాట్లాడుతూ గొర్రె తల వున్న టెర్రకోట బొమ్మను బట్టి నాటి ప్రజల జీవన విధానంలో గొర్రెలను కాపాడం కూడా భాగమేనని పేర్కొన్నారు. నేటికి కూడా ఈ ప్రాంత ప్రజలు అధిక శాతం గొర్రెల కాపరిగాను తమ జీవనంను గడుపుతున్నారని పేర్కొన్నారు. నలువు, ఎరువు నగడిసి కుండలను తయారు చేసి వాడటంలో దిట్ట అయిన వీరు వీరి సమాధులలో అధిక శాతం మట్టితో తయారు చేసిన గృహ ఉపయోగకార వస్తువులను మట్టి పళ్ళెములు, చిన్న చిన్న చెంబులు, ఇతర వస్తువులు కనిపిస్తున్నాయన్నారు. అదే సమయంలో ఆర్థికరంగం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి ఇనుముతో తయారుచేసిన వస్తువులు, వర్తక వాణిజ్యంలో అధిక భూమిక పోషించిన నాటి విలువైన రాళ్ళు, బిడ్స్ ఇదే సమాధులలో కనిపించాయన్నారు.

ఎఐఎఫ్‌డివై రెండవ అఖిల భారత మహాసభలు



సూర్య వరంగల్ అర్బన్ ప్రతినిది : పంజాబ్ రాష్ట్రంలోని సంగ్రూర్ పట్టణంలో జరుగబోవు మహా సభలకు తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల నుండి 65 మంది ప్రతి నిధులు హాజరవుతున్నారు. ఉమ్మడి 5 జిల్లాల నుండి 35 మంది తరలివెళ్ళారు. 23, 24, 25 తేదీ లలో ఈ మహాసభలు జరుగును. 23న శహీద్ భగత్‌సింగ్ 87వ వర్ధంతి పునస్కరించుకొని, భారీ ప్రద ర్శన, బహిరంగ సభ జరుగును. ఈ సందర్భంగా ఎఐఎఫ్‌డివై తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యువజన సమస్యల పై దేశ వ్యాప్తంగా సమరశీల పోరాటాలు చేయాలని కార్యక్రమాల రూపకల్పన చేయబడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వనం సుధాకర్, కేంద్ర నాయకులు గాదగొని రవి, డొలె రామరావు, నడిపెల్లి ప్రవీణ్‌రావు, గోపిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డులో దొరికిన తుపాకి

ఆలస్యంగా మీడియాకు తెలిపిన సివిఎస్ఓ



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నాడు ఎక్కడ అలజడులు జరిగినా ఇబ్బందులు పడతామనుకున్నారో గాని టిటిడి అధికారులు దాదావు 24 గంటలపాటు గోప్యత పాటించి ముఖ్యమంత్రి పర్యటన ముగిసిన అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. తిరుమలకు వచ్చే ఘాట్‌రోడ్డు 5వ కిలోమీటరు వద్ద పిస్టల్ దొరికిందని తేల్చిచెప్పారు. అయితే ఇద్దరు సులభ్ కార్మికులు ఈ తుపాకిని గుర్తించారని తెలిపారు. బుధవారం సివిఎస్ఓ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సివిఎస్ఓ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఆరు గన్‌లను పట్టుకున్నామని చెప్పారు. అదేవిధంగా ఎయిర్‌పోర్టు తరహాలో తిరుమలకు భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల చివరికి మొదటి విడత ఆధునిక సిసి కెమెరాల ఏర్పాటు పూర్తి చేస్తామని వెల్లడించారు.

సిఎంకు తిరుమల సమస్యపై వినతి



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమలలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి.కె.రాయల ఏపి సిఎం నారా చంద్రబాబు నాయుడుకు వినతిపత్రం అందజేశారు. బుధవారం ఉదయం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముఖ్యమంత్రిని కలిసి టిడిపి హయాంలో ఇచ్చిన జిఓ 337/2004 నెంబరు ప్రకారం దుకాణాలు, బాలాజీనగర్, నివాస గృహాలు పేర్లు మార్పులు అమలు అలాగే మాస్టర్‌ప్లాన్ అమలులో భాగంగా నివాస గృహాలు, దుకాణాలు కోల్పోయిన వారికి లైసెన్సులు కేటాయించాలశ్రీని, ఆర్‌బిఐ నివాస గృహాల సమస్యలు పరిష్కరించాలని తదితర సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం రూపంలో స్థానిక సంక్షేమ సంఘం తరవున అధ్యక్షుడు వినతిపత్రం సమర్పించారు.

ప్రత్యేక హోదా సాధన కోసం జాతీయ రహదారి దిగ్బంధం

విజయవాడ, సూర్య బ్యూరో : ప్రత్యేకహోదా సాధన, విభజన హామీల అమలు కోసం సాగుతున్న ఉద్యమానికి మరింత పదునుపెట్టే లక్ష్యంతో రాష్ట్ర వ్యాపితంగా జాతీయ రహదారుల దిగ్బంధనం జరగనుందని, దీనిలో భాగంగా నగరంలో 22వ తేదీ గురువారం ఉదయం 10.30 గంటలకు కనకదుర్గ వారధి వద్ద జాతీయ రహదారి దిగ్బంధనం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని విపక్షపార్టీలు, ప్రజలు భాగస్వాములు కావాలని సి.పి.ఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్, సి.పి.ఎం సిటీ కో ఆర్డినేటర్ డి.కాశీనాథ్ కోరారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రత్యేకహోదా అంశంలో పార్లమెంట్‌లో పెట్టిన అవిశ్వాస తీర్మానం పై చర్చ పెట్టకుండా టిఆర్ఎస్, అన్నాడిఎంకె ఎం.పిలతో నిరసనలు చేయిస్తూ బి.జె.పి ప్రభుత్వం డ్రామాలాడుతుందని మండిపడ్డారు. అవిశ్వాసానికి ఇతర పార్టీల ఎం.పి.లు కూడా మద్ధతు తెలపడంతో భయపడుతున్న బి.జె.పి మాటిమాటికి పార్లమెంట్‌ను వాయిదా వేస్తూ పలాయన వాదం చేపట్టిందని విమర్శించారు. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్‌లకు చిత్తశుద్ధి ఉంటే అవిశ్వాస తీర్మానంపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వకుంటే ఆంధ్ర ప్రజానీకం బిజెపిని బంగాళఖాతంలో కలిపేస్తారని హెచ్చరించారు. వారధివద్ద జరుగనున్న జాతీయ రహదారి దిగ్బంధనం కార్యక్రమంలో ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన సమితి, సిపిఐ, సిపిఎంతోపాటు కాంగ్రెస్ పార్టీ, వైఎస్ఆర్ సిపి, జనసేన, లోక్‌సత్తా, ఆమ్‌ఆద్మీ తదితర రాజకీయ పక్షాలు పాల్గొంటాయని తెలిపారు. అన్నివర్గాల ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయ కాముకులు ఈ కార్యక్రమంలో పాల్గొని పార్లమెంట్ దద్దరిల్లేలా నిరసన తెలపాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయకార్యదర్శి జి. కోటేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు పల్లా సూర్యారావు, శ్రీనివాస్, సిపిఎం సెంట్రల్ కమిటీ కార్యదర్శి డి.విష్ణువర్ధన్ పాల్గొన్నారు.



నెల్లూరుకు అంతర్ వలయం

- నగరానికి అంతర్ వలయం
- డీపీఆర్‌కు సన్నాహాలు
- నుడా ఏర్పాటు తర్వాత మొదటి అడుగు

(నెల్లూరు సూర్య ప్రత్యేక ప్రతినిధి) : నెల్లూరు నగరానికి పట్టణీకరణ సొబగులు అద్దటానికి కసరత్తు మొదలైంది. నగర పరిధిని విస్తరించటానికి వీలుగా అంతరవలయ రహదారిని నిర్మించాలన్న ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. నుడా ఏర్పాటు తర్వాత నగర విస్తరణ ప్రణాళికలు ముమ్మరం అయ్యాయి. ఇందులో భాగంగా నగరం చుట్టూ అంతరవలయ రహదారి నిర్మించాలని ప్రతిపాదించారు. నగరంలో రద్దీ నియంత్రణ, నగర పరిధి విస్తరణకు ఆస్కారం ఉండటంతో అందుకు అనుగుణంగా ప్రణాళికలను నెల్లూరు పట్టణాభివ ద్ధి సంస్థ(నుడా) తయారు చేసింది. అంతరవలయ రహదారి నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాల నివేదిక (డీపీఆర్) తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రూ. కోటి వరకు ఖర్చు అవుతుందని అంచనా. జిల్లాతో పాటు పొరుగునే ఉన్న చిత్తూరు జిల్లా పరిధిలోని మండలాలు కలుపుకుని మొత్తం 1,644.17 చ.కి.మీల పరిధి ఉంది. ఇందులో అయిదు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థ కలిపి 156 గ్రామాలు నుడా పరిధిలో ఉన్నాయి. 21 మండలాల పరిధిలోని గ్రామాలు నుడాలో కలిపారు.



మొదటి ప్రణాళిక...

నుడా ఏర్పాటైన తర్వాత చిన్నచిన్న పార్కుల అభివృద్ధి చేస్తున్నారు. ప్రధానంగా నెల్లూరు నగరం చుట్టూ అంతరవలయ రహదారి ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చారు. ఇటీవల జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనటానికి సీఎం జిల్లాకు వచ్చిన సమయంలో అంతర్‌వలయ రహదారి గురించి ప్రస్తావించారు. దీంతో పనులను వెంటనే ప్రారంభించటానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనికి కనీసం రూ.180 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. నుడా ఖర్చు తగ్గించుకునే యత్నాలు రహదారి మొత్తం నుడా నిధు లను వెచ్చించి చేసే కంటే ప్రత్యామ్నాయంగా జాతీయ రహదారుల శాఖను ఇందులో భాగస్వామ్యం చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. దీనివల్ల నుడాపై సుమారు 70-80 కోట్ల ఆర్థిక భారం తగ్గుతుందన్నది ఆలోచన. ప్రస్తుతం జాతీయ రహదారి 565 పనులు దాదావు పూర్తయ్యాయి. ఇప్పటికే అందు బాటులో ఉన్న జాతీయ రహదారి 16 జిల్లా నుంచే వెళ్తుంది. దీంతో విజయవాడ వైపు నుంచి కడప వెళ్లాల్సిన వాహనాలు ప్రస్తుతం నగరంలోకి వచ్చి.. మళ్లీ బుచ్చి మీదుగా కడప వైపు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది.


నేరుగా విజయవాడవైపు, చెన్నై వైపు వెళ్లే వాహనాలు సైతం నగరంలోకి రాకుండా అంతరవలయ రహదారి ఏర్పాటు చేస్తే నగరంపై వాహనాల రద్దీ తగ్గే అవకాశం ఉంటుంది. సాలుచింతల నుంచి నార్తురాజుపాలెం వైపు వెళ్లే విధంగా రోడ్డు నిర్మాణం ఉంటే రెండు జాతీయరహదారులు అనుసంధానం కావటానికి ఆస్కారం ఉంది. దీంతో విజయవాడ, చెన్నై, కడప ప్రాంతాలకు వెళ్లే భారీ వాహనాలు నగరంలోకి రాకుండా నేరుగా జాతీయరహదారి నుంచే వెళ్లటానికి ఆస్కారం ఉంటుంది. దీనికోసం భూసేకరణ చేసి అప్పగిస్తే సరిపోతుంది. దీనికి రూ.70 కోట్ల వరకు ఖర్చు అవుతుంది. నగరానికి తూర్పు వైపు ప్రాంతాలను కలపటానికి వెంకటాచలం నుంచి అంతరవలయ రహదారి నిర్మించాలన్న ఆలోచనలో ఉన్నారు. దీనికి కనీసం రూ. 100 కోట్ల వరకు ఖర్చు అవుతుంది. అంతర వలయ రహదారి నిర్మాణానికి రైతుల నుంచి లాండ్ పూలింగ్ విధానంలో భూములను సేకరించాలని ప్రతిపాదించారు. దీనిపై ప్రభుత్వ అనుతి కోసం పంపారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చే పుటికి డీపీఆర్‌లు సిద్ధంగా ఉంటే భూ సేకరణ ప్రక్రియను ప్రారంభించాలన్న ఆలోచనలో ఉన్నారు.



నుడాకు ప్రభుత్వ నిధులు

నుడాకు రూ.10 కోట్ల మొత్తాన్ని విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నుడాలో వివిధ అభివ ద్ధి కార్యక్రమాల కోసం రూ.100 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం గతంలో ప్రకటించినా అందులో రూ.40 కోట్లను మాత్రమే విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రతి మూడు నెలలకు రూ.10 కోట్ల వంతున విడుదల చేయాల్సి ఉంది. ఇందులో భాగంగా 2017-18 ఆర్థిక సంవత్సరం చివరి మూడు నెలలకు రూ.10 కోట్ల మొత్తాన్ని నుడాలో అభివ ద్ధి పనులకు వినియోగించటానికి వీలుగా ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం నుడా పాలనా వ్యవహారాల కోసం రూ. 10 కోట్ల మొత్తాన్ని మార్చి నెలాఖరు లోగా విడుదల చేయించుకోవాల్సి ఉంది. ఇలా వచ్చిన నిధులతో ఎలాంటి పనులను చేపట్టాలనే దానిపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు నుడా వీసీ ఢిల్లీ రావు చెప్పారు. ఆయన మాట్లాడుతూ నగరీకరణను వేగవంతం చేయటానికి వివిధ ప్రాజెక్టులను నుడా తయారు చేస్తోందన్నారు. నిధుల అందుబాటు భూములు ఆధారంగా ప్రణాళికలను వేగవంతం చేస్తామన్నారు. వివిధ రాష్ట్రాల్లో, పట్టణాభివృద్ధి సంస్థలు చేపట్టిన వినూత్న పథకాల గురించి అధ్యయనం చేశామని, వాటి ఆధారంగా ఇక్కడ కూడా ప్రణాళికలకు రూపకల్పన చేయనున్నట్లు చెప్పారు.

జాతీయ రహదారుల దిగ్బంధం విజయవంతం చేయాలి



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం ఈ నెల 22న జాతీయ రహదారుల దిగ్బందం కార్యక్రమాని రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ శ్రేణులు, విద్యార్థి యువజన నాయకులు, మేధావులు, న్యాయవాదులు, కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.రఘువీరా రెడ్డి పిలువునిచ్చారు. ఈమేరకు ఏపిసిసి రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాలో జాతీయ రహదారుల దిగ్బందం కార్యక్రమాని 22 మార్చి 2018 ఉదయం 10 గంటల నుంచి 12 గంటల మధ్య నిర్వహించాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీల సాధన సమితి చేపట్టే జాతీయ రహదారుల దిగ్బందనంకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పూర్తి మద్దతు పలికిందన్నారు. కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలు జాతీయ రహదారుల దిగ్బందన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రఘువీరారెడ్డి పిలువునిచ్చారు.

గాండ్ల కమ్యూనిటీ వారు అన్యథా భావించవద్దు



ఎంఎల్‌సి సోము వీర్రాజు

విజయవాడ, సూర్య బ్యూరో : నేను ఈ మధ్య కాలంలో కవున్స్ సమావేశంలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేయుచున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లో కొందరు సినిమా నటులు, రాజకీయ ప్రముఖులు ప్రధాన మంత్రి మోడీని అవమానిస్తున్న సందర్భంలో నేను నిమ్న వర్గాలు గాండ్ల కులం అనే మాటను, ఈ మధ్య కాలం గుజరాత్ ఎన్నికలలో మణిశంఖర్ అయ్యర్ వినియోగించిన సీచ కులం అనేమాటనే నా మనస్సులో ఉన్న సందర్భంగా, నేను నీచకులం అనే మాటను వినియోగించడం జరిగినది సభ్యులు అభ్యంతరం తెలుపడంతో నేను ఆమాటను వెనక్కి తీసుకుంటున్నాను అని చైర్మన్‌కి తెలియజేయడం జరిగింది. అయినప్పటికి గాండ్ల కమ్యూనీటి వారిని ఈ మాటలతో గాయపరచినందుకు అన్యదా భావించవద్దు అని కోరుకుంటున్నాను. మీ మనస్సు బాధపడిన యెడల క్షమించమని అభ్యర్థిస్తున్నానని బుధవారం ఎం.ఎల్.సి సోమువీర్రాజు ఓ ప్రకటన విడుదల చేశారు.

రానున్న ఆర్థిక సంవత్సరంలో

6.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యం

వైజాగ్ స్టీల్ ప్లాంట్ సిఎండి పి.మధుసూదన్



విజయవాడ, సూర్య బ్యూరో : రానున్న ఆర్థిక సంవత్సరంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ 6.3 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయనున్నట్లు సంస్థ చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.మధుసూధన్ తెలిపారు. నగరంలో బుధవారం నిర్వహించిన వినియోగదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మరికొన్ని రోజుల్లో ముగియనుందని ఈ సంవత్సరానికి సంబంధించి 5 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. మొదటిసారిగా సంస్థ అత్యధిక ఉత్పత్తిని సాధించినట్లు తెలిపారు. అలాగే సేల్స్ టర్నోవర్ కూడా మంచి స్థాయిలో ఉన్నామన్నారు. 16వేల కోట్ల టర్నోవర్ సాధించామని గత ఏడాదితో పోల్చితే 35 శాతం ఎక్కువగా గ్రోత్ పెరిగినట్లు తెలిపారు. నూతన రాజధానిప్రాంతం విజయవాడ పరిసర ప్రాంతమైన గన్నవరంలో నూతన శాఖను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం విజయవాడ రీజియన్ ప్రధానమైన మార్కెట్‌గా సంస్థ ముందుకు వెళుతున్నామని తెలిపారు. గత ఏడాదే స్టాక్ యార్డును విజయవాడ నగరంలో ప్రారంభించామని ఇప్పటివరకు లక్షా 40వేల టన్నుల వ్యాపార కార్యకలాపా లను నిర్వహించినట్లు తెలిపారు. 1991లో ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభమైందని తెలిపారు. ప్రస్తుతం ప్లాంట్ ఆధునీకరణకు సంబంధించి సుమారు 4 వేల కోట్ల రూపాయలతో పనులను చేపట్టినట్లు తెలిపారు. ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం పెంపొందించే విధంగా ఆధునీకరణ చేస్తున్నామని తెలియచేశారు. త్వరలో గౌహతిలోసేల్స్ అవుట్‌లెట్‌ను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ విజయవాడ రాజధాని ప్రాంతంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వాన్ని 25 ఎకరాలు స్థలం కేటాయించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ కమర్షియల్ విభాగం డైరెక్టర్ పి.రే చౌదరి, ఎపి రీజనల్ మేనేజర్ దేశికచర్ పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.


యూనివర్శిటీలను బలోపేతం చేసేందుకు పోస్టుల భర్తీ

- 1109 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ
- మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రంలోని 1980 తరువాత ఏ యూనివర్శీటీలలో పోస్టుల భర్తీ జరగలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో 14 యూనివర్శిటీల పరిధిలోని 1109 ఆసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ ప్రక్రియకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఎపిపిఎస్‌సి ద్వారా ఆసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నిర్వహించే స్క్రీనింగ్ టెస్ట్ వివరాల షెడ్యూల్‌ను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ యూనివర్శిటీలలో ఆసిస్టెంట్ ప్రొపెసర్ల పోస్టుల భర్తీ కోసం ఐదుగురు మాజీ వైస్ ఛాన్సలర్స్‌తో కూడిన హైపవర్ కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఆ కమిటీ చైర్మన్‌గా ప్రొఫెసర్ సి.వి రాఘవులు, సభ్యులుగా ప్రొఫెసర్ సి.ఆర్ విశ్వేశ్వరరావు, ఆర్ మాధవి, ఎ.రామారావు, వి.వెంకయ్యలు వ్యవహరించారన్నారు. ఆగష్టు 10, 2015 నాటి ఉన్నత విద్యాసంస్థలు మరియు నిర్వహణ సామర్థ్యం నియమావళి మేరకు రేషనలైజేషన్ విధానంలో పోస్టుల భర్తీకి కమిటీ సిఫార్సు చేయడం జరిగిందన్నారు. కమిటీ రాష్ట్రంలోని వివిధ యూనివర్శిటీలలో గల 465 డిపార్ట్‌మెంట్లు, 560 కోర్సులను పరిశీలించడం జరిగిందన్నారు. కమిటీ తమ పరిశీలనలో మొత్తం 3 క్యాటగిరిలలో మొత్తం 1711 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వీటిలో 1385 పోస్టుల భర్తీకి సిఫార్సు చేయడం జరిగిందన్నారు. యూనివర్శిటీల నిర్వహణకు కావలసిన కనీస స్థాయి ప్రమాణాల మేరకు పోస్టుల భర్తీ ద్వారా కోర్సుల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా 2015 అక్టోబర్ 31న సమగ్ర నివేదికను సమర్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 14 యూనివర్శిటీల పరిధిలో 3,259 పోస్టులు మంజూరై ఉన్నాయని, వాటిలో 1554 పోస్టులు (48 శాతం) భర్తీ కాబడి ఉన్నాయన్నారు. ఇంకా ఖాళీగా ఉన్న 1117 పోస్టులలో ఫేజ్1 ద్వారా 846, ఫేజ్2 ద్వారా 263 పోస్టుల కోసం ప్రస్తుతం స్క్రీనింగ్ టెస్ట్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ స్క్రీనింగ్ టెస్ట్ ఎపిపిఎస్‌సీ ద్వారా నిర్వహించాలని వైస్‌ఛాన్సలర్స్‌ల సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు. దానికి కారణం గతంలో వివిధ యూనివర్శిటీలలో పోస్టుల భర్తీలలో జరిగిన అవకతవకలు కారణంగా భర్తీ ప్రక్రియను ఎపి పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు అప్పజెప్పడం జరిగిందన్నారు. అంతే తప్ప యూనివర్శిటీల ఆటానమస్‌లో జోక్యం చేసుకునే ఉద్ధేశ్యం కాదని, పోస్టుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ విధానాన్ని అన్‌లైన్ ప్రక్రియ ద్వారా నిర్వహించాలని ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆఫ్ యూనివర్శిటీస్ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. హైపవర్ కమిటీ సిఫార్సుల మేరకు బోధనా పోస్టులను 2017 జున్,30 నాటికి భర్తీ చేయవలసి ఉందని, యూనివర్శిటీల పరిధిలోని ఆసిస్టెంట్ ప్రొపెసర్ పోస్టుల భర్తీ 2018 జనవరికి పూర్తి చేయాలని సిఫార్సు చేయడం జరిగిందన్నారు. స్క్రీనింగ్ టెస్ట్ కోసం వివిధ యూనివర్శిటీలలో 76,356 ధరఖాస్తులు రావడం జరిగిందన్నారు. విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీకి 19,500, తిరుపతి ఎస్వీయూ 14,278, అనంతవురం జెఎన్‌టియూ11,193, ఎ.ఎన్.యూ గుంటూరు6,626, శ్రీకృష్ణదేవరాయ అనంతవురం 6306, డా.అంబేద్కర్ యూనివర్శిటీ శ్రీకాకుళం 2968, కర్నూలు రాయలసీమ యూనివర్శిటీ 2690, రాజ మహేంద్రవరం ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ 2586, కాకినాడ జెఎన్‌టి యూ 2560, విక్రమ సింహపూరి నెల్లూరు2490, యోగి వేమన యూనివర్శిటీ, కడప2379, మచిలీపట్నం కృష్ణా యూనివర్శిటీ, 1363, తిరుపతి శ్రీ పద్మావతి మహిళా యూనివర్శిటీ, 761, కుప్పం ద్రవిడ యూనివర్శిటికి 656 ధరఖాస్తులు ఆసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు ధరఖాస్తులు వచ్చాయన్నారు. స్క్రీనింగ్ టెస్ట్ పరిక్షలు ఎపిపిఎస్‌సి ద్వారా ఏప్రియల్ 9 నుండి 13 వరకు 11 కేంద్రాలలో (అనంతవురం, గుంటూరు, హైదరాబాద్, కడప, కర్నూలు, నెల్లూరు, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం) పేపర్1 లో టిచింగ్ అండ్ రిసెర్ యాప్టిట్యూడ్ టెస్ట్‌ను అందరికి కామన్‌గా నిర్వహిస్తామన్నారు. పేపర్2 ను ఏప్రియల్ 10 వ తేది నుంచి ఉ.9.30 నుండి 12.30 గంటల వరకు 13వ తేది వరకు ఆయా సబ్జెక్ట్‌లలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ హాల్‌టిక్కెట్లను మార్చి 25 నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చన్నారు. ఆసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఒక్కొక పోస్టుకు 69 ధరఖాస్తులు యావరేజ్‌గా వచ్చాయన్మారు.



రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అత్యధికంగా బడ్జెట్‌లో 25003 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. అన్ని యూనివర్శిటీలను బలోపేతం చేసేందుకు పోస్టుల భర్తీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వ విద్యాలయాలు నాక్ అక్రిడి టేషన్ పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. యూనివర్శిటీల మధ్య ఆరోగ్యకరమైన వాతావరణం ఉండే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అన్ని పరీక్షలను అన్‌లైన్‌లో నిర్వహిస్తూ పారదర్శకానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు.



పశ్చిమ ప్రాంత రైతులను ఆదుకోవాలి


అమరావతి, సూర్యప్రధాన ప్రతినిధి : జిల్లాలో బత్తాయి, నిమ్మ పంట రైతులకు మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని కనిగిరి శాసన సభ్యులు కదిరి బాబురావు స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే కదిరిబాబు రైతుల సమస్యలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో ఎక్కువ శాతం పండ్ల తోటలపై ఆదారపడి జీవిస్తుంటా రన్నారు. ఎక్కువ శాతం పశ్చిమ ప్రాంతం అయిన కనిగిరి, యర్రగొండపాలెం, మార్కాపురం, గిద్ద లూరు నియోజకర్గాల పరిధిలో నిమ్మ, బత్తాయి పంటలు ఎక్కువ శాతం పండిస్తారన్నారు. గత మూడేళ్ళ నుంచి సరైన వర్షాభావం లేకపోవడంతో పండ్ల తోటలు ఎక్కువ శాతం ఎండి పోయి తీవ్ర నష్టాలు మూటగట్టుకున్నారన్నారు. చేతికందిన పంటకేమి మార్కెట్‌లో గిట్టుబాటు ధర ఎక్కిరిస్తోం దని పేర్కొన్నారు. గత మూడేళ్ల నుంచి తీవ్ర నష్టాలు మూట కట్టుకున్న బత్తాయి, నిమ్మ పంటలకు మద్దతు ధర కల్పించి ప్రభుత్వం అన్నీ విధాలుగా ఆదుకోవాలన్నారు.

అదే విధంగా పశ్చిమ ప్రాంతంలో ఫుడ్ ప్లాసిసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేత యూనిట్లు ఏర్పాటు చేసి నడిపించమని ఆదేశాలు ఉన్నా...ప్రైవేటు వ్యక్తులు ఎవ్వరు ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే కదిరి బాబురావు సభ దృష్టికి తీసుకెళ్లారు.


రాష్ట్ర ప్రభుత్వమే పశ్చిమ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, పశ్చిమ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే కదిరి బాబురావు అసెంబ్లీ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు.

అంతా ఒక్కటై కదలండి

విద్యార్థుల పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులూ కలగనివ్వం : సీపీఐ




విజయవాడ, సూర్యబ్యూరో : మనదంతా ఒకటే వాయిస్ కావాలి. ఆ విషయం కేంద్రానికి తెలిసేలా, వారి కూసాలు కదిలేలా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక హోదా, విభజనాంశాల అమలుకోసం జరిగే జాతీయ రహదారుల దిగ్బంధనం కార్యక్రమానికి పార్టీల కతీతంగా ప్రజలంతా ఉప్పెనలా తరలి రావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావులు పిలువునిచ్చారు. విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు జరుగు తున్నందున వారికి ఎటువంటి ఇబ్బందుల్లేకుండా ఉదయం 10 నుండి 12 గంటల వరకు మాత్రమే రహదారుల దిగ్బంధనం కార్యక్రమం చేపడు తున్నా మని తెలిపారు. అందువల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళనలకు గురికావద్దని కోరారు. అవిశ్వాస తీర్మానం సైతం నాలుగు రోజులుగా చర్చకు రాకుండా అడ్డుకుంటున్నారని, ఇందుకోసం తెలంగాణా సీఎం కేసీఆర్ సైంధవ పాత్ర పోషిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ప్రధాని మోడీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న టీడీపీ ఆరోపణలపై ప్రశ్నించగా అది కేవలం తెలుగుదేశం నేతలు కలవరపాటుకి గురికావడం తప్ప అందులో విషయం ఏమీ లేదన్నారు. సీపీఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విభజనాంశాల అమలు, ప్రత్యేక దా సాధన పట్ల టీడీపీకి ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా రహదారుల దిగ్బంధనం కార్యక్రమం జయప్రదానికి సహకరించాలని కోరారు.





తిరుమలలో స్వామివారిని దర్శించుకుని వెంగమాంబ అన్నదాన సముదాయంలో భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తూ అక్కడే అల్పాహారం తింటున్న ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులు

సురక్షిత మంచినీటి సరఫరాపై ప్రభుత్వం దృష్టి సారించాలి



విజయవాడ, సూర్య బ్యూరో : గుంటూరు నగరంలో మంచినీటి సరఫరా ప్రమాదకర పరిస్థితిలో ఉందని, తక్షణమే తెలుగుదేశం ప్రభుత్వం సురక్షిత మంచినీటి సరఫరాపై దృష్టి సారించాలని, అతిసార మృతుల కుటుంబాలకు అదుకోవాలని, వారికి 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి డిమాండ్ చేశారు. అతిసార వల్ల 15మందికి పైగా మృత్యవాత పడినా ఇప్పటివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నగరంలో పర్యటించలేదని, మృతుల కుటుంబాలను ఓదార్చ లేదన్నారు. గుంటూరు నగరంలో దశాబ్దాల కాలం నాటి పైపులను తక్షణమే తొలగించి వాటి స్థానే నూతన పైపులైన్లను ఏర్పాటు చేయాలని రఘువీరారెడ్డి డిమాండ్ చేశారు. మంచినీటి పైపుల లీకేజిల నివారణపై రాష్ట్రవ్యాప్తంగా చర్యలు చేపట్టాలని సూచించారు. వందలాది మంది తీవ్ర అస్వస్థతకు గురై ఇంకా ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు అన్నారు ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో 641 మంది బాధితులను గుర్తించిన్నట్లు జిల్లా మంత్రి పుల్లారావు ప్రకటించారు అంటే పరిస్థితి తీవ్రత విధితమవు తుందన్నారు. ఈ అంశంపై శాసనసభలో మాట్లాడిన మున్సిపల్‌శాఖా మంత్రి ఆ నేరాన్ని ఉద్యోగ బృందంపై నెట్టేసి చేతులు దులువుకోవడం అమానవీయం అన్నారు. సమర్థవంతమైన పాలనను అందిస్తామని, అందుకు అధునాతన టెక్నాలజీని ఉపయోగిస్తున్నామని "డ్యాష్‌బోర్డు, రియల్‌టైమ్ గవర్నెన్స్" లాంటి మాటలె చెప్పే టిడిపి ప్రభుత్వ పెద్దలు ఇందుకు బాధ్యత తీసుకోవడానికి నిరాకరించడం క్షంతవ్యం కాదు అన్నారు. ఒక రైలు ప్రమాదం జరిగితే తన మంత్రి పదవికి రాజీనామ చేసిన లాల్‌బహదూర్ శాస్త్రి ఔన్నత్యాన్ని గురించి ఈనాటికి చెప్పుకుంటున్నాం. నిరంతర ఆదర్శాలు వల్లే వేస్తూ, పాలనా దక్షులమని జబ్బలు చర్చుకునే సీఎం, మంత్రులకు ఈ విషయం మాత్రం గుర్తుకు రావడంలేదని ఎద్దేవా చేశారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని, ప్రజా సంక్షేమానికి ఉపయోగించాలి తప్ప పాలకుల సొంత డబ్బా కొట్టుకోవడానికి కాదని సూచించారు. దేశంలో అతిసార ప్రబలుతున్న రాష్ట్రాల్లో మన రాష్ట్రం రెండోవదిగా ఉండటం బాధాకరం అన్నారు. కేంద్రప్రభుత్వం విడుదల చేసిన నేషనల్ హెల్త్ ప్రొఫైల్ పరిశీలిస్తే మన రాష్ట్రం ఎంత దయనీయ పరిస్థితిలో ఉందో అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా టిడిపి ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా మంచినీటి పైప్‌లైన్ లీకేజిలపై చర్యలు చేపట్టాలని, సురక్షిత మంచినీటి సరఫరాపై ప్రభుత్వం దృష్టి సారించాలని రఘువీరారెడ్డి సూచించారు.


సూర్య
కలర్స్
LIFE IS A RAINBOW
features@su
సూర్య
హైదరాబాద్
గురువారం
22 మార్చి 2018



శ్రుతిలయల రాజా...
ఇళయ రాజా








ఒక్కటా.. రెండా... వెయ్యికి పైగా చిత్రాలు.. 6 వేలకు పైగా పాటల కు స్వరాలు అందించిన మ్యూజిక్ మాస్ట్రో ఇళయరాజా. అత్యున్నత పద్మ పురస్కారాలు అందుకున్నా అదే విధేయత, అనుకువ ప్రదర్శించే మహోన్నత సినీ సంగీత దర్శకుడు. సాధారణ కుటుంబంలో పుట్టి పాటలే ప్రాణంగా, సంగీతమే ప్రపంచంగా, అంచెలంచెలుగా సినీ సంగీతంలో తనకంటూ ప్రత్యేక స్థానం నిలుపుకుంటూ అత్యున్నత స్థానానికి ఎదిగిన ఇళయరాజా సంగీతం అనితర సాధ్యం...ఆయన పాట మృదు మధుర శ్రవణా వినోదం.. సంప్రదాయ, పాశ్చాత్య సంగీతాలను మేళవించి సృష్టించిన బాణీలు అపూర్వం. ఓ సాధారణ వాద్య కళాకారుడిగా జీవితం ప్రారంభించిన ఇళయరాజా సంగీత దర్శకుడిగా సాధించిన విజయాలు అనిర్వచనీయ అనుభూతి కలిగించేవే. నేటికీ ఆయన పాటలు అతి మధురాలు. అనితరసాధ్యాలు

ఒకటా రెండా.. వేల పాటలు ఇళయరాజా సంగీతంలో ప్రాణం పోసుకున్నా యి. కొన్ని పాటలు ఆయన కోసమే పుట్టాయా.. అన్నంతగా మైమరపిం చాయి. ఇళయారాజా.. సంగీతంలోనే జ్ఞాని. ఈయన స్వరాలు మ్యూజిక్ ప్రియుల్ని సమ్మో హితుల్ని చేస్తాయి. ఇళయరాజా బాణీలకు పులకించని రాగంలేదు. ఆ రాగాలకు తరించని గీతం లేదు.. ఆ గీతాల్ని విని పరవశించని మృదయమే లేదు. వెయ్యికి పైగా చిత్రాలు... 6 వేలకు పైగా పాటలకు స్వరాలు... లెక్కలేనన్ని అవార్డులు... కోట్ల మంది సంగీతాభిమానుల నీరాజనాలు... వీటన్నిటినీ మించి సంగీ తానికి ఇళయరాజా చేసిన సేవలకుగాను కేంద్రం పద్మవిభూషణ్ అవార్డు అందుకున్న సినీ సంగీత దర్శకుడు.



పేద కుటుంబం నుంచి వచ్చిన ఇళయరాజా

ఇళయరాజా చాలా పేద కుటుంబం నుంచి వచ్చినవారు. తమిళనాడులోని తేని జిల్లాలో పన్నైపురమ్ అనే గ్రామంలో జన్మించారు. తండ్రి రామస్వామి, తల్లి చిన్న తాయమ్మాళ్. తల్లిదండ్రులు ఆయనకు జ్ఞానదేశికన్ అనే పేరు పెట్టారు. ఎటుచూసినా పచ్చని పంట పొలాలు... రైతులు పాడుకునే జానపద పాటలు ఇవే ఇళయరాజాకు సంగీతాన్ని పరిచ యం చేశాయి. రాజయ్య పేరుతో ఇళయరాజా తండ్రి ఆయనను పాఠశాలలో చేర్పిం చారు. అయితే గ్రామస్తులు, స్నేహితులు ఆయనను రాసయ్య అని పిలిచేవారు. 14 ఏళ్ల వయసులో సోదరుడు పావలార్ వరదరాజన్, భారత కమ్యూనిస్ట్ పార్టీ ప్రచారక బృందంలో సంగీతకారుడిగా ఉండేవారు. ఆ సంగీత బృందంతో కలిసి ఇళయరాజా ఊరూరా తిరిగేవాడు.

సంగీత ప్రస్థానం

సంగీతాన్ని వృత్తిగా స్వీకరించి అందులో స్థిరపడాలంటే సరిగమల్లో శిక్షణ అవసరమని గ్రహించి 1968లో మద్రాస్‌కు చేరుకున్నారు. అక్కడ ధనరాజ్ మాస్టర్ వద్ద పలు వాద్యాలను ఉపయోగించ డం నేర్చుకున్నారు. ఇళయరాజా ఒక్క సారిగా సినిమా రంగంలో ధ్రువతారగా ఆయన మెరిసిపోలేదు. చెన్నైలో శుభకార్యాలకు, సభలకు సంగీత ప్రదర్శనలిచ్చే బృందంలో సభ్యునిగా చేరడం ద్వారా తన సంగీత ప్రస్థానాన్ని ప్రారంభించారు. పలు బెంగాలీ సినిమాలకు గిటారిస్టుగా, కీబోర్డు ప్లేయర్‌గా పనిచేశారు. ఆ తరవాత కన్నడ సంగీత దర్శకుడు జి.కె.వెంకటేషన్ దగ్గర సహాయకుడిగా చేరడంతో చలనచిత్ర పరిశ్రమవైపు అడుగులు వేశారు. వెంకటేషన్ దగ్గర దాదావు 200 సినిమాలకు సహాయకుడిగా పనిచేశారు. ఒకపక్క

అప్రతిహత ప్రస్థానం

సహాయకుడిగా పనిచేస్తూనే మరోపక్క సంగీత సాగరంలోని లోతుపాతులను తెలుసుకునే ప్రయత్నం చేశారు. 1976లో పంజు అరుణాచలం అనే తమిళ నిర్మాత అన్నక్కిలి అనే సినిమాకు సంగీతం అందించే అవకాశం ఇవ్వడంతో ఇళయరాజా పూర్తి సంగీత దర్శకుడిగా అవతరించారు. ఇక అక్కడి నుంచి ఇళయ రాజా ప్రస్థానం అప్రతిహతంగా సాగింది. కన్నదాసన్, వాలి, వైరముత్తు, ఒ.ఎన్.వి.కురుప్, శ్రీకూర్మన్ తంపి, వేటూరి సుందరామ్మూర్తి, ఆచార్య ఆత్రేయ, సిరివెన్నెల సీతారామ శాస్త్రి, ఉదయ్‌శంకర్, గుల్జార్ వంటి ఎంతోమంది సుప్రసిద్ధ గీత రచయితలతో ఇళయరాజా కలిసి పనిచేశారు. పలువురు దర్శకులకు ఆయన ఆస్థాన విద్వాంసుడిగా పేరుతెచ్చుకున్నారు. ఎంతోమంది గొప్ప దర్శకుల సినిమాల్లోని ఆయన పాట లు అజరామరం. నేటి యువతరానికీ ఆ పాటలు నిత్యనూతనంగా ఉంటాయనడంలో సందేహం లేదు.

సంగీతానికి ప్రత్యేక గుర్తింపు

ఆయన ఇప్పటివరకూ వేయికి పైగా సినిమాలకు, ఆరున్నర వేలకు పైగా గీతాలకు సంగీతం అందించారు. ఆయన సంగీత సారథ్యంలోనే ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, కె.జె.ఏసుదాసు, కె.ఎస్.చిత్ర, ఎస్.జానకి వంటి ఎంతోమంది గాయకులుగా పేరు తెచ్చుకున్నారు. భారతదేశ ఉత్తమ సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. పాశ్చాత్య సంగీత వాద్యాలతో చేసిన ప్రయోగాలు మంచి పేరు తెచ్చిపెట్టాయి.



జాతీయ చలన చిత్ర పురస్కారాలు

ఇళయరాజా సంగీతం అందించిన నాలుగు చిత్రాలకు ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ చలన చిత్ర పురస్కారాలు లభించాయి. 1984లో సాగరసంగమం, 1986లో సింధుభైరవి, 1989లో రుద్రవీణ, 2009లో పజ్జాస్సి రాజా చిత్రాలకు పురస్కారాలు లభించాయి. ఇవేకాక ఫిలింపేర్ జీవిత సాఫల్య పురస్కా రంతో పాటు తెలుగు చిత్ర పరిశ్రమ ఇచ్చే నంది పురస్కారాలు ఆయనకు దక్కాయి. ఇళయరాజాకు కేరళ ప్రభుత్వం నిశాగాంధీ పురస్కారం అందజేసింది.

వినూత్న ఆలోచన

ఎన్నో ఆణిముత్యాల్లాంటి సాంగ్స్‌కు సంగీతం అందించిన ఇళయరాజా పేరుపై దేశంలో ఎవరిపేరుపై లేనన్నీ వెబ్‌సైట్లు వెలిశాయి. అనధికారికంగా ఉన్న వెబ్‌సైట్లు ఇళయరాజా పేరును ఇష్టమొచ్చినట్లు వాడు కుంటున్నాయట. దీంతో వీటన్నింటికి చెక్ పెట్టాలని నిర్ణయించిన ఇళయరాజా.. తనే ఓ చానెల్ ప్రారంభిస్తే మంచిదనే ఆలోచనకు శ్రీకారం చుట్టారు. . ఇప్పటి వరకూ తాను అందించిన సినీ, ప్రైవేట్ ఆల్బమ్స్ సంగీతం మొత్తాన్ని నేటి తరానికి య్యూట్యూబ్ చానెల్ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. కొన్ని సినీ గీతాలను నాటి దర్శకులు తెరకెక్కించిన తీరుకు భిన్నంగా నేటి తరం వారు ఆయా పాటలకు ఎటువంటి దృశ్యాలను తెరకెక్కిస్తారనే దానిపై పోటీ నిర్వహించనున్నట్లు వివరిం చారు. ఔత్సాహికులు ఇందులో పాల్గొనవచ్చని, గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతి ప్రదానం చేస్తామని ఇళయరాజా చెప్పారు





బాలూతో వివాదం

తాను కంపోజ్ చేసిన పాటలు పాడటానికి వీల్లేదంటూ ఇటీవల ఇళయరాజా కాపీరైట్ యాక్ట్ కింద్ బాలుకు నోటీసులు పంపడం, దీనిపై బాలు ఫేస్ బుక్ వేదికగా స్పందించడం హాట్ టాపిక్ అయింది. ఈ వివాదం సినీ ఇండస్ట్రీ మొత్తాన్ని కదిలిచింది. సినీ పాటలపై ఎవరికి ఎంత హక్కు ఉంటుంది? ఇలా నోటీసులు ఇవ్వడం ఎంత వరకు సమంజసం అనే అంశం గురించి అంతా చర్చించుకున్నా, పలువురు సినీ నటులు ఇరువురి నడుమ రాజీ కుదర్చడంతో వివాదం సమసిపోయింది.





చైనాలో ప్రనుష్క వీరవిహారం చేసేనా?



ఇటీవలకాలంలో భారతీయ సినిమాలకు చైనా అతి పెద్ద మార్కెట్‌గా మారడం తెలిసిందే. ఇండియాలో వంద కోట్లు కూడా దాటని 'సీక్రెట్ సూపర్‌స్టార్' చైనాలో అలవోకగా 800 కోట్లు వసూలు చేసి అందర్నీ నివ్వెరపరిచింది. 'దంగల్, భజరంగీ భాయిజాన్' వంటి చిత్రాలకు కూడా అక్కడ కలెక్షన్ల వర్షం కురిసింది.

ఈ నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా 1600 కోట్లు సాధించి చరిత్ర సృష్టించిన 'బాహుబలి-ది కంక్లూజన్'ని చైనాలో రిలీజ్ చేసేందుకు సర్వ సన్నాహాలు పూర్తయ్యాయి. ఈ చిత్రం చైనాలో కానీ ఎక్కిందా.. ఇక తిరుగుండదు. ప్రనుష్క (ప్రభాస్-అనుష్క) జంటగా నటించిన ఈ చిత్రాన్ని దర్శకధీర రాజమౌళి అసాధారణ రీతిలో తెరకెక్కించడం తెలిసిందే.

అయితే.. 'బాహుబలి-ది బిగినింగ్' చైనాలో పెద్దగా ఆడలేదు. అందువల్ల ఈ రెండో భాగం ఏమేరకు ఆకట్టుకుంటుందనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకంగా ఉంది. సెన్సార్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకొన్న ఈ చిత్రాన్ని అతి త్వరలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

అత్యంత భారీ మెజార్టీతో ప్రేక్షకుల మనసులు గెలుచుకోవడం ఖాయం



నందమూరి కల్యాణ్‌రామ్, కాజల్ అగర్వాల్ హీరో హీరోయిన్లుగా టి.జి.విశ్వప్రసాద్ సమర్పణలో బ్లూ ప్లానెట్ ఎంటర్‌టైన్‌మెంట్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్స్‌పై ఉపేంద్ర మాధవ్ దర్శకత్వంలో కిరణ్‌రెడ్డి- భరత్‌చౌదరి నిర్మించిన చిత్రం 'ఎంఎల్‌ఎ'. ఈ సినిమా మార్చి 23న విడుదలవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో ... శ్రీనువైట్ల, పోసాని, జెమిని కిరణ్. భీమనేని శ్రీనివాసరావు, వి.ఎన్.ఆదిత్య, రవికిషన్. బ్రహ్మానందం, ఎం.ఎల్.కుమార్ చౌదరి, ఎన్.శంకర్. కోన వెంకట్, డి.సురేశ్‌బాబు, వంశీ పైడిపల్లి, అల్లరి నరేష్, రామజోగయ్యశాస్త్రి, కాసర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాత కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. 'బ్లూప్లానెట్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో మా రెండో సినిమా. 'నేనే రాజు నేనే మంత్రి' సమయంలోనే ఉపేంద్రగారు నాకు ఈ కథను చెప్పారు. సినిమాను కళ్లకు కట్టినట్లు నెరేట్ చేశారు. కల్యాణ్‌రామ్‌గారితో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. నిర్మాతల గురించి ఆలోచించే హీరో. చేతికి గాయమైనా కమిట్‌మెంట్‌తో సినిమాను పూర్తి చేశారు. కాజల్ వంటి లక్కీ హీరోయిన్‌తో మరోసారి చేసిన సినిమా ఇది' అన్నారు.

చిత్ర సమర్పకులు టి.జి.విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. "కల్యాణ్‌రామ్‌గారితో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో మరిన్ని సినిమాలను చేయాలనుకుంటున్నాను' అన్నారు.

దర్శకుడు ఉపేంద్ర మాధవ్ మాట్లాడుతూ.. 'దర్శకుడిగా నాకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. సినిమాటోగ్రాఫర్ ప్రసాద్ మూరెళ్లగారు నాకు ఎంతో సపోర్ట్ చేశారు. మణిశర్మ గురించి నేను ఎంత చెప్పినా తక్కువే. సాంగ్స్ ఎంత బాగా చేశారో.. రీరికార్డింగ్ అంత కంటే బాగా చేశారు' అన్నారు. నందమూరి కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ.. 'కథను నమ్ముకుని సినిమాలు తీసే నిర్మాతలంటే నాకు ఎంతో ఇష్టం. అటువంటివారిలో ఈ నిర్మాతలు ముందుంటారు. తప్పకుండా భవిష్యత్‌లో పెద్ద నిర్మాతలవుతారు. పటాస్ విన్నప్పుడు ఎంత ఎగ్జయిట్ అయ్యానో.. ఈ సినిమాకు కూడా అంతే ఎగ్జయిట్ అయ్యాను' అన్నారు. తన తొలి చిత్ర కథానాయకుడు కళ్యాణ్‌రామ్‌తో మరొకసారి నటించే అవకాశం రావడం పట్ల కాజల్ అగర్వాల్ సంతోషం వ్యక్తం చేశారు. అతిథులంతా 'ఎం.ఎల్.ఏ' చిత్రం అత్యంత భారీ మెజార్టీతో ప్రేక్షకుల మనసులు గెలుచుకోవడం ఖాయమన్నారు!!

మహానేతగా మమ్ముట్టి





దివంగత నేత డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి జీవితంపై సినిమా తెరకెక్కుతోందనే విషయం తెలిసిందే. రాజశేఖర్‌రెడ్డి పాత్ర పోషించనున్నారంటూ పలువురు హీరోల పేర్లు వినిపించడం కూడా తెలిసిందే.

వాటిలో ప్రముఖంగా తమిళ హీరో సూర్య పేరు వినిపించింది. వైయస్సార్ ఫ్యామిలీకి చెందిన భారతి సిమెంట్‌కి సూర్య బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న నేపథ్యంలో.. వైయస్సార్ పాత్ర సూర్య చేయనున్నారంటూ వచ్చిన వార్తలు నిజమనే అనుకున్నారంతా.

అయితే తెలుగులోనూ మంచి మార్కెట్ కలిగిన సూర్య తన కెరీర్‌ని రిస్క్‌లో పెట్టుకోవడం ఎందుకనుకున్నారో ఏమో.. ఆ ఆఫర్‌ని సున్నితంగా తిరస్కరించినట్లున్నారు.

తాజా సమాచారం మేరకు మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి ఈ చిత్రంలో నటించనున్నారు. మమ్ముట్టి కూడా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితులే. డైరెక్ట్‌గా తెలుగులోనూ 'స్వాతికిరణం' వంటి సినిమాల్లో నటించారాయన.

వైయస్సార్‌గా మమ్ముట్టి నటించనున్న ఈ చిత్రానికి 'యాత్ర' అనే పేరు పరిశీలిస్తున్నారు. రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఆయన్ని ముఖ్యమంత్రిని చేయడం తెలిసిందే. దాన్ని స్ఫూర్తిగా తీసుకొనే ప్రస్తుతం వైయస్సార్ తనయుడు జగన కూడా గత కొన్ని రోజులుగా పాదయాత్ర చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో పాదయాత్రను పతాక సన్నివేశంగా మలిచి తీర్చిదిద్దనున్న 'యాత్ర' చిత్రానికి మహి వి.రాఘవ దర్శకత్వం దర్శకత్వం వహించనున్నారు. ఈయన ఇంతకు ముందు తాప్సీతో 'ఆనందోబ్రహ్మ' తీసి విజయం సాధించారు. ఇటీవలే కేరళ వెళ్లి మమ్ముట్టిని కలిసిన మహి.. రాజశేఖర్‌రెడ్డి బయోపిక్‌లో నటించేందుకు మమ్ముట్టి సూత్రప్రాయంగా అంగీకరించారని తెలిపారు. ఎన్నికలకు కేవలం సంవత్సరం మాత్రమే టైమున్నందున.. ఈ చిత్రాన్ని అయిదారు నెలల్లోనే పూర్తి చేసి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం!!



విజయం కోసం పంతం

యజ్ఞం, లక్ష్యం, శౌర్యం, లౌక్యం' వంటి సూపర్‌డూపర్ చిత్రాలతో మెప్పించిన టాలీవుడ్ ఎగ్రెసివ్ హీరో గోపీచంద్ కథానాయకుడిగా శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె.,రాధామోహన్ నిర్మిస్తోన్న చిత్రం 'పంతం'. 'ఫర్ ఎ కాజ్' ఉప శీర్షిక. గోపి సరసన మెహరీన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

'బలుపు, పవర్, జై లవకుశ' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలకు స్క్రీన్‌ప్లే అందించిన కె.చక్రవర్తి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం గోపీచంద్‌కి 25వది కావడం విశేషం. ఈ సినిమా ఫస్ట్‌లుక్ విడుదలైంది.

నిర్మాత కె.కె.రాధామోహన్ మాట్లాడుతూ.. 'గోపీ సుందర్ సంగీతం, ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రఫీ సినిమాకు పెద్ద ఎసెట్ అవుతాయి' అన్నారు.

ఈ చిత్రానికి ఆర్ట్ః ఎ.ఎస్.ప్రకాష్, డైలాగ్స్ః రమేష్ రెడ్డి, స్క్రీన్‌ప్లేః కె.చక్రవర్తి, బాబీ (కె.ఎస్.రవీంద్ర), కో-డైరెక్టర్ః బెల్లంకొండ సత్యంబాబు!!

వినోదాన్ని పంచి.. విజయరథంగా మారేందుకు..



నిరూప్ భండారి-అవంతికశెట్టి జంటగా అనూప్ భండారి దర్శకత్వంలో జాలీ హిట్స్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన చిత్రం 'రాజరథం'. అంజు వల్లభనేని, విషు దకప్పదారి, సతీష్ శాస్త్రి, అజయ్‌రెడ్డి గొల్లపల్లి నిర్మాతలు. మార్చి 23న సినిమా విడుదలవుతోంది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సతీశ్ శాస్త్రి మాట్లాడుతూ.. 'యు.ఎస్‌లో డిస్ట్రిబ్యూటర్స్‌గా ఉండి ఎన్నో విజయవంతమైన సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేసిన మా జాలీ హిట్స్ సంస్థ నిర్మాణ రంగంలోకి వచ్చింది. అనూప్ భండారి దర్శకత్వంలో వహించిన ఈ సినిమాలో నిరూప్ భండారి హీరోగా నటించారు. సినిమా మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. అజనీశ్ లోక్‌నాథ్ ఈ సినిమాకు నేపథ్య సంగీతాన్ని అందించారు' అన్నారు.

రామ్‌కుమార్ మాట్లాడుతూ.. 'అందరూ యు.ఎస్‌కు చెందిన నిర్మాతలు. అయితే సినిమా రంగంపై ఉన్న ఆసక్తితో మంచి సినిమాలు చేయాలని వచ్చారు. 'రంగితరంగ' సినిమాతో ప్రూవ్ చేసుకున్న నిరూప్ భండారి హీరోగా అవంతికశెట్టి హీరోయిన్‌గా చేసిన రాజరథంని ఆదరిస్తే.. మరిన్ని కొత్త కాన్సెప్ట్ సినిమాలు వస్తాయి. సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. రెండేళ్ల పాటు యూనిట్ కష్టపడి చేసిన చిత్రమిది. ఇరవై రెండు కోట్ల ఖర్చు పెట్టి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేశాం" అన్నారు. అవంతికశెట్టి మాట్లాడుతూ.. 'ఒక మంచి సినిమాకు ఉండాల్సిన బెస్ట్ క్వాలిటీస్ అన్నీ ఈ సినిమాలో ఉన్నాయి. యూనిట్ అందరం ఎంతో కష్టపడ్డాం. అందరినీ మెప్పించే సినిమా ఇది' అన్నారు.

కమ్ముల మెప్పు పొందిన కథ



ఆనంద్, గోదావరి, హ్యాపీడేస్, లీడర్.. తాజాగా 'ఫిదా' వంటి మెమరబుల్ ఫిలింస్ తీసిన శేఖర్ కమ్ముల.. రేపు విడుదలవుతున్న 'నీది నాది ఒకే కథ' చిత్రం చాలా బాగుందని మెచ్చుకోవడం.. ఇప్పటికే ఆ చిత్రంపై ఉన్న అంచనాలను మరింత పెంచుతోంది.

వేణు ఊడుగులను దర్శకుడిగా పరిచయం చేస్తూ.. శ్రీవిష్ణు-శాంటా టైటస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు దేవిప్రసాద్ మొదటిసారి ఫుల్‌ప్లెడ్జెడ్ క్యారెక్టర్ రోల్ ప్లే చేస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోకి ఫాదర్‌గా నటిస్తున్నారు.

'నీది నాది ఒకే కథ' చిత్రాన్ని చూసిన శేఖర్ కమ్ముల ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయమవతున్న వేణు ఊడుగులపై ప్రశంసల వర్షం కురిపించారు. సినిమా చూస్తున్నంతసేపూ ఒక కొత్త దర్శకుడు తీసిన సినిమా అంటే నమ్మలేకపోయానన్నారు. ఇటీవలకాలంలో తను చూసిన మంచి సినిమాల్లో ఇదకటని ఆయన పేర్కొన్నారు!

వరుణ్ సందేశ్-అర్చనల మర్లపులి వస్తోంది!



సుధాకర్ ఇంపెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్-బోన్ క్రాఫ్ట్ క్రియేషన్స్‌పై డి.నరసింహ సమర్పించిన చిత్రం'మర్లపులి'. వరుణ్ సందేశ్ ప్రత్యేకపాత్రలో, అర్చన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి దర్శకుడు డి రామకృష్ణ. భాను హీరోయిన్. బి.సుధాకర్ రెడ్డి-బి.భవాని శంకర్, ఖమ్మం శ్రీనివాస్ నిర్మాతలు. కొన్ని యదార్ధ సంఘటలన ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం ఈనెల 23న విడుదలవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని చిత్ర బృందం మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఇందులో దర్శకుడు రామకృష్ణ, హీరోయిన్ భాను, కుబుసం శ్రీనాథ్. దేవరాజ్, శిరీష, ప్రశాంత్ కార్తీక్, అనిత ఆలపాటి, విజయ్, శివ కార్తీక్, రమణారెడ్డి తదితరులు పాల్గొని చిత్ర విజయం పట్ల నమ్మకం వ్యక్తం చేశారు!!

క్లాసిక్స్‌ని ఎందుకిలా ఖతమ్ చేస్తున్నారు?



తేజాబ్‌లో 'ఏక్ దో తీన్.. చార్ పాంచ్ ఛే సాత్' పాట ఎంత పాపులరయ్యిందో తెలిసిందే. ఈ పాటలో నర్తించిన మాధురి దీక్షిత్ ఓవర్‌నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. బాలీవుడ్‌లో ఇప్పటికీ ఆల్‌టైమ్ ఫేవరెట్ సాంగ్స్‌లో ఒకటిగా ఉన్న ఈ పాటను 'బాగీ-2' కోసం రీమిక్స్ చేస్తున్నారు.

జాక్విలిన్ ఫెర్నాండెజ్ ఈ పాట చేయబోతోంది. ఇటీవల ఈ పాటకు సంబంధించిన స్టిల్‌ను జాక్విలిన్ తన ఇన్‌స్టాగ్రామ్ ఎకౌంట్‌లో షేర్ చేసుకుంది. ఇది చూసిన 'తేజాబ్' దర్శకుడు ఎన్.చంద్ర తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

'అసలు ఇలాంటి క్లాసిక్స్‌ని టచ్ చేయాలనే ఆలోచన సైతం ఎందుకొస్తుందో నాకు తెలియడం లేదు. వీటిపై చట్టాలు చేయాల్సిన అవసరముంది. మాధురి దీక్షిత్ చేసిన ఈ పాటను.. ముక్కూ మొఖం తెలియని హీరోయిన్ ఎవరో చేయడమేంటి? దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ పాట కోసం నేను, సరోజాఖాన్ (కొరియోగ్రాఫర్) ఎంతో కష్టపడ్డాం. ఆ కష్టాన్ని వీళ్లు సింపుల్‌గా జిరాక్స్ చేసి, క్యాష్ చేసుకోవాలనుకోవడం కంటే ఘోరం ఏముంటుంది? నేను, సరోజాఖాన్ ఈ విషయంలో పోరాటం చేయబోతున్నాం. మేము చేసే ఫైట్ ఈ ఒక్క పాట కోసమే కాదు.. ముందుముందు ఎవరూ క్లాసిక్స్‌గా గుర్తింపు పొందిన వాటి జోలికి వెళ్లకుండా ఉండేలా చేసేందుకు ప్రయత్నిస్తాం' అంటూ చంద్ర చంద్ర నిప్పులు చెరుగుతున్నారు!!



గ్రామ సర్పంచ్‌గా ఎంబీబీఎస్ స్టూడెంట్ ఇంటర్న్‌షిప్‌తో రాణిస్తానని వెల్లడి

జైపూర్ : రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లా కమాన్ గ్రామ పంచాయతీకి ఈ నెల 5న ఓ ఎంబీబీఎస్ విద్యార్థిని సర్పంచ్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించింది. వివరాలలోకి వెళితే, ఆమె పేరు షహనాజ్ ఖాన్. ఎంబీబీఎస్ చదువుతోంది. ఆమె ఎంఎల్‌ఏగా ఎన్నికైన తొలి మియో ముస్లిం మహిళ అయిన కాంగ్రెస్ నేత జైదా ఖాన్ కుమార్తె. షహనాజ్ మెడిసిన్ చదువుతూనే సర్పంచ్‌గా గెలవడమే కాక రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన నాలుగో తరం వ్యక్తి కావడం గమనార్హం. రాజస్థాన్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల నుంచి ఎంఎల్‌ఏగా ఎన్నికైన భారతదేశంలోని ఏకైక రాజకీయ వేత్త తయ్యబ్ హుస్సేన్‌కు ఆమె మనుమరాలు. కమాన్ గ్రామ సర్పంచ్ పదవిని షహనాజ్ తాత హనీఫ్ ఖాన్ గత నాలుగు దశాబ్దాలుగా అలంకరించడం విశేషం.

కాగా, మొరాదాబాద్‌లోని వైద్య కళాశాలలో షహనాజ్ చదువుతోంది. చదువుతో పాటు సర్పంచ్ పదవికి ఎలా న్యాయం చేస్తారన్న మీడియా ప్రశ్నకు, గురుగ్రామ్‌లో తాను ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉందని, తన స్వగ్రామం నుంచి అక్కడకు వెళ్లడానికి గంటన్నర సమయం పడుతుందని ఆమె చెప్పారు. అందువల్ల ఇంటర్న్‌షిప్ కోసం మధ్యాహ్నం వరకు, ఆ తరువాత సమయాన్ని గ్రామ సేవ కోసం వినియోగిస్తానని షహనాజ్ వివరించింది. విద్యార్థిగా ఉంటూనే గ్రామ సేవకు ఆసక్తి చూపడం పట్ల స్థానికులు ఆమెను ఎంతగానో మెచ్చుకుంటున్నారు.

కేసీఆర్ కూటమికి పవార్ మోకాలడ్డు

- 27న బీజేపీయేతర పక్షాలతో సమావేశం!
- కాంగ్రెస్‌కు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్న శరద్ పవార్
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో విపక్షాలను దగ్గర చేయాలన్న ఆలోచన మరాఠా నేత
- కాంగ్రెస్‌తో చేతులు కలిపేందుకు మమత రెడీ
- కేసీఆర్‌తో భేటీని సీరియస్‌గా తీసుకోని దీదీ



న్యూఢిల్లీ : బీజేపీ, కాంగ్రెస్‌లకు వ్యతిరేకంగా తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు తీసుకువచ్చిన మూడో ఫ్రంట్ ప్రతిపాదనకు ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ మోకాలడ్డుతున్నట్టు తెలుస్తోంది. బీజేపీకి వ్యతిరేకంగా ఒక్కటవుతున్న ప్రతిపక్షాలు మరో వైపు కాంగ్రెస్‌తో ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా లేవు. ఇటీవల ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన టీడీపీ కూడా కాంగ్రెస్‌తో కలసి పని చేసేందుకు వెనుకడుగు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 27న శరద్ పవార్ ఢిల్లీలో బీజేపీయేతర పక్షాలతో సమావేశం నిర్వహించనున్నారు. ఫలితంగా తృణమూల్ కాంగ్రెస్, బిజూ జనతా దళ్ వంటి పార్టీలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. మహారాష్ట్రలో బీజేపీ, శివసేన మధ్య విభేదాలు తలెత్తడంతో శివసేన బయటకు వచ్చింది. దీంతో బీజేపీ ప్రభుత్వానికి అండగా ఉంటామని శరద్ పవార్ సంకేతాలు ఇచ్చారు. అయితే, 2019 ఎన్నికలను దృష్టిలో పెట్టుకున్న ఎన్సీపీ అధినేత శరద్ పవార్ తమ పాత మిత్ర పక్షమైన కాంగ్రెస్‌కు చేరువయ్యేందుకు తాజాగా ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో బీజేపీని వ్యతిరేకించే పార్టీలను ఒక్క తాటిపైకి తెచ్చేందుకు ఆయన కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే ఈ నెల 27న సమావేశం ఏర్పాటు చేసి పలు పార్టీలను ఆయన స్వయంగా ఆహ్వానిస్తున్నారు. మంగళవారం లక్నో వెళ్లిన శరద్ పవార్ ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్‌ను కలిసి ఆహ్వానించారు. ప్రత్యేక దూత ద్వారా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ఆహ్వానం పంపారు. పవార్ ఆహ్వానానికి ఆమె సానుకూలంగా స్పందించారు. ఇక 26 నుంచి నాలుగు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్న మమత యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీతో సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్‌తో కలసి పని చేసేందుకు ఆమె ఆసక్తి చూపుతున్నారని ఎన్సీపీ వర్గాలు చెబుతున్నాయి. మరో వైపు, రాజ్యసభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్ నుంచి అయిదో స్థానంలో నిలబెడుతున్న తమ అభ్యర్థిని గెలిపించుకోవడానికి సీపీఎం మద్దతుకు బదులుగా తృణమూల్ కాంగ్రెస్ మద్దతును కాంగ్రెస్ స్వీకరించడం ఈ వార్తలకు మరింత బలం ఇస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే మొన్నటి కేసీఆర్‌తో భేటీని దీదీ అంత సీరియస్‌గా తీసుకోలేదని చెబుతున్నారు. ఆ భేటీని కేవలం ఫలవంతంగానే మమత పేర్కొన్నారని అంటున్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పాటు చేయనున్న



కూటమికి కాంగ్రెస్‌ను దూరంగా పెట్టవద్దని కేసీఆర్‌తో మమత చెప్పినట్టు తెలుస్తోంది. ఈ విషయంలో తొందరపడవద్దని సూచించినట్టు సమాచారం. శరద్ పవార్ ఇంట జరిగే సమావేశానికి బీజేపీయేతర పార్టీలు ఎన్ని హాజరవుతాయనే దానిపైనే ఇప్పుడు చర్చ అంతా జరుగుతోంది. ఎక్కువ పార్టీలు కనుక ఈ సమావేశానికి హాజరైతే కేసీఆర్ ప్రతిపాదిస్తున్న బీజేపీ, కాంగ్రెస్‌యేతర మూడో కూటమికి అడ్డుకట్ట పడినట్టేనని ఢిల్లీ సమాచారం.

ఫ్లోరిడాలో దుండగీడు కాల్పులు

మేరీల్యాండ్‌లోని గ్రేట్ మిల్స్ పాఠశాలలో ఘటన



ఫ్లోరిడా : అమెరికా విద్యాలయాలు రక్తసిక్తమవు తున్నాయి. విద్యా కుసుమాలు విరబూయాల్సిన చోట కరకు తుపాకుల మోత మోగిస్తున్నాయి. దాని వివరాల్లోకి వెళితే, అమెరికా ఫ్లోరిడాలో మేరీల్యాండ్‌లోని గ్రేట్ మిల్స్ హైస్కూల్‌లోకి సాయుధుడైన గుర్తు తెలియని దుండగీడు చొరబడి కాల్పులు జరిపాడు. కాల్పుల శబ్దం విన్న పోలీసులు హుటాహుటిని సంఘటన స్థలికి చేరుకున్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఎవరూ మృతి చెందలేదని తెలిపిన పాఠశాల యాజమాన్యం పాఠశాలకు ఎవరూ రావద్దని సోషల్ మీడియా ద్వారా విద్యార్థులకు సూచించింది. ఆ పరిసరాల్లోని ఇతర స్కూళ్లను కూడా యాజమాన్యాలు మూసివేశాయి. ఇటీవలే ఒక పాఠశాలలో పూర్వ విద్యార్థి కాల్పులు జరిపి 17 మందిని పొట్టన బెట్టుకున్న ఘటన మరువక ముందే ఈ ఘటన చోటు చేసుకోవడంతో ఫ్లోరిడా ఆందోళన చెందుతోంది.

బ్రెజిల్‌ని ముంచేస్తున్న వరదలు

బొమ్మల్లా కొట్టుకుపోతున్న కార్లు వరద బీభత్సం



సావో పాలో : గతంలో ఎన్నడూ లేనంతగా బ్రెజిల్‌లో వరదలు ముంచెత్తాయి. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు బెలో హారిజోంటీ తడిసి ముద్దవుతోంది. బలంగా వీస్తున్న గాలులకు విద్యుత్ వ్యవస్థ కుప్పకూలింది. కొండ చరియలు విరిగిపడుతున్నాయి. చెట్లు కూకటి వేళ్లతో సహా కూలిపోతున్నాయి. జన జీవనం పూర్తిగా స్తంభించింది. వరద నీట్లో వాహనలు బొమ్మల్లా కొట్టుకుపోతున్నాయి. ఇక వరద నీటితో నిండిపోయిన లోతట్టు ప్రాంతాలు, రోడ్లు నదుల్లా మారాయి. కేవలం 20 నిమిషాల్లోనే 49 మిల్లీ లీటర్ల వర్షపాతం నమోదు అయిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. ప్రస్తుతం వరద ఉధృతి కొంత తగ్గుముఖం పట్టినా వర్షాలు మాత్రం ఆగడం లేదు.

జయలలిత వేలిముద్రలపై సుప్రీం తీర్పు



న్యూఢిల్లీ : దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత వేలిముద్రల కేసుపై సుప్రీం కోర్టు తాజా తీర్పు వెలువరించింది. జయలలిత వేలిముద్రలు సమర్పించాలని బెంగళూరు పరప్పణ అగ్రహారం జైలు అధికారులకు మద్రాసు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీం కోర్టు బుధవారం తోసిపుచ్చింది. కేసు విచారణలో భాగంగా జయ లలిత వేలిముద్రలు సేకరించడాన్ని నిలుపుదల చేయాలని, వేలిముద్రలు లేకుండానే కేసు విచారణ పూర్తి చేయాలని మద్రాసు హైకోర్టును సుప్రీం కోర్టు ఆదేశించింది. తిరుపరంకుండ్రం అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఏఐడీఎంకే నేత ఎకే బోస్ ఎన్నికను సవాలు చేస్తూ డీఎంకే నేత శరవణన్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. జయలలిత స్పృహలో లేని సమయంలో అమె అనుమతి లేకుండా వేలిముద్రలు తీసుకున్నారని, అమె సమ్మతి లేకుండా తీసుకున్న వేలిముద్రలు చెల్లవని వాదిస్తున్న శరవణన్, ఆ ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ 2016లో హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన మద్రాసు హైకోర్టు బెంగళూరులోని పరప్పణ అగ్రహారం జైలు అధికారుల వద్ద జయలలిత వేలిముద్రలు కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలను తప్పు పట్టుతూ జయలలిత వేలిముద్రల సేకరణను విరమించుకోవాలని సుప్రీం కోర్టు తాజాగా తీర్పు ఇచ్చింది.

వంద కోట్ల వ్యాపారాన్ని త్యజించిన యువకుడు


- కొల్హాపూర్‌లో అల్యూమినియం వ్యాపారం చేసే కుటుంబం
- వంద కోట్ల టర్నోవర్ కలిగిన అల్యూమినియం బిజినెస్
- ఆధ్యాత్మిక మార్గం ఎంచుకున్న మోక్షేష్



కొల్హాపూర్ : వంద కోట్ల టర్నోవర్ కలిగిన వ్యాపార కుటుంబ వారసుడు జైన భిక్షువుగా మారనుండడం మహారాష్ట్రలో ఆసక్తి రేపుతోంది. దాని వివరాల్లోకి వెళితే, మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో అల్యూమినియం వ్యాపారం నిర్వహించే కుటుంబానికి చెందిన మోక్షేష్ షాహ్ (24) సీఏ చేశాడు. అనంతరం రెండు సంవత్సరాల పాటు వ్యాపార వ్యవహారాలు చూసుకున్నాడు. ఇప్పుడు ఆ వ్యాపారాన్ని త్యజించి ఆధ్మాత్మిక మార్గాన్ని ఎంచుకున్నాడు. దీనితో ఏప్రిల్ 20 అమియపురలో మత పెద్దలు, కుటుంబ సభ్యుల సమక్షంలో జైన భిక్షువుగా దీక్ష తీసుకోనున్నాడు. దీనిపై మోక్షేష్ మాట్లాడుతూ, సంపద కన్నా మోక్షమే ప్రధానమని గుర్తించానని తెలిపాడు. ధనంతో అన్నింటినీ కొనవచ్చని, ధనంతో అన్ని ఆనందాలు సమకూరుతాయని చెప్పాడు. అయితే, ధనంతో ఆత్మానందం మాత్రం దొరకదని చెప్పాడు. రెండేళ్లు వ్యాపార వ్యవహారాలు చూసినా మనసు మాత్రం దానిపై నిలవలేదని అన్నాడు. అందుకే భిక్షువుగా మారాలని నిర్ణయించుకున్నానని తెలిపాడు.

అఖిలేశ్, మాయాకు 'షాక్!

- యుపి రాజ్యసభ సీట్ల ఎన్నికలు
- బిజెపి అధ్యక్షుని వ్యూహం



న్యూఢిల్లీ : ఉప ఎన్నికల్లో బీజేపీపై పైచేయి సాధించామన్న సంతోషం పూర్తిగా అనుభవించక ముందే సమాజ్‌వాది పార్టీకి, బహుజన్ సమాజ్ పార్టీకి కొత్త చిక్కు వచ్చి పడింది. తమను ఓటమిపాలు చేసిన ఎస్పీ, బీఎస్పీని వెంటనే దెబ్బ కొట్టేందుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా అప్పుడే తెర వెనుకకు వచ్చినట్లు తెలుస్తోంది. ఉత్తర ప్రదేశ్ రాజ్యసభ ఎన్నికలు వేదికగా చేసుకొని వారిద్దరిని దెబ్బకు దెబ్బ కొట్టేందుకు అమిత్ షా రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. ఎందుకంటే రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో సమాజ్‌వాది పార్టీ నిర్వహించిన కీలక సమావేశానికి ఏడుగురు ఎస్పీ నేతలు దుమ్మా కొట్టారు. వీరి గైర్హాజరు వెనుక అమిత్‌షా హస్తం ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. నిజంగానే వారు బీజేపీకి అనుకూలంగా మారితే మాత్రం బీఎస్పీ రాజ్యసభ సీటుకు గండి పడడం ఖాయం. దాదాపు 25 ఏళ్ల పాటు కత్తులు దూసుకున్న ఎస్పీ, బీఎస్పీ ఇటీవల జరిగిన ఉత్తర ప్రదేశ్ ఉప ఎన్నికల్లో అనూహ్యంగా చేతులు కలిపి బీజేపీకి ఝలక్ ఇచ్చిన విషయం తెలిసిందే. బీజేపీ రెండు స్థానాలను కూడా బీఎస్పీ సాయంతో ఎస్పీ తన ఖాతాలో వేసుకొని సంబరాల్లో మునిగింది. గత నాలుగు సంవత్సరాలలో బీజేపీకి అతి పెద్ద ఓటమి కూడా ఇదే. కర్నాటక ఎన్నికల ముందు తమను దెబ్బ కొట్టిన ఎస్పీ, బీఎస్పీపై అమిత్ షా గుర్రుగా ఉన్నారట. త్వరలో ఉత్తర ప్రదేశ్‌లోని 10 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒక్కో అభ్యర్థికి కనీసం 37 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ఇప్పటికే ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీలో తమకు 311 సీట్లు ఉన్న నేపథ్యంలో కనీసం 8 సీట్లు గెలుస్తామని బీజేపీ ధీమాతో ఉంది. ఇక ఎస్పీకి 47 సీట్లు ఉన్న నేపథ్యంలో ఆ పార్టీకి ఒక ఎంపీ సీటు ఖాయం. అయితే, తమ వద్ద అదనంగా ఉన్న 10మంది ఎమ్మెల్యేల మద్దతు తమకు ఉప ఎన్నికల్లో సాయం చేసిన బీఎస్పీకి ఇవ్వాలని ఎస్పీ నిర్ణయించుకుంది. బీఎస్పీకి ఇప్పటికే 19 మంది ఎమ్మెల్యేలు ఉండగా సమాజ్‌వాది పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేల మద్దతు, మిగతా మద్దతు అజిత్ సింగ్ పార్టీ నుంచి బీఎస్పీ తెచ్చుకోవాలని భావిస్తోంది. అయితే, అనూహ్యంగా ఏడుగురు ఎస్పీ ఎమ్మెల్యేలు కీలక సమావేశానికి రాలేదు. వీరిలో అఖిలేశ్ యాదవ్ బాబాయి శివపాల్ యాదవ్ కూడా ఉన్నారు. అయితే, వారంతా బీజేపీకి అనుకూలంగా వోటు వేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోందట. కానీ, సమాజ్‌వాది పార్టీ నేతలు మాత్రం ఎన్నికల సమయానికి అంతా సర్దుకుంటుందని, తమ వార్లు తమతోనే ఉంటారనే విషయం అప్పుడు తెలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

మన దేశంలో పెరిగిన భిక్షువులు



న్యూఢిల్లీ : మన దేశంలో భిక్షమెత్తుకుని జీవనం సాగించే వారి సంఖ్య తెగ పెరిగిపోతోంది. వారి జనాభా 4 లక్షలు దాటిపోయింది. ముఖ్యంగా 81 వేల మంది జనాభాతో పశ్చిమ బెంగాల్ రాష్ట్రం భిక్షువులకు నిలయంగా మారింది. అతి తక్కువగా ఉన్నది లక్ష ద్వీపంలో. 2011 జనాభా లెక్కల ప్రకారం 4,13,670 మంది భిక్షగాళ్లు దేశంలో జీవిస్తున్నట్టు, వీరిలో 2,21,673 మంది మగవారు కాగా, మిగిలిన జనాభా మహిళలదని కేంద్ర మంత్రి తావర్ చంద్ గెహ్లాట్ లోక్ సభకు తెలిపారు. 81 వేల మందితో పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉండగా, 65,835 మందితో యూపీ రెండో స్థానంలో, 30,128 మందితో ఆంధ్ర ప్రదేశ్ మూడో స్థానంలో ఉన్నాయి. భిక్షువులు తక్కువగా ఉన్నది కేంద్ర పాలిత ప్రాంతాల్లోనే. లక్ష ద్వీప్‌లో కేవలం ఇద్దరే ఉన్నారని మంత్రి సెలవిచ్చారు. దాద్రానగర్ హవేలిలో 19 మంది, డామన్ అండ్ దయ్యూలో 22 మంది, అండమాన్ నికోబార్‌లో 56 మంది భిక్షమెత్తుకుంటున్నారు.

పంచె కట్టుతో రాహుల్ ఆలయ దర్శనం

చిక్కమగళూరు : కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కర్నాటకలో చేపట్టిన తన 'జనాశీర్వాద్ యాత్ర'లో భాగంగా బుధవారం చిక్కమగళూరులోని శృంగేరి శారదాంబ ఆలయాన్ని దర్శించుకున్నారు. సంప్రదాయబద్ధంగా పంచె కట్టులో ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత శృంగేరి మఠాన్ని దర్శించారు. అక్కడ వేద పాఠశాల విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. రాహుల్ బుధవారం చిక్ మంగళూరు, హాసన్‌లలో ప్రసిద్ధ హళిగెమ్మ ఆలయాన్ని, యాదగిరి జిల్లాలోని గావి సిద్ధేశ్వర్ మఠాన్ని, నవాజ్ దర్గాని, బసవకల్యాణలో అనుభవ మంటపాన్ని రాహుల్ దర్శించిన సంగతి తెలిసిందే.

రచ్చకెక్కిన రెండో పెళ్లి

కాబోయే భర్తపై మొదటి భార్య ఫిర్యాదు



చెన్నై : అన్నా డీఎంకే బహిష్కృత ఎంపీ, దినకరన్ వర్గీయురాలు శశికళ పుష్ప రెండో వివాహం చేసుకోబో తున్న సంగతి తెలిసిందే. ప్రొఫెసర్ రామస్వామిని ఆమె పెళ్లాడబోతున్నారు. ఈ నెల 26న వీరి వివాహం ఢిల్లీలోని ఓ స్టార్ హోటల్‌లో జరగనుంది. ఈ నేపథ్యంలో రామస్వామిపై అతని మొదటి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. 2014లో రామస్వామితో తనకు వివాహం జరిగిందని మీడియాతో మాట్లాడుతూ ఆమె తెలిపింది. పెళ్లి ఫోటోను, తన బిడ్డతో కలసి రామస్వామితో ఉన్న ఫోటోను ఈ సందర్భంగా ఆమె మీడియాకు చూపించింది. శశికళతో వివాహాన్ని అడ్డుకోవాలని, తమకు న్యాయం చేయాలని ఆమె తన ఫిర్యాదులో కోరారు. ప్రస్తుతం ఈ వివాహం అంశం తమిళనాట చర్చనీయంగా మారింది.

రాజా, కనిమొళికి ఢిల్లీ హైకోర్టు నోటీసులు



న్యూఢిల్లీ : 2జీ కుంభకోణంలో కేంద్ర టెలికమ్ శాఖ మాజీ మంత్రి ఎ రాజా, డీఎంకే ఎంపీ కనిమొళికి ఢిల్లీ హైకోర్టు నోటీసులు పంపింది. ఈ కేసులో రాజా, కనిమొళి సహా నిందితులందరినీ నిర్దోషులుగా తేలుస్తూ గత ఏడాది డిసెంబర్‌లో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. అయితే, ఈ తీరుపను సవాలు చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాయి. దర్యాప్తు సంస్థల దరఖాస్తులను పరిశీలించిన కోర్టు రాజా, కనిమొళితో పాటు మరికొంత మందికి నోటీసులు పంపించింది ఈ కేసు విషయంలో సోమవారం ఈడీ, మంగళవారం సీబీఐ ఢిల్లీ హైకోర్టుకు వెళ్లాయి. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఈ కుంభకోణం చోటు చేసుకుంది. ఆ సమయంలో డీఎంకేకు చెందిన ఎ. రాజా టెలికమ్ శాఖ మంత్రిగా వ్యవహరించారు. ఆయన నేతృత్వంలో జరిగిన 2జీ స్పెక్ట్రమ్ కేటాయింపులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఆరోపించింది. ఈ అవినీతి వల్ల ప్రభుత్వానికి రూ. 1.76 లక్షల కోట్ల నష్టం వాటిల్లినట్లు పేర్కొంది. కాగ్ ఆరోపణలు చేయడంతో 2010లో ఎ. రాజాను అప్పటి ప్రభుత్వం పదవి నుంచి తప్పించింది. ఈ కుంభకోణంపై సీబీఐ, ఈడీ దర్యాప్తు చేపట్టాయి. రాజా, డీఎంకే ఎంపీ కనిమొళి సహా 17 మంది నేతలు, కార్పొరేట్ సంస్థల అధికారులపై చార్జిషీట్ దాఖలు చేశారు. 2011లో రాజాను అరెస్టు చేశారు. ఏడాది పాటు జైలులో ఉన్న రాజా ఆ తరువాత బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ కేసుకు సంబంధించి గత ఏడాది డిసెంబర్‌లో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం అనూహ్య తీర్పు వెల్లడించింది. ఈ కేసులో రాజా, కనిమొళితో పాటు నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. నిందితులపై నమోదైన ఆరోపణలను రుజువు చేయడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని న్యాయస్థానం ఆ సందర్భంగా వ్యాఖ్యానించింది. దీంతో ఈ కేసు నుంచి వారంతా బయటపడ్డారు. అయితే, తాజాగా ఈడీ, సీబీఐ ఈ తీర్పును సవాల్ చేయడంతో ఈ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది.

ఐపీఎల్ ప్రారంభ ఉత్సవానికి కెప్టెన్లు దూరం!

బెంగళూరు : ఏప్రిల్ 7న ప్రారంభమయ్యే ఈ సీజన్ ఐపీఎల్ ఆరోంభత్సవాలకు అన్ని జట్ల కెప్టెన్లు హాజరుకావల్సిన అవసరం లేదని బీసీసీఐ నిర్ణయించింది. దీంతో కేవలం తొలి మ్యాచ్ ఆడుతున్న కెప్టెన్లు మాత్రమే పాల్గొను న్నారు. ఐపీఎల్ లీగ్‌కు సంబంధించిన 8 మంది కెప్టెన్లతో ఓ వీడియో రూపొందించి ఆరంభ వేడుకలతో పాటు ఫ్రాంచైజీలు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయా నగారాల్లో ప్రదర్శించాలని బీసీసీఐ భావిస్తోంది. అందరు కెప్టెన్లు హాజరుకావడం వల్ల మరుసటి రోజు ఉండే మ్యాచ్‌లకు హాజరయ్యే విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ సమస్యను పరిష్కరించే దిశగా ఈనిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ తాత్కలిక అధ్యక్షుడు సీకే ఖన్నా మీడియాకు తెలిపారు. అన్ని జట్ల కెప్టెన్లను ఆరంభానికి ముందు రోజు రప్పించి వారితో ప్రత్యేక వీడియో షూట్ చేసి ఆరంభ వేడుకల్లో వీటిని ప్రదర్శించాలని అనుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఇక ఏప్రిల్ 7న ముంబైలోని వాంఖడే మైదానంలో డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తొలి మ్యాచ్‌లో తలపడనున్న విషయం తెలిసిందే.



మియామికి భంబ్రీ అర్హత



మియామి : భారత యువ క్రీడాకారుడు యుకీ భంబ్రీ మియామి మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. మెయిన్ డ్రా కోసం నిర్వహించిన రెండో క్వాలిఫయింగ్ ఫైనల్ రౌండ్ మ్యాచ్‌లో భంబ్రీ 7-5, 6-2 తేడాతో విజయం సాధించాడు. స్వీడన్‌కు చెందిన ప్రత్యర్థిపై వరుస సెట్లలో విజయం సాధించిన భంబ్రీ మియామీ మెయిన్ డ్రా ఆడేందుకు అర్హత సాధించాడు. ప్రపంచ 133వ ర్యాంక్‌లో కొనసాగుతున్న స్వీడన్ ఆటగాడు ఇలియాస్‌తో తలపడడం భంబ్రీకి ఇది రెండో సారి. తొలిసారి 2015లో తలపడ్డ ఈ జోడీలో యూకీనే విజయం సాధించాడు. 25 ఏళ్ల భంబ్రీ మియామీ మెయిన్ డ్రాకు ఎంపిక కావడంతో ప్రపంచ 12వ ర్యాంక్ ఆటగాడైన లూకస్ ఫౌల్లే షాక్‌కు గురయ్యాడు.


అఫ్గన్ విజయం

ఐదు వికెట్ల తేడాతో యూఏఈ ఓటమి

దుబాయ్ : ప్రపంచకప్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్ సూపర్‌సిక్స్‌లో ఆఫ్గన్ విక్టీరీ కొట్టింది. ప్రత్యర్థి యూఏఈపై 5 వికెట్లతో ఘన విజయం సాధించింది. ముందుగా యూఏఈ 43 ఓవర్లలో 177 పరుగులు చేసి ఆలౌటైంది. అన్వర్ (64), నవీద్ (45) రాణించారు. రషీద్ ఖాన్ 5 వికెట్లతో చెల రేగాడు. అనంతరం అఫ్గానిస్తాన్ 34.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 178 పరుగులు చేసింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గుల్బదిన్ నైబ్ (74 నాటౌట్), నజీబుల్లా జద్రాన్ (63 నాటౌట్) రాణించారు. 54 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన దశలో వీరిద్దరు అభేద్యమైన ఆరో వికెట్‌కు 124 పరుగులు జతచేసి జట్టును గెలిపించారు.

ప్రపంచ రికార్డుకు చేరువలో రషీద్

అంతర్జాతీయ క్రికెట్లో అఫ్గానిస్థాన్ యువ స్పిన్నర్ సంచలన ప్రదర్శన కొనసాగుతోంది. అరంగేట్రం నాటి నుంచి అదరగొడుతున్న 19 ఏళ్ల మిస్టరీ స్పిన్నర్... వన్డేల్లో అత్యంత వేగంగా వంద వికెట్ల మైలురాయిని అందుకునే దిశగా దూసుకెళ్తున్నాడు. ఐసీసీ వన్డే ప్రపంచకప్ క్వాలిఫయర్స్ సూపర్ సిక్స్ దశలో మంగళవారం యూఏఈతో మ్యాచ్‌లో అతను ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అతను 41 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టడంతో యూఏఈ 43 ఓవర్లలో 177 పరుగులకే కుప్పకూలింది. వన్డేల్లో రషీద్ వికెట్ల సంఖ్య 96కు చేరుకుంది. అతడికిది 42వ వన్డే మ్యాచ్ మాత్రమే. ఆస్ట్రేలియా ఫాస్ట్‌బౌలర్ మిచెల్ స్టార్క్ 52 వన్డేల్లో 100 వికెట్లతో ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. రషీద్ ప్రస్తుత టోర్నీలో ఇప్పటికే 15 వికెట్లు పడగొట్టాడు.



వేదిక మార్పునకు సచిన్, గంగూలీలే కారణం

ముంబయి : ఈ ఏడాది నవంబరులో వన్డే సిరీస్ కోసం వెస్టిండీస్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. సిరీస్‌లో భాగంగా 60వేల సామర్థ్యం ఉన్న కొచ్చిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఓ వన్డే నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. ఐతే భారత మాజీ క్రికెటర్లు సచిన్ తెందుల్కర్, సౌరభ్ గంగూలీ, కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శశిథరూర్ తదితర రాజకీయ నేతలు ఈ మైదానంలో క్రికెట్ మ్యాచ్ నిర్వహించవద్దని కేరళ క్రికెట్ అసోసియేషన్(కేసీఏ)పై ఒత్తిడి తీసుకువచ్చారు. దీనికి తలొగ్గిన కేసీఏ.. బీసీసీఐతో చర్చించి వన్డేని కొచ్చిలో కాకుండా తిరువనంతపురంలో నిర్వహించాలన్న యోచనలో ఉన్నట్లు సమాచారం. వేదిక మార్చాలని సచిన్, గంగూలీ తదితరులు ఎందుకు కోరారంటే.. గత ఏడాది ఈ మైదానంలో ఫిఫా అండర్-17 ప్రపంచకప్ నిర్వహించారు. అంతర్జాతీయ ప్రమాణాలు ఉన్న స్టేడియంగా దేశంలో ఫిఫా గుర్తించిన ఆరు మైదానాల్లో ఇదీ ఒకటి. అంతేకాదు మొన్నటి వరకు జరిగిన ఇండియన్ సూపర్ లీగ్(ఐఎస్‌ఎల్)లో కేరళ బ్లాస్టర్స్‌కు ఇది సొంత మైదానం. ఇప్పుడు ఈ మైదానంలో వన్డే మ్యాచ్ నిర్వహిస్తే పచ్చికను తొలగించాల్సి వస్తుంది. దీంతో తర్వాత తిరిగి ఫుట్‌బాల్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు కష్టమవుతుంది. ఐఎస్‌ఎల్‌లో కేరళ జట్టుకు సచిన్, కోల్‌కతా జట్టుకు గంగూలీ సహ యజమానులన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సచిన్, గంగూలీ కూడా ఈ విషయంలో చొరవతీసుకున్నారు.

కోహ్లీ దారిలోనే ధోనీ

ఐపీఎల్ కోసం కొత్త లుక్‌లో తాజా, మాజీ కెప్టెన్లు



ముంబయి : మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్న ఐపీఎల్ కోసం భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ, మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ కొత్త లుక్‌లో కనిపించి అభిమానుల్ని సందడి చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు. తాము కొత్త లుక్‌లో కనిపించబోతున్నట్లు ట్విటర్ ద్వారా అభిమానులకు కూడా తెలిపారు.

ప్రముఖ హెయిర్ అండ్ టాటూ స్పెషలిస్టు ఆలిమ్ హకీమ్‌తో కలిసి దిగిన ఫొటోను కోహ్లీ తాజాగా ట్విటర్ ద్వారా పంచుకున్నాడు. కొత్త లుక్‌లో కోహ్లీ చాలా చాలా బాగున్నాడు అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక చెన్నై సూపర్ కింగ్స్ సారథి మహేంద్ర సింగ్ ధోనీ కూడా కొత్త హెయిర్ స్టైల్‌తో కనిపించనున్నాడు. తాజాగా ధోనీ కూడా ప్రముఖ స్టైలిస్టు సప్న మోతి భవానిని కలిసి తన జట్టుకు హంగులు దిద్దుకున్నాడు. ఈ మేరకు సప్న... ధోనీతో కలిసి దిగిన ఫొటోను పంచుకుంది. కెప్టెన్ సాబ్ జుట్టుకు పసువు రంగు వేయనా అని అభిమానుల్ని ప్రశ్నించారు. దీనికి నెటిజన్ల నుంచి విశేష స్పందన వచ్చింది. గత ఏడాది ఐపీఎల్‌లో బ్రేక్ ది బియర్డ్ ఛాలెంజ్ ఎంత ఫేమస్ అయ్యిందో అందరికీ తెలిసిందే. రవీంద్ర జడేజా ఈ ఛాలెంజ్‌ను ప్రారంభించాడు. ఆ తర్వాత మరో ఆటగాడికి సవాలు విసిరాడు. ఇలా ఎంతో మంది ఆటగాళ్లు ఈ ఛాలెంజ్‌లో పాల్గొన్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సారథి విరాట్ కోహ్లీ మాత్రం ఈ ఛాలెంజ్‌ను స్వీకరించలేదు. ప్రియురాలు అనుష్క శర్మ వద్దనే కోహ్లీ ఈ ఛాలెంజ్‌ను స్వీకరించలేదని అప్పట్లో వార్తలు కూడా వచ్చాయి. ఈ ఏడాది ఐపీఎల్ మెగా టోర్నీ ఏప్రిల్ 7న ప్రారంభంకానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్‌తో ధోనీ నాయకత్వం వహిస్తున్న చెన్నై సూపర్‌కింగ్స్ తలపడనున్న సంగతి తెలిసిందే.

ధోనీ అభిమాని ఏం చేశాడంటే...

మహేంద్ర సింగ్ ధోనీ.. ఈ పేరు వింటేనే అభిమానుల్లో ఓ వైబ్రేషన్ పుడుతోంది. ఇప్పటి వరకు ఏ భారత జట్టు కెప్టెన్‌కు సాధ్యం కాని రీతిలో రెండు ప్రపంచకప్‌లు, ఛాంపియన్స్ ట్రోఫీ అందించిన ఈ ఝార్ఖండ్ డైనమైట్ దేశ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలోనే అభిమానులను సంపాదించుకున్నాడు. యువ ఆటగాళ్లు సైతం ధోనీనే స్ఫూర్తిగా తీసుకుంటారు. గత ఏడాది ఓ మ్యాచ్‌లో భద్రతా సిబ్బందిని దాటుకుని మైదానంలోకి వచ్చిన ఓ అభిమాని ధోనీ పాదాలను తాకాడు.

తాజాగా ఇలాంటి సన్నివేశమే మరోసారి పునరావృత్తమైంది.



ముక్కోణపు టీ20 సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకున్న ధోనీ ఓ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి వెళ్లాడు. ఈ సందర్భంగా ధోనీ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ నేపథ్యంలో ఓ యువ ఆటగాడిని అవార్డు తీసుకునేందుకు నిర్వాహకులు పిలిచారు. వెంటనే ఆ యువకుడు వేదిక పైకి వచ్చి ఒక్కసారిగా ధోనీ కాళ్లకు మొక్కాడు. ధోనీ అతన్ని పైకి లేపి ఫోన్‌తో పాటు సంతకం చేసిన బ్యాట్‌ను ఇచ్చాడు. ధోనీ ఇచ్చిన ఫోన్‌తో ఆ యువకుడు తమ అభిమాన క్రికెటర్‌తో కలిసి సెల్ఫీ దిగాడు. అనంతరం అతను వేదిక దిగాల్సి ఉన్నా దిగకుండా ధోనీ కాళ్లకు మరోసారి మొక్కుతూ ఉన్నాడు. ఇంతలో వేదికపై ఉన్న వారు ఆ యువకుడిని కిందకు వెళ్లాల్సిందిగా సూచించారు. ఇందుకు సంబంధించిన ఈ వీడియో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. నెటిజన్లు తెగ కామెంట్లు పెడుతున్నారు. ఈ ఏడాది ఐపీఎల్ ద్వారా ధోనీని కెప్టెన్‌గా మరోసారి చూసే అవకాశం దక్కింది. రెండేళ్ల నిషేధం అనంతరం తిరిగి ఐపీఎల్‌లో ప్రవేశించిన చెన్నై సూపర్ కింగ్స్‌కు ధోనీ నాయకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే.

మా ఫీల్డింగ్ ఇంకా మెరుగుపడాలి

-హర్మన్ ప్రీత్ కౌర్



న్యూఢిల్లీ : ఫీల్డింగ్ తప్పిదం వల్లనే ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురికావాల్సి వచ్చిందని టీమిండియా మహిళా క్రికెట్ టీ20 కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ అభిప్రాయపడ్డారు. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ల ముక్కోణపు టీ20 టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ టోర్నీ గురువారం నుంచి ప్రారంభంకానుంది. ఈ సందర్భంగా హర్మన్‌ప్రీత్ మీడియాతో మాట్లాడారు. టీ20ల్లో అంతగా అనుభవం లేని భారత మహిళల జట్టు ఈ టోర్నీ ద్వారా బలమైన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లను ఢీకొట్ట బోతుందన్నారు. బిగ్‌బాష్ లీగ్‌తో వారంతా టీ20ల్లో రాటుదేలారని, అయినప్పటికి భారత మహిళలం సాయశక్తులు పోరాడుతామని తెలిపారు. ప్రస్తుతం తమ జట్టు నేర్చుకునే దశలో ఉందని, టీ20 ప్రపంచకప్ సన్నాహకంలో భాగంగా ఈ టోర్నీ ఎంతో ఉపయోగపడనుందని హర్మన్‌ప్రీత్ చెప్పుకొచ్చారు. వారితో పోలిస్తే మా బలం చాలా తక్కువనే విషయం తమకి తెలుసన్నారు. తమ ఫీల్డింగ్ మెరుగుపడాల్సిన అవసరమెంతో ఉందని, వన్డే సిరీస్‌లో జరిగిన తప్పిదాలను సరిచేకుంటామన్నారు. దక్షిణాఫ్రికా పర్యటన విజయానంతరం భారత మహిళలు ఆత్మవిశ్వాసంతో ఉన్నారని , అదే ఉత్సాహంతో ఈ సిరీస్‌ను గెలుస్తామని హర్మన్ ప్రీత్ ధీమా వ్యక్తం చేశారు. ఇక మహిళల క్రికెట్ పట్ల ఆదరణ పెంచేందుకు బీసీసీఐ ఈ టోర్నీ మ్యాచ్‌లను ప్రేక్షకులు ఉచితంగా వీక్షించే సౌకర్యం కల్పించింది. ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి.

మాకు ఐపీఎల్ ఇప్పుడే వద్దు : మిథాలీరాజ్

మహిళల ఐపీఎల్‌కు ఇది సరైన సమయం కాదని భారత టెస్ట్ కెప్టెన్ మిథాలీరాజ్ అభిప్రాయపడింది. మహిళల క్రికెట్లో బలమైన దేశవాళీ వ్యవస్థ ఉన్నప్పుడే మహిళల ఐపీఎల్‌కు అర్థముంటుందని చెప్పింది. ఐపీఎల్ లాంటి టోర్నీల్లో ఆడేందుకు తగినంత సంఖ్యలో నాణ్యమైన క్రీడాకారులు ఉండడం అవసరం. భారత మహిళల-ఏ జట్టుకే ఇంకా నాణ్యమైన క్రీడాకారులు కావాలి. అలాంటి వాళ్లు ఉన్నప్పుడే మహిళల ఐపీఎల్‌ను నిర్వహించాలి. అప్పుడే దానికి అర్థముంటుంది అని ఆమె చెప్పింది. బీసీసీఐ వచ్చే ఐపీఎల్‌లో మహిళలకు ఎగ్జిబిషన్ మ్యాచ్‌లు నిర్వహించనుంది. ఇది మహిళల ఐపీఎల్‌కు బాటలు వేస్తుందని భావిస్తున్నారు. అంతర్జాతీయ ప్లేయర్‌కు, దేశవాళీ ప్లేయర్‌కు మధ్య చాలా తేడా ఉంటుంది. ఇప్పుడే ఐపీఎల్‌ను నిర్వహిస్తే మహిళల క్రికెట్ వ్యాప్తికే అది ప్రతికూలంగా మారొచ్చు. పటిష్టమైన దేశవాళీ వ్యవస్థ, చాలా మంది నాణ్యమైన క్రీడాకారిణులు ఉన్నప్పుడే ఐపీఎల్ నిర్వహిస్తే బాగుంటుందన్నది నా వ్యక్తిగత అభిప్రాయం అని మిథాలీ విలేకర్లతో చెప్పింది. ఆమెతో వెటరన్ పేస్ బౌలర్ జులన్ గోస్వామి కూడా అంగీకరించింది. ఆమె చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తా. దేశవాళీ వ్యవస్థ ఇంకా బలపడాలని అంది.

నాణ్యమైన రిజర్వ్‌లేరి?

భారత మహిళల జట్టుకు రిజర్వ్‌బెంచ్ బలంగా లేదని మిథాలీరాజ్ ఒప్పుకుంది. తర్వాతి తరం అంతర్జాతీయ క్రికెటర్లు తయారు కావడానికి కనీసం మరో రెండేళ్ల సమయం పడుతుందని చెప్పింది. ఇటీవల స్వదేశంలో ఆస్ట్రేలియా మహిళలతో వన్డే సిరీస్‌లో భారత్ 0-3తో పరాజయం పాలైన నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది. ఓటమి కన్నా.. బాగా ఆడనివాళ్ల స్థానాలను భర్తీ చేసేందుకు అవసరమైన నాణ్యమైన క్రీడాకారిణులు లేకపోవడమే భారత్‌కు ఆందోళన కలిగిస్తోంది. ఇప్పుడిప్పుడే భారత-ఏ పర్యటనలు, ఏ జట్టు కూర్పుపై దృాఎష్టి సారించాం. ద్వితీయ శ్రేణి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిని అందుకోవడానికి కనీసం ఓ రెండేళ్ల సమయం పడుతుంది అని మిథాలీ చెప్పింది. వన్డే సిరీస్‌లో తమను ఓడించిన ఆస్ట్రేలియా తమకంటే చాలా చాలా బలమైన జట్టు అని ఆమె తెలిపింది. బీసీసీఐ కాంట్రాక్టులు ఇచ్చిన నేపథ్యంలో మహిళా క్రికెటర్లు మరింత కష్టపడాలని అభిప్రాయపడింది.

రబడకు ఊరట



కేప్‌టౌన్ : దక్షిణాఫ్రికా జట్టుకు పెద్ద ఊరట. టాప్ ఫామ్‌లో ఉన్న ఆ జట్టు ఫాస్ట్‌బౌలర్ కాగిసో రబాడ.. ఆస్ట్రేలియాతో మిగతా రెండు టెస్టుల్లో ఆడేందుకు మార్గం సుగమమైంది. అతడిపై పడ్డ రెండు టెస్టు మ్యాచ్‌ల నిషేధాన్ని ఐసీసీ అప్పీల్ కమిషనర్ మికెల్ హెరాన్ ఎత్తివేశాడు. రెండో టెస్టు సందర్భంగా ఆస్ట్రేలియా కెప్టెన్ స్మిత్‌ను భుజంతో ఢీకొట్టిన నేపథ్యంలో రబాడ నిషేధానికి గురైన సంగతి తెలిసిందే. రబాడ ఉద్దేశ పూర్వకంగానే ఢీకొట్టాడని తేల్చిన ఐసీసీ మ్యాచ్ రిఫరీ జెఫ్ క్రో.. అతడి మ్యాచ్ ఫీజులో 50 శాతాన్ని జరిమానాగా విధించాడు. మూడు అయోగ్యతా పాయింట్లను కూడా ఇచ్చింది. దీంతో ప్రవ ర్తన నియమావళిని ఉల్లంఘించినందుకు గతంలో పొందిన వాటి తో కలిపి అయోగ్యతా పాయింట్లు 8కి చేరాయి. దీంతో నిబంధ నల ప్రకారం రబాడపై దానంతటదే రెండు టెస్టుల నిషేధం పడింది. ఐతే ఈ నిషేధాన్ని రబాడ సవాలు చేశాడు. అప్పీలుపై విచారణ జరిపిన కమిషనర్.. అతడు ఉద్దేశపూర్వకంగా స్మిత్‌ను ఢీకొట్టలేదని తేల్చాడు. రబాడపై అభియోగాల తీవ్రతను తగ్గించా డు. అయోగ్యత పాయింట్లను మూడు నుంచి ఒకటికి, జరిమా నాను 50 శాతం నుంచి 25 శాతానికి తగ్గించాడు. పాయింట్లు ఏడే కావడంతో రబాడపై నిషేధం తొలగిపోయింది. మళ్లీ నియ మావళిని ఉల్లంఘిస్తే మాత్రం నిషేధం తప్పదు. దక్షిణాఫ్రికా- ఆస్ట్రేలియా మూడో టెస్టు నేడు ఆరంభమవుతుంది.

స్మిత్ అసంతృప్తి!

అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి(ఐసీసీ) దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబడ నిషేధం ఎత్తివేయడంపై ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఆసీస్‌తో జరిగిన రెండో టెస్టులో రబడ స్మిత్‌ను ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టాడని తొలుత ఐసీసీ రెండు టెస్టుల నిషేదం విధించిన విషయం తెలిసిందే. దీనిపై రబడా అప్పీల్ చేయగా విచారించిన అప్పీల్ కమిషనర్ మైకేల్ హెరాన్ నిషేదాన్ని ఎత్తి వేస్తూ రబడకు అనుకూలంగా తీర్పునిచ్చాడు. దీంతో రబడ గురువారం నుంచి జరిగే మూడో టెస్టులో బరిలోకి దిగనున్నాడు. అయితే ఈ తీర్పును స్మిత్ తప్పుబట్టాడు. రబడ తనని ఉద్దేశపూర్వకంగానే ఢీకొట్టాడని, ఇది వీడియోలో స్పష్టంగా తెలుస్తుందన్నాడు. వికెట్ పడగొట్టిన తర్వాత బౌలర్ల ఆనందం తనకు తెలుసని, కానీ ఓవర్‌గా రియాక్ట్ కావడం అవసరం లేదని అభిప్రాయపడ్డాడు. ఇలాంటి విషయాల్లో ఐసీసీ కఠినంగా వ్యవహరించాలని సూచించాడు. విచారణలో తన వాదనలు వినకపోవడం ఆశ్చర్యం కలిగించిందని స్మిత్ చెప్పుకొచ్చాడు. ఇక ఈ సిరీస్‌లో రబడ తన బౌలింగ్‌తో ఆసీస్ పతనాన్ని శాసిస్తున్నాడు. 2 మ్యాచుల్లో ఏకంగా 15 వికెట్లు పడగొట్టాడు.



ప్రాక్టీస్‌లో పాల్గొన్న షమి



న్యూఢిల్లీ : ఓ వైపు భార్య సంచలన ఆరోపణలు... మరోవైపు కోల్‌కతా పోలీసులు విచారాణ, దీనికి తోడు బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం అధికారుల నుంచి విచారణ... ఇలా ఊహించని పరిణామాలను ఓపికగా ఎదుర్కొంటున్న టీమిండియా పేసర్ తన ప్రాక్టీస్‌కు ఏమాత్రం విరామం ప్రకటించలేదు. తాజాగా షమి బౌలింగ్ ప్రాక్టీస్ సెషన్లో పాల్గొన్న వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తోంది. ఏమాత్రం ఆత్మవిశ్వాసం కోల్పోకుండా షమి ప్రాక్టీస్ చూసిన అభిమానులు నీకు మేము అండగా ఉంటాం, నువ్వు తప్పక జట్టులోకి తిరిగి వస్తావు, నీపై వచ్చే ఆరోపణల్లో నిజం లేదు అంటూ కామెంట్లు పెడుతున్నారు. తన భర్తకు ఇతర మహిళలతో సంబంధాలు ఉన్నాయని, తనను చంపేందుకు ప్రయత్నించాడని, మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడంటూ షమి భార్య హసీన్ జహాన్ సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఆమె పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న కోల్‌కతా పోలీసులు విచారణ కూడా చేపట్టారు. మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడంటూ వచ్చిన ఆరోపణపై బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం అధికారులు దర్యాప్తు చేపట్టిన సంగతి తెలిసిందే. అధికారులు ఇచ్చిన నివేదిక పైనే ఇప్పుడు షమి భవిష్యత్తు ఆధారపడి ఉంది. దీంతో మరికొద్ది రోజుల్లో ప్రారంభమయ్యే ఐపీఎల్‌లో షమి ఆడే దానిపై స్పష్టత లేదు.

సీఎంను కలుస్తా : జహాన్

భారత పేసర్ మహ్మద్ షమికి వివాహేతర సంబంధాలు ఉన్నాయని, మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడని ఆరోపణలు చేస్తున్న అతని భార్య హసీన్ జహాన్ తాజాగా పశ్చిమ్ బంగ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని కలిసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 23న మమతను కలిసి షమి కారణంగా తాను ఎదుర్కొంటున్న దుస్థితిని వివరిస్తానని ఆమె వెల్లడించారు. సోమవారమే పశ్చిమ్‌బంగ సీఎంను కలిసేందుకు మమత నివాసానికి జహాన్ వెళ్లారు. సీఎంను కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని అధికారులను కోరారు. అయితే సీఎం నివాసంలో లేకపోవడంతో జహాన్ వెనుదిరిగారు. అయితే శుక్రవారం తాను మమతను కలవనున్నట్లు ఈరోజు వెల్లడించారు. తనను చంపేందుకు కుట్ర పన్నుతున్నారని.. పోలీసులు షమిని, అతని కుటుంబసభ్యులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

మరోవైపు మహ్మద్ షమి గత నెల 17, 18వ తేదీల్లో దుబాయ్‌లో ఉన్నట్లు బీసీసీఐ ధ్రువీకరించింది. పాకిస్థాన్ మోడల్‌తో వివాహేతర సంబంధం పెట్టుకున్న షమి.. గత నెలలో దక్షిణాఫ్రికా పర్యటన ముగిసిన అనంతరం ఆమెను కలిసేందుకు దుబాయ్ వెళ్లాడని భార్య హసీన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. మ్యాచ్ ఫిక్సింగ్ కోసం ఇంగ్లాండ్‌కు చెందిన ఓ వ్యాపారి నుంచి డబ్బులు తీసుకున్నాడని కూడా ఆమె అరోపించింది. ఈ నేపథ్యంలో షమి దుబాయ్‌లో పర్యటించడంపై సమాచారం కోరగా బీసీసీఐ స్పందించింది. బీసీసీఐ నుంచి మాకు లేఖ అందింది. షమి ఫిబ్రవరి 17, 18వ తేదీల్లో దుబాయ్‌లో ఉన్నట్లు తెలిపింది. ఇతర అంశాలపైనా విచారణ జరుపుతున్నాం అని జాయింట్ కమిషనర్ ప్రవీణ్ త్రిపాఠి చెప్పాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·